2-04Pg1exHMNWJQE.qxd:2-04Pg1exHMNWJQE.qxd 1/1/02 7:20 AM Page 1

వాహిని
గతి సాహిత్యం పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 60 పేజీలు: 14 వెల: 6.50

నెలాఖరుకల్లా బిజెపి జాతీయ అధ్యక్షుని ఎన్నిక

ధోలాఘాట్‌లో సిలిండర్ పేలి ఏడుగురి మృతి 5లో

## మూడు నెలలు ఎండమంటలే



### వడగాడ్పులు అధికంగా వీచే అవకాశం

### అనంతపురం, వైఎస్సార్ మినహా మిగిలిన జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుత వేసవిలో ఏప్రిల్-జూన్ మధ్య ఎండలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ విభాగం (ఐఎండి) అంచనా వేస్తోంది. మధ్య, తూర్పు ప్రాంతాల్లో, వాయవ్య రాష్ట్రాల్లో ఎక్కువరోజులు వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఎక్కువ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించి నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలుచోట్ల సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని ఐఎండీ అధిపతి మృత్యుంజయ్ మహాపాత్ర ఆన్‌లైన్‌లో విలేకరుల సమావేశంలో తెలిపారు. రాబోయే మూడు నెలలపాటు అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు రోజులు ఎక్కువగా వడగాలులు వీస్తాయన్నారు.
మామూలుగానైతే ఈ మూడు నెలల్లో నాలుగు నుంచి ఏడురోజుల వరకు వడగాలులు నమోదవుతుంటాయని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువగా వడగాలుల రోజులు కొనసాగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఏప్రిల్‌లో దేశంలో చాలా ప్రాంతాల్లో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వివరించారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఎపిలో అనంతపురం, వైఎస్సార్ మినహా మిగిలిన అన్ని జిల్లాల్లోనూ వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని సీజనల్ అవుట్‌లుక్‌లో ఐఎండి ప్రకటించింది. మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లాలో 10 మండలాలు, విజయనగరంలో 6, శ్రీకాకుళంలో 6, అల్లూరి సీతారామరాజులో 3, తూర్పుగోదావరిలో ఒక మండలంలో వడగాలులు వీచాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి కూర్మనాథ్ తెలిపారు. సోమవారం నంద్యాల జిల్లా >>2

# నెలాఖరులోగా మెగా డిఎస్సీ

### స్కూళ్లు తెరిచే నాటికి నియామకాలు పూర్తి

### పేదరికం నిర్మూలనకే పి-4

### అనవసర విమర్శలు చేసే వారిని ప్రజలు నిలదీయాలి

### బాపట్ల ప్రజావేదిక సభలో సిఎం చంద్రబాబు



బహిరంగసభలో పాల్గొన్న ప్రజలు,అభిమానులు,నాయకులు




మంగళవారం బాపట్ల ప్రజావేదికలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**బాపట్ల,ఎప్రిల్01,ప్రభాతవార్త:** సంపద సృష్టించగా వచ్చిన ఆదాయాన్ని పేద ప్రజలకు ఖర్చు చేస్తామని, పేదరికం నిర్మూలనకే పి4 విధానానికి శ్రీకారం చుట్టామని, ప్రజలే ముందు ఆ తర్వాతే మిగిలిన వాటికి ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని చినగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బటన్లు నొక్కామని కొందరు గొప్పగా చెప్పుకుంటున్నారని వారు నొక్కినబటన్లు మనమిచ్చేపెన్షన్లతో సమానమనిఅన్నారు. అనవసర విమర్శలు చేసే >>2

## తిరుపతి రైల్వేస్టేషన్ సుందరీకరణ పూర్తి

### రూ. 300 కోట్లతో అభివృద్ధి పనులు

**తిరుపతి(రవాణ),ఏప్రిల్ 1ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక నగరం తిరుపతి అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందడంతో ఇక్కడకు నిత్యం వస్తున్న యాత్రికులు, ప్రయాణీకుల సౌలభ్యం కోసం 300 కోట్ల రూపాయలతో తొలిదశ ఆధునీకరణ, సుందరీకరణ పనులు పూర్తికావస్తున్నాయి. రైల్వేస్టేషన్‌లో మొదటి దశలో 3 అంతస్థులు,రెండవ దశలో మొత్తం 10 అంతస్తులు నిర్మాణం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులో ప్రయాణీకుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ 20 లిఫ్టులు,22 ఎస్కలేటర్లు ఏర్పాటు చేయబోతున్నారు. మంగళవారం మధ్యాహ్నం తిరుపతిలోని ఆధునీకరణ, సుందరీకరణ పనుల్లో భాగంగా తిరుపతి రైల్వేస్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ పరిశీలించారు. త్వరలోనే ఈ స్టేషన్‌ను ప్రయాణీకుల సేవలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. తిరుమల శ్రీవారి పాదాలచెంత, స్వామి దర్శనానికి వచ్చే వేలాదిమంది ప్రయాణీ టకుల సౌకర్యాలు కల్పించేందుకు ఆధునీకరణ రూపుదిద్దుకుంటోంద >>2

## వాట్సప్‌లో ఇంటర్ ఫలితాలు

**విజయవాడ ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 12-15 మధ్య విడుదల చేసేందుకు అధికారులు చర్యలుచేపట్టారు. ఏప్రిల్ 6 నాటికి మూల్యాంకనం పూర్తవుతుంది. ఆతర్వాత కంప్యూటరీకరణ వర్క్ ఉంటుంది. దీనికి ఐదారురోజులు సమయం పడుతుంది. ఈసారి వాట్సప్‌లోనే ఫలితాలు విడుదల చేయనున్నారు. ఇందుకోసం ఒక్కోవిద్యార్థి మార్కులను పిడిఎఫ్ రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఇవే షార్ట్ మెమోలుగా ఉపయోగ పడనున్నాయి. గతంలో ఫలితాలు ఇచ్చి, ఆ తర్వాత షార్ట్ మెమోలను ఆన్‌లైన్‌లో ఉంచే వారు. ఈసారి వాట్సప్‌లో ఫలితాలు ఇస్తున్నం దున పిడిఎఫ్ రూపంలో మార్కులు ఇవ్వనున్నారు.



## బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు

### 17 మంది మృతి, మరికొందరికి తీవ్ర గాయాలు

**అహ్మదాబాద్, ఏప్రిల్ 1:** గుజరాత్‌లోని దీశాలోని ధువరోడ్డులో ఉన్న గోదాములో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 17 మంది సిబ్బంది చనిపోయారు. దీశా మున్సిపల్ పరిధిలోని అగ్నిమాపక సిబ్బంది 108 అంబులెన్సులు ఆప్రాంతానికి చేరుకుని రక్షణ చర్యలుచేపట్టాయి. గన్‌పౌడర్ ఫ్యాక్టరీలో ఈ భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. శక్తివంతమైన పేలుడు కావడంతో సమీపంలోని గోదాము కూలిపోయింది. శిథిలాలు >>2

# నెరవేరుతున్న పేదల కల



### ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న మంత్రి నారా లోకేష్

### మొదటిదశలో మూడు వేల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం

### మంగళగిరిలో 'మన ఇల్లు మన లోకేష్' పేరుతో ఏప్రిల్ మూడు నుండి పట్టాల పంపిణి

**మంగళగిరి(గుంటూరుజిల్లా), ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** లోకేష్ హామీ ఇస్తే నెరవేరినట్టే.. మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. ఎంతో మంది నాయకులు హామీ ఇచ్చారు కానీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం చేస్తూ నారా లోకేష్ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి మంగళగిరి పేద ప్రజల దశాబ్దాలకల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు నారా లోకేష్‌ను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుండే నారా లోకేష్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా మిగిలిపోయిన సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో పనిచేస్తున్నారు. ఎన్నికల ముందు లోకేష్ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఎంతోమంది నాయకులు వారి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో లబ్ది పొందినా ఆ హామీ అమలుకు కనీస కృషి చేసింది లేదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది మంగళగిరి శాసనసభ్యుడిగా లోకేష్ పేదల పట్ల తనకున్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుండి వివిధ శాఖలతో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను నారా లోకేష్ స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణికి రంగం సిద్ధం చేసారు. నారా లోకేష్. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారునిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు.
నారా లోకేష్. పట్టాల పంపి ణితో పేదలకు భరోసా లభించనుంది. ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో అందజేయ నున్నారు. నారా లోకేష్ స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4తేదీ నుండి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్‌ను అనుకోని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటుచేస్తున్న వేదికపై లబ్ధిదారులకు నారా లోకేష్ ఇల్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4 న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నారా లోకేష్ ఇల్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు, ఏప్రిల్ 8న రత్నాల చెరువు, మహానాడు2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు, ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబిదారులకు, ఏప్రిల్ 12 న మహానాడు1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేష్ పట్టాలు అందజేయనున్నారు.
మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణి కి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనాయకులు, నారా లోకేష్ భారీ విజయానికి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.



## లక్షకు చేరువలో పసిడి

### ఇప్పటికే దాటేసిన వెండి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. రోజురోజుకూ బులియన్ మార్కెట్‌లో బంగారంధరలు రికార్డులు నమోదుచేస్తున్నాయి. రాజధాని ఢిల్లీలో తాజాగా 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.94,150కి చేరింది. దేశీయంగా పసిడిధరలు ఈస్థాయికి రావడం ఇదే తొలిసారి. అంతకుముందు వారాంతంలో 99.9 స్వచ్ఛత కలిగిన బంగారంధరలు రూ.92,150వద్ద ఉంటే మరో రెండువేలు తాజాగాపెరిగింది. ఈక్విటీతో పోలిస్తేప్రత్యామ్నాయంగా పెట్టుబడులకు బంగారం భావిస్తుండటంతో అంతర్జాతీయంగా డిమాండ్‌పెరిగింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ బంగారంధర సుమారు 18శాతంపెరిగింది.
జనవరి ఒకటిన రూ.79,390గా ఉన్న పసిడి సుమారు రూ.15 వేలు పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్‌గోల్డ్ >>2

### కోటిమంది లబ్దిదారులు దాటే విధంగా

# రెండో విడత దీపం -2 అమలు

### అర్హులు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్




**సచివాలయం,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** కోటి మంది లబ్దిదారులు దాటే విధంగా రెండో విడత దీపం-2 పథకాన్ని రాష్ట్రంలో నేటినుండి ప్రారంభించడం జరిగిందని,అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.మంగళవారం రాష్ట్ర సచివాలయం 4వ బ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రప్రధమంగా నెరవేర్చిన హామీ దీపం-2ని ఈ పథకాన్ని గత ఏడాది అకోబర్ 31న దీపావళి రోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చాపురంలో ప్రారంభించారు.ఈ పథకాన్ని పెద్దఎత్తున 99.03లక్షల మంది సద్వినియోగం చేసుకోవడం జరిగిందని,దాదాపు రూ.760కోట్లు లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా జమచేయడం జరిగిందన్నారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఇకెవైసి నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మొత్తం 4,24,59,028మంది లబ్దిదారులకు గాను ఇప్పటి వరకు 93శాతం అంతే 3,85,74,194మంది లబ్దిదారుల ఇకెవైసి పూర్తిచేయడం జరిగిందని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశం మేరకు మిగిలిన 3శాతాన్ని కూడా ఈ మాసాంతానికల్లా పూర్తిచేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ఇకెవైసి నమోదు విషయంలో లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకై గ్రామవార్డు సచివాలయాల్లోని మొబైల్ యాప్,ఈ పోస్ మిషన్ ద్వారా ఇకెవైసి నమోదు చేసుకునే అవకాశాన్ని క్షేత్రస్థాయిలోనే కల్పించడం జరిగిందన్నారు.

**మధ్యాహ్న భోజన పథకం క్రింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ**

ఈ విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజన పథకం క్రింద నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.ఈ ఏడాది జూన్‌నుండి 44,394 ప్రభుత్వపాఠశాలలకు, 3938వసతి గృహాలకు నాణ్యమైన సన్నని బియ్యాన్ని ప్రత్యేక ప్యాకింగ్‌తో నెలనెలా కొరియర్ ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

**రభీలో 10లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు లక్ష్యం**

నేటి నుండి రబీ సీజన్‌ప్రారంభం అయిందని,ఈ రబీలోదాదాపు 10లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించు కోవడం జరిగిందని మంత్రి తెలిపారు.

# ప్రజల చేతుల్లోకి ప్రభుత్వం

- పాలనా సంస్కరణలే కారణం • పి-4 తప్పక విజయవంతం
- వాట్సప్ గవర్నెన్స్‌తో పాలనా విధానాలు సరళం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్1.ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలనా విధానాల్లో తాము తీసుకుని వస్తున్న మార్పులకు ప్రజలనుంచి అనుహ్య స్పందన లభిస్తోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన ఈ ఉదయం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఒకప్పుడు పాలనను ప్రజల వద్దకు తీసుకుని వెళ్ళామన్నారు. ఇప్పుడు ఏకంగా ప్రజల చేతుల్లోకే పరిపాలన వెళ్లిందన్నారు. పాలన సంస్కరణల్లో మనం తీసుకున్న ప్రతి రంగం విజయవంతమైందన్నారు. వాటప్స్ గవర్నెన్స్‌తో ప్రజలు ప్రభుత్వం నుంచి అవసరమైన సేవలు అందుకుంటున్నారన్నారు. గతంలో నేను ప్రజల వద్దకు పాలన ప్రవేశపె ట్టాను. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవ ర్నెన్స్ తీసుకొచ్చి ప్రభుత్వ సేవలు అందిస్తున్నా మని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచం వేగంగా మారుతోంది. ఈ పోటీ ప్రపంచంలో నూతన ఆవిష్కరణలు జరుగుతూనే ఉండాలి. ప్రతి ఒక్కరూ హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలి. కేవలం 25 ఏళ్లలోనే అమెరికన్ల కంటే రెండింతలు ఆదాయం సంపాదించింది మనతెలుగువారే అయినందుకు నాకు గర్వంగా ఉంది. నేనూ, ప్రధాని మోడీ, మిత్రులు పవన్ కల్యాణ్ ఆలోచించేది ఒకటే. మనరాష్ట్రం, దేశం బాగుండాలని. ప్రపంచంలో మనదేశం అగ్రస్థానంలో ఉంటే, దేశాన్ని నడిపించే శక్తి తెలుగుజాతికి ఇవ్వాలని ఆ భగవంతుణ్ని కోరకుంటున్నాను. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం కళ తప్పింద న్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆ ఐదేళ్లు రాష్ట్రం కళ తప్పింది. అందరం కూర్చుని సంతోషంగా మాట్లాడుకునే పరిస్థితి లేదు. గడిచిన ప్రభుత్వం సృష్టించిన సమస్యలు నా సుధీర్ఘ రాజకీయ అను భవంలో ఏనాడు చూడలేదు. అన్నీ చిక్కుముడులే. ఒక్కో చిక్కుముడిని విడదీస్తూ వ్యవస్థను సరిచేస్తున్నాం. ఈ ఏడాది రూ. 3.22 లక్షలకోట్ల బడ్జెట్ పెట్టాం. ప్రజల ఆదాయం పెరగాలి. టెక్నాలజీని యువత అంది పుచ్చుకోవాలన్నారు. పేదరికం లేని రాష్ట్రమే గమ్యం.అందుకే పి4ను తీసుకుని వచ్చాను. ప్రపంచం మొత్తం అధ్యయనం చేసి పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సిఎం చంద్రబాబు తెలిపారు. ఇది డబ్బుతో పరిష్కారమయ్యేది కాదని మనస్సు పెట్టి పనిచేసి సమస్యను పరిష్కరించేదని చెప్పారు. పి4 విధానం సరికొత్త చరిత్రకు శ్రీకారం అవుతుందన్నారు. రాష్ట్రాన్ని పేదరికం లేని ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకే ఉగాది నాడు ఈ విధానానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. గత ఐదు దశాబ్ధాలుగా రాజకీయరంగంలో తనను ఆదరిస్తున్న తెలుగు ప్రజలకే ఈ జీవితం అంకితం తప్ప వేరే ఆలోచనలు లేవని సీఎం స్పష్టంచేశారు. సంపద కొందరికే పరిమితం కాకూడదు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందినప్పుడు సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. ఎన్టీఆర్, మహాత్మాగాంధీ, అంబేద్కర్ సహా ఎవరూ పుట్టుకతోనే గొప్పవారిగా పుట్టలేదు. వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని మహోన్నత వ్యక్తులుగా ఎదిగారు. నేడు ఉగాది పర్వదినాన మార్గదర్శి బంగారు కుటుంబం జీరో పావర్టీ పి4కు శ్రీకారం చుట్టాను. సంపన్నులు పేదలను ఆదుకోవాలి. వారిని ఆర్థికంగా పైకి తేవాలన్నారు.

# గంజాయి భారీగా అక్రమ రవాణా



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి వకుల్ జిందల్

### నలుగురి అరెస్టు, 147 కిలోల గంజాయి స్వాధీనం

**విజయనగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి :** విజయనగరం జిల్లా రామభద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొట్టక్కి వద్ద ఫిబ్రవరి 10వ తేదీన పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలను గ్రహించి 147 కిలోల గంజాయితో ఉన్న కారును వదిలి పరారయిన నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పి వకుల్ జిందల్ వెల్లడించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. కొట్టక్కి చెక్ పోస్టు వద్ద రామభద్రపురం ఎస్ఐ వి. ప్రసాదరావు తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేస్తుండగా విషయం గ్రహించిన నిందితులు అదే మార్గంలో వస్తూ 147 కిలోల గంజాయితో వారు వస్తున్న >>2

2-04Pg2exHMNWJQE.qxd:2-04Pg2exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1





మంగళవారం ప్రజలనుంచి వినతిపత్రం స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

### జూన్ నెలాఖరు నాటికి విజయవాడ బైపాస్ రోడ్డులో

# వాహనాలకు అనుమతి

### కాజ నుంచి వెంకటపాలెం, గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు బైపాస్‌ను అందుబాటులోకి

## సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,ఏప్రిల్ 1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ బైపాస్ రోడ్డులో వాహనాలకు అనుమతినిచ్చే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణ చర్యలు చేపట్టింది. ముందు అనుకున్న ప్రణాళిక ప్రకారం బైపాస్ పూర్తిచేసి, జూన్ ఆఖరునాటికి వాహనాల రాకపోకలకు అనుమతించనున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు."ఎక్స్" వేదికగా ఆయన విషయం స్పష్టం చేసారు.సీఎం చంద్రబాబు అందించిన సమాచారాన్ని అనుసరించి జూన్ నాటికి పెండింగ్ పనులు పూర్తిచేసి కాజ నుంచి వెంకటపాలెం, గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు బైపాస్‌ను అందుబాటులోకి తీసుకొస్తారు. ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో ముమ్మరంగా కార్యకలాపాలు మొదలైన నేపథ్యంలో ఈ ప్రాంతం మీదుగా వెళ్లే బైపాస్ తక్షణమే అందుబాటులోకి వచ్చేలా చూసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో రాజధాని ప్రాంతానికి కీలక జాతీయ రహదారి అందుబాటులోకి రావడమే కాకుండా, అక్కడి నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్‌ను సులువుగా తరలించేందుకు కూడా అవకాశం ఏర్పడుతుంది.

కాజ నుంచి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు ఉన్న విజయవాడ బైపాస్ (చెన్నైకోల్‌కతా హైవే బైపాస్) ఉంది. అందులోని కాజగొల్లపూడి ప్యాకేజీ 17.88 కిలోమీటర్లు. ఇది రాజధాని ప్రాంతంలోని 9 గ్రిడ్ రోడ్ల మీదుగా వెళ్తుంది. వీటిలో ఇ3, ఇ8, ఇ10, ఇ13, ఇ15 గ్రిడ్ రోడ్లు క్రాస్ అయ్యేచోట్ల ఎన్‌హెచ్‌ఏఐ అండర్ పాస్‌లను నిర్మించింది. దీనివల్ల ఆయా గ్రిడ్ రోడ్లలో రాకపోకలు సాగించే వారికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు.

అయితే ఇ9, ఇ11, ఇ12, ఇ14 గ్రిడ్ రోడ్ల వద్ద మాత్రం అండర్‌పాస్‌లు లేకుండానే, బైపాస్ నిర్మాణం పూర్తిచేశారు. బైపాస్ క్రాస్ అయ్యేప్రాంతాల్లో ఆ నాలుగు గ్రిడ్ రోడ్లు శాశ్వతంగా మూసుకుపోతాయి. ఈ గ్రిడ్ రోడ్లపై రాకపోకలు సాగించేవారు.. బైపాస్ దాటి వెళ్లాలంటే మరో ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలిసినా గత వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు పనులు చేసేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు లేని విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రావడంతో ఎట్టిపరిస్థితుల్లోనూ అక్కడ అండర్‌పాస్‌లు ఉండాల్సిందేనని ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆ నాలుగు చోట్ల బైపాస్‌ను కట్‌చేసి, అండర్‌పాస్‌ల నిర్మాణానికి అంచనాలు రూపొందించే పనుల్లో ఇంజినీర్లు ఉన్నారు.ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి గడ్కరీతో మాట్లాడారు. రాజధాని పనులు వేగంగా జరుగుతున్న వేళ మొదట బైపాస్ నిర్మాణం పూర్తిచేయాలని, ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించేలా ఇద్దరూ చర్చించి, నిర్ణయం తీసుకున్నారు. ఒకవేళ ప్రస్తుతం బైపాస్ ఆపేసి, నాలుగు చోట్ల అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తిచేయాలంటే మరో 15 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో తొలుత బైపాస్ పూర్తిచేయడానికే సమ్మతించారు. దీంతో ఈ పనులు మరింత వేగంగా సాగనున్నాయి. వర్షాలు మొదలయ్యే లోపు జూన్ ఆఖరుకు బైపాస్ అందుబాటులోకి వచ్చేలా పెండింగ్ పనులు పూర్తిచేస్తామని ఎన్‌హెచ్‌ఏఐ వర్గాలు తెలిపాయి

## వెంకన్న ఆస్తులు కాపాడటంపై 'ఫోకస్'!

### దేశవ్యాప్తంగా తిరుమలేశుని ఆస్తులు కబ్జా కాకుండా యాక్షన్‌ప్లాన్

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు,దాతలు పలు రకాలుగా బహుమానంగా ఇచ్చిన ఆస్తులను కాపాడటంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఫోకస్ పెట్టింది. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఏడుకొండల స్వామి ప్రియభక్తులు సమర్పించుకున్న కానుకల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా, కబ్జాకు గురికాకుండా చూడాలనే యాక్షన్‌ప్లాన్ అమలుచేసే దిశగా రాష్ట్రప్రభుత్వం కూడా చొరవతీసుకుంటోంది. ఇందుకోసం టిటిడి అధికారులు, పాలకమండలి సభ్యులతో ఒకమిటీని కూడా ఏర్పాటుచేశారు. గతనెలలో తిరుమలకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వేంకటేశ్వరస్వామి ఆస్తులు కబ్జా కానివ్వనని, రక్షణకు చర్యలు తీసుకుంటున్నామంటూ పునరుద్ఘాటించారు. ఎక్కడైనా దేవుని ఆస్తులు కబ్జా చేసివున్నా తిరిగి కాపాడుకోవడానికి కంకణంకట్టుకున్నామని వెల్లడించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో బుధవారం(నేడు) ఉండవల్లిలోని సిఎం నివాసంలో టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, రెవెన్యూ అధికారులు కలసి కీలక సమావేశం కానున్నారు. ముఖ్యంగా దేవుని ఆస్తుల పరిరక్షణకు యాక్షన్‌ప్లాన్, భక్తులకు మరింత సులభంగా స్వామివారి దర్శనం చేయించడం, అలిపిరి టోల్‌గేట్‌లో తనిఖీలకు అత్యాధునిక యంత్రాలు ఏర్పాటు ,అన్యమత ఉద్యోగులపై చర్యలకు కీలక సూచనలు తీసుకోనే దిశగా చర్చ సాగించనున్నారు. దేశవ్యాప్తంగా వెయ్యికిపైగా స్థిరాస్థులు ఉన్నాయని, 7,126.85 వేల ఎకరాలు ఉండగా ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 690 ఆస్తులు ఉన్నాయి. 6,657.43 ఎకరాలు ఉండటం విశేషం. సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుపతి నగరం పరిసరాల్లోనే వివిధ చోట్ల 3,663 ఎకరాలు భూములు ఉన్నాయి. 584 ఎకరాలు స్థలాలపై వివిధ న్యాయస్థానాల్లో కేసులు నడుస్తున్నాయి. పలు కోర్టుల్లో ఉన్న కేసులు కూడా పరిష్కారానికి చొరవ తీసుకునేదిశగా ప్రస్తుత పాలకమండలి ముందడుగు వేయనుంది. దేశంలోని అనేక రాష్ట్రాల్లో భక్తులు తమ కానుకగా, దేవునిపై భక్తివిశ్వాసాలతో స్థిరాస్థులు, భూములు ఇనాంగా రాసిచ్చారు. ఈ ఆస్తులను ఎవరూ కూడా విక్రయించడానికి వీలులేకుండా గత పాలకమండలి తీర్మానం చేసి, ప్రత్యేక జిఒ కూడా జారీచేసింది.

**సిఎం సమక్షంలో యాక్షన్‌ప్లాన్ :**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి దేశవ్యాప్తంగా ఉన్న వేలకోట్లరూపాయలు విలువైన ఆస్తుల రక్షణ దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం గట్టి చర్యలు చేపట్టేందుకు యాక్షన్‌ప్లాన్ సిద్ధమవుతోంది. ఇందుకు అవసరమైన కార్యాచరణను రూపొందిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వెంకన్న ఆస్తులను పూర్తిస్థాయిలో గుర్తించి ఎక్కడా అన్యాక్రాంతం కాకుండా చూడాలని, ఇప్పటికే పలువురు చేతిలో ఉన్న వాటిని వెనక్కుతీసుకుని పరిరక్షించాలని ఆలోచన చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో తిరుపతి, రూరల్ పరిసరాల్లో, చంద్రగిరి, తొండమనాడు, నాగలాపురం ప్రాంతాలతోబాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా, ఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో శ్రీవారికి ఆస్తులు ఉన్నాయి. ఆస్తులన్నీటినీ గుర్తించి అన్యాక్రాంతం కాకుండా చూసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నారు. ఈ కమిటీ పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి దేశవ్యాప్తంగా వెంకన్న భక్తులు స్వామివారికి కానుకలుగా సమర్పించిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టేదిశగా ఛైర్మన్, అధికారులు అధ్యయనం చేస్తారు. దేశంలోని పలుప్రాంతాల్లో జనక్‌పురి, రిషికేష్, డెహ్రాడూన్ తదితర దూర ప్రాంతాల్లో ఉన్న ఆస్తులను ఆక్రమణలకు గురికాకుండా టిటిడి చూసే వీలుకలుగుతుంది. అంతేగాక దేశవ్యాప్తంగా ఉన్న వెంకన్న ఆస్తులను పూర్తిస్థాయిలో పరిరక్షించేందుకు , రక్షణ చర్యలు తీసుకోవడానికి అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఇప్పుడు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడికి చెందిన ఆక్రమణలకు గురైన స్థలాలను పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకునే దిశగా పటిష్టచర్యలు తీసుకోనున్నారు.

# నెలాఖరులోగా మెగా డీఎస్సీ

>> వారిని ప్రజలు నిలదీయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి బిసిలు వెన్నుముక. రాష్ట్రంలో టిడిపి ఇంత బలంగా ఉందంటే అందుకు వెనుకబడిన వర్గాలే కారణమన్నారు. 43 ఏళ్లుగా టిడిపి జెండా మోసింది బలహీన వర్గాలేనని బెదిరించినా భయపడకుండా ఎదురొడ్డి పోరాడారని ఆయన అన్నారు. పార్టీని ఆదుకున్న వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన అన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన ఎలా ఉందో అందరం చూశామని రాష్ట్రాన్ని సర్వనాశం చేసిపోయారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రూ. 10 లక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చిందని ఓవైపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూనే మరోవైపు అసలు, వడ్డీ రెండూ కట్టాల్సిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. సంపద సృష్టించి ఆదాయం పెంచి దాన్ని నిరంతరం పేదలకే ఖర్చు పెడతానని హామీ ఇస్తున్నానన్నారు.రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు మిత్రులు పవన్ కల్యాణ్ , తాను , బిజెపి జతకట్టామని ఇచ్చిన హామీలన్నీ అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు.తాను ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో ప్రతి నెలా స్వయంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నానన్నారు.28 రకాల పింఛన్లు ఇస్తున్నామని మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 63 లక్షల మందికి ఏడాదికి రూ. 33,100 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసే రాష్ట్రం దేశంలో ఒక్క ఎపినేనన్నారు. రూ. 200 పింఛను రూ. 2 వేలు చేసింది తానేనన్నారు. ఎన్నికల డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నామని మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నామన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నామన్నారు. కొందరి ఆదాయం కంటే పింఛను ద్వారానే ఎక్కువ వస్తోందని ఉపాధి నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్లిన వారు పింఛను అందుకోలేకపోయేవారని అలాంటి వారికి గత ప్రభుత్వంలో పింఛను ఇచ్చేదికాదన్నారు. కానీ ఎన్డీఏ ప్రభుత్వంలో మూడో నెలలోనైనా పింఛను తీసుకునే అవకాశం కల్పించామన్నారు. అలా రెండు నెలలు వరుసగా పింఛను తీసుకోని వారు మన రాష్ట్రంలో 93,324 మంది ఉన్నారు.రాజధాని అమరావతి పనులకు శ్రీకారం చుట్టామని నాలుగేళ్లలో అమరావతికి పూర్వ వైభవం తెస్తామన్నారు.

ఈ నెలలో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి జూన్‌లోగా కొత్త టీచరు పోస్టులు భర్తీ చేస్తామన్నారు.47 సంవత్సరాలుగా ప్రజలు నన్ను ఆశీర్వదిస్తున్నారు. సమైక్యాంధ్రలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్షనేతగా, నవ్యాంధ్రలోఆరో సంవత్సరం ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం లభించిందని ఇది తనకిప్రజలిచ్చిన అరుదైన గౌరవమన్నారు.ఇటువంటి అవకాశం ఏ నాయకుడికి దొరకలేదన్నారు. పేదరికం లేని సమాజమే నా ఆశయమన్నారు. పేద కుటుంబాలను ఆదుకునే వారు మార్గదర్శిగా, ఆదుకోబడిన వారు బంగారు కుటుంబంగా పరిగణించబడతారన్నారు. కొత్తగొల్లపాలెంలో మానసిక దివ్యాంగురాలైన వడ్లమూడి సుభాషిణి ఇంటికి పింఛను అందించేందుకు ఆయన స్వయంగా వెళ్లారు. సుభాషిణి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఆమె తల్లికి ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేస్తామని సిఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుభాషిణి చెల్లెలు భరణిని ఏం చదువుకుంటున్నావ్, ఏం కావాలనుకుంటున్నావని సిఎం అడిగారు. భరణి సమాధానం ఇస్తూ.. తనకు పోలీస్ అవ్వాలని ఉందని చెప్పింది. జనాల్ని బాగా కొట్టొచ్చు అని పోలీస్ అవుదామనుకుంటున్నావా అని నవ్వుతూ అన్నారు. పోలీస్ అయ్యి ప్రజల్ని కాపాడాలని సిఎం సూచించారు.

చదివించుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని కుటుంబ సభ్యులు తెలపగా ఆమెను కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.మరో లబ్ధిదారు బత్తుల జాలమ్మ గృహానికి వితంతు పెన్షన్ పంపిణీ చేశారు. జాలమ్మ ఇల్లు శిథిలావస్థకు చేరడంతో చూసి చలించిపోయిన సిఎం వెంటనే గృహాన్ని మంజూరు చేయడంతో పాటు గ్యాస్ కనెక్షన్ కూడా ఇవ్వాలని ఆదేశించారు. కుటుంబం ఆర్థికంగా నిలదొక్కునేందుకు బిసి కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఏం చదవు కుంటున్నావని జాలమ్మ చిన్నకుమారుడుని ప్రశ్నించగా పదవ తరగతి మధ్యలో నిలిపేశానని చెప్పారు. చదువుకుంటావా అని సిఎం అడగ్గా చదువు రాదు అని అతను తిరిగి సమాధానం ఇచ్చాడు. ఎందుకు రాదు, మేమంతా వచ్చి చదువుకున్నామా, ఇష్టపడి చదవుకున్నాం అని అన్నారు. చదవు రాదని మనసులో పడితే రాదని, వస్తుందంటే వస్తుందని అన్నారు. ఎప్పుడూ గొర్రెలు మేపడమే కాదు, పై స్థాయికి రావాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి,జిల్లా ఎస్పీ తుషార్ దూడి,ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, , బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### ఎపి సిఐడి మాజీ చీఫ్ సంజయ్‌కు

## సుప్రీంకోర్టు నోటీసులు

**విజయవాడ ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి సిఐడి మాజీ చీఫ్ సంజయ్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో ఆయనపై ఏపీ ప్రభుత్వం ఇటీవల ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈకేసులో సంజయ్‌కు ఎపి హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ అమానుతుల్లా జస్టిస్, పి.కె మిశ్రా ధర్మాసనం, ఎపి ప్రభుత్వ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని సంజయ్‌కు నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను నెలాఖరుకు వాయిదా వేసింది.

### సుందరీకరణ పూర్తి

>>న్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా, మారుతున్న కాలంతోబాటు రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. దేశంలోనే ప్రముఖ ప్రముఖ రైల్వేస్టేషన్‌లలో తిరుపతి ఒకటిగా నిలిచిపోతుందన్నారు. ప్రయాణీకులు తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నామని డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఆధునీకరణ పనులు ఉత్తరభారతదేశంకు చెందిన వీరేంద్ర కన్‌స్ట్రక్షన్స్ చేపట్టిందన్నారు. రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్‌లు విస్తరణ, పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆధునిక పరికరాలు, సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ మాస్టర్ చిన్న రెడ్డప్ప, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి, నిర్మాణసంస్థ సూపర్ వైజర్లు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

### ఎండమంటలే

>> గోస్పాడులో 40.3, కర్నూలు జిల్లా కమ్మరచేడులో 40.2, అనంతపురం జిల్లా నాగసముద్రంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో వేడి, ఉక్కపోత నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభించనుంది. మంగళవారంనుంచి శుక్రవారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గుతాయని ఐఎండి తెలిపింది. శనివారం ఉత్తరాంధ్రలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

### చేరువలో పసిడి

>> ధర ఔన్స్ 3149 డాలర్లకు చేరడంతో దేశీయంగా అదేస్థాయిలో పెరుగుతోంది. మరోవైపు వెండిధర మాత్రం కాస్త తగ్గుముఖం పట్టింది. శుక్రవారం కిలో వెండి ఢిల్లీలోరూ.1,03,000గా ఉటే మంగళవారం రూ.500 తగ్గి 1,02,500కి చేరింది. అమెరికా భాగస్వామ్య దేశాలపై బుధవారం నుంచి ప్రతీకార సుంకాలు అమలుకు ట్రంప్ ప్రకటించడంతో ఆయా దేశాలు కూడా సుంకాలు ప్రారంభించే యోచనలో ఉన్నాయి. దీనివల్లప్రపంచ ఆర్థికవ్యవస్థకు పెనుముప్పు తప్పదని అందుకే సురక్షిత పెట్టుబడి స్థావరంగా బంగారం వైపు ఇన్వెస్టర్లు పరుగులు తీస్తున్నట్లు ఆర్థికరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.

### వారం - వర్జ్యం

తేది : 02-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల పంచమి రా.11.54
కృత్తిక ఉ.8.51
వర్జ్యం రా.11.39-1.09
దు.ఉ.11.47 - మ.12.36
శుభసమయం : ఉ.9.25 - 10.10
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృషభం :** సంఘంలో గౌరవం పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు. దైవదర్శనాలు.

**మిథునం:** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు లాభ సాటిగా సాగుతాయి.

**కర్కాటకం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఆకస్మిక ధన, వస్తులాభాలు పొందుతారు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు.

**కన్య :** ఆర్థిక లావాదేవీలలో ఆటుపోట్లు ఎదురైన అధిగమిస్తారు. చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**తుల :** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారించుకుంటారు. విలువైన పత్రాలు జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు.


**ధనుస్సు:** కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** శుభకార్యాలలో పాల్గొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వస్తులాభం.

**కుంభం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**మీనం:** ఉద్యోగులకు బదిలీలు వుంటాయి.పనులలో ఆటంకాలు ఎదురైన పట్టుదలతో ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్

## రాష్ట్రంలో నాలుగు తప్ప 64 జాతీయ రహదారులపై టోల్ పెంపు

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్తప్రతినిధి :** ఎపిలో నాలుగును మినహాయించి జాతీయ రహదారులన్నింటిపై టోల్ రుసుములు పెరిగాయి.మంగళవారం నుంచి ఇవి అమలులోకి వచ్చాయి. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) ఏపీ రీజినల్ అధికారి పరిధిలో 68 టోల్ ప్లాజాలు ఉన్నాయి. వాటిలో నాలుగు మినహా మిగిలిన 64 చోట్ల 2025- 2026 ఆర్థిక ఏడాదికి టోల్ పెంపు ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చింది. కార్లు, జీపులకు కిలోమీటరుకు రూ.5 పైసలు, బస్సులు, లారీలకు 18 పైసలు నుంచి వాటి యాక్సిల్‌ను బట్టి 35 పైసలు వరకు పెరిగాయి. స్థానికులకు అందజేసే నెలవారీ పాస్ ప్రస్తుతం రూ.340 ఉండగా అది ఇప్పుడు రూ.350కి పెరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే హోల్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా టోల్‌లను ఏటా సవరిస్తుంటారు. నెల్లూరు తడ మధ్యఉన్న సూళ్లూరుపేట, బూదనం, వెంకటాచలం టోల్‌ప్లాజాలు, విజయవాడహైదరాబాద్ మార్గంలో ఉన్న కీసర టోల్‌ప్లాజా కలిపి మొత్తం నాలుగు చోట్ల మాత్రం పెరగలేదు. ఇవి 1997 టోల్ నిబంధనల కింద ఉన్నాయి. వీటికి ఏటా ఆగస్టులో పెంపు అమలు చేస్తారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్లేమార్గంలో నాలుగు టోల్‌ప్లాజాలు ఉన్నాయి. వీటిలో కీసర మినహా కొర్లపహాడ్, చిల్లకల్లు, పంతంగి ప్లాజాల్లో రుసుములు తగ్గాయి. చిల్లకల్లు ప్లాజాలో అన్ని వాహనాలకు రూ.5 చొప్పున, పంతంగిలో కార్లు, జీపులకు రూ.15, టూ యాక్సిల్ బస్సులు, లారీలకు రూ.25, భారీ వాహనాలకు రూ.50 వరకు వరకు తగ్గాయి. ఈ మార్గంలో ఎన్టీఆర్ జిల్లా నందిగామ నుంచి యాదాద్రి జిల్లా దండుమల్కాపురం వరకు 181 కిలోమీటర్ల రోడ్డును గతంలో జీఎంఆర్ సంస్థ నిర్మించింది. గత సంవత్సరం జూన్ ఆఖరు వరకు ఆ సంస్థ టోల్ వసూలు చేసింది. దాని గడువు ముగియడంతో, గత జులై నుంచి ఈ టోల్‌ప్లాజాలు ఎన్‌హెచ్‌ఏఐ ఆధీనంలోకి వచ్చినట్లు గెజిట్ ప్రచురించారు. ఎన్‌హెచ్‌ఏఐ నిబంధనల ప్రకారం లెక్కలు వేసి, ఆ మూడు టోల్‌ప్లాజాల్లో రుసుములను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ తగ్గింపు ఈరోజు నుంచి అమల్లోకి వచ్చింది. హైదరాబాద్ ఓఆర్ఆర్ టోల్ రుసుములను సగటున ఐదు శాతం పెంచుతున్నట్లు ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ తెలిపింది. కొత్తఛార్జీలు మార్చి 31 అర్ధరాత్రి నుంచి అమలవుతాయని తెలిపారు.నెల్లూరుతడ మధ్య ఉన్న సూళ్లూరుపేట, బూదనం, వెంకటాచలం టోల్‌ప్లాజాలు, విజయవాడహైదరాబాద్ మార్గంలో ఉన్న కీసర టోల్‌ప్లాజా కలిపి మొత్తం నాలుగు చోట్ల మాత్రం పెరగలేదు.

## ఎల్ఎస్జీపై చెలరేగిన పంజాబ్‌కింగ్స్

### సొంతగడ్డపై 8 వికెట్ల తేడాతో లక్నో జట్టు చిత్తుగా ఓటమి



**లక్నో, ఏప్రిల్ 1:** ఐపిఎల్ 2025 సీజన్‌లో 13వ మ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్ చెలరేగిపోయింది. సొంత మైదానంలో లక్నో సూపర్ జెయింట్స్‌కు ఓటమి తప్పలేదు. ఐపిఎల్ 18వ సీజన్‌లో పంజాబ్‌కింగ్స్ రెండో విజయం సాధించింది. తొలిపోరులో గుజరాత్ టైటాన్స్‌కు షాకిచ్చిన పంజాబ్ లక్నో గ్రౌండ్‌లో ఎల్ఎస్జీ జట్టును చిత్తుచేసింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్‌సింగ్ 69 పరుగులు, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 52పరుగులుచేసారు. అయ్యర్ నాటౌట్‌గానే నిలిచారు. ఇంపాక్ట్ ప్లేయర్ నేహాల్ వధేరా 43పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి ధనాధన్ ఇన్నింగ్స్ ఆడారు. వీరిద్దరి మెరుపులతోనే లక్నోపై 8 వికెట్ల తేడాతో పంజాబ్‌కింగ్స్ విజయం సాధించింది. 16.2 ఓవర్లలోనే ఎల్ఎస్జీ టార్గెట్ ఛేదించింది. హిట్టర్లతో నిండిన ఎల్ఎస్జీ భారీ స్కోరుకూడా చేయలేకపోయింది. పంజాబ్‌కింగ్స్ పేసర్ అర్ష్‌దీప్‌సింగ్ మూడు 43 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసాడు. ఆదినుంచి కూడా లక్నోజట్టు తడబడుతూ వచ్చింది. పవర్‌ప్లేలోనే 3 కీలక వికెట్లు కోల్పోయింది. నికొలస్‌పూర్ 44, ఆయుష్ బదోనిలు జట్టును ఆదుకున్నారు. పంజాబ్ స్పిన్నర్లను ధీటుగా ఎదుర్కొంటూ లక్నో స్కోరుబోర్డును ఉరికించారు. అర్థసెంచరీకి ముందు పూరన్ ఔట్ అయినా అబ్దుల్‌సమద్ 27 పరుగులుచేసి బదోని కూడా అంతే దూకుడుతో ఆడి సోనకరుపెంచారు. దీనితో పంత్‌సేన నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులుచేసి విజయం తన ఖాతాలో వేసుకుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నోజట్టుకు ఆరంభంలోనే అర్షదీప్ షాకిచ్చాడు. తొలి ఓవర్‌లో నాలుగో బంతికే మిచెల్‌మార్ష్ వికెట్ నష్టపోయాడు. తర్వాత మార్క్‌రమ్ 28 పరుగులుచేసి నాల్గవ ఓవర్‌లో ఔట్ అయ్యాడు.

## గంజాయి భారీగా అక్రమ రవాణా

>> కారును వదిలి పరారయ్యారని వివరించారు. వెంటనే గంజాయిని, కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వివరించారు. సాంకేతికతను ఉపయోగించి నలుగురు నిందితులు విశాఖ జిల్లా ఆనందపురం మండల ం దుక క్వానిపాలెం గ్రామానికి చెందిన భోగవిల్లి గోవిందరావు (20), సరుగుపల్లి అనిల్‌కుమార్ (29), బంక రామసురేష్ (25), అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కిలగడ గ్రామానికి చెందిన అంబిడి బాలరాజు(32)లను అరెస్టు చేసినట్లు వివరించారు. ఇదే కేసులో ప్రధాన నిందితుడు ఎఎస్ఆర్ జిల్లా అనంతగిరి మండలం శివలింగాపురానికి చెందిన శెట్టి ఉమామహేశ్వరరావు అలియాస్ హుస్సేన్ (42) ఇప్పటికే పలు గంజాయి కేసుల్లో అరెస్టు కాబడి జైలులో ఉన్నాడని వివరించారు. గంజాయి వ్యాపారం ద్వారా ప్రధాన నిందితుడు సంపాదించిన 2 కోట్ల రూపాయిల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు వివరించారు.ఈ కేసులో మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేయాల్సి ఉందని ఎస్పి వకుల్ జిందల్ వివరించారు. ఈ కేసును ఛేదించి నిందితులను అరెస్టు చేయడంలో క్రియాశీలకంగా పనిచేసిన బొబ్బిలి డిఎస్పి జి.భవ్యారెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు, రామభద్రపురం ఎస్ఐ వి.ప్రసాదరావు,కానిస్టేబుళ్లు వై.రమేష్,ఎస్.రవి, ఎ.ధర్మారావు,పి.నాగార్జునలను ఎస్పి వకుల్ జిందల్ అభినందించారు. ప్రశంసా పత్రాలను అందజేశారు. విలేకర్ల సమావేశంలో డిఎస్పి భవ్యారెడ్డి,బొబ్బిలి రూరల సిఐ నారాయణరావు, ఎస్‌బి సిఐలు ఎవి లీలారావు,ఆర్‌విఆర్‌కె చౌదరి, రామభద్రపురం ఎస్ఐ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు

>> సుమారు 200 మీటర్ల దూరం వరకూ చెల్లాచెదురయ్యాయి. పనిచేసే కార్మికులు తమ విధుల్లో బాణాసంచా తయారీలో ఉన్నారు. అదే సమయంలో పేలుడు సంభవించింది. పేలుడు తీవ్రతకు మానవ శరీర భాగాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఒకదశలో మంటలు అదుపుచేసేందుకు విధ్వంసం కట్టడిచేసేందుకు అగ్నిమాపక సిబ్బంది ఎంతో శ్రమించాల్సి వచ్చింది. ప్రమాద తీవ్రతవల్ల మృతులసంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటివరకూప్రమాదానికి గల కారణాలపై అధికారిక సమాచారం ఏదీ లేదు. అయితే ఇంకా ఎంతమంది కార్మికులు ఈప్రమాదంలో చిక్కుకున్నారన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటివరకు ఏడు మృతదేహాలను రికవరీచేసారు. మరో ఐదుగురు తీవ్ర గాయాలతో దీశా సివిల్ ఆసుపత్రికి తరలించారు. బనసకాంత కలెక్టర్ మిహిర్ పటేల్ మాట్లాడుతూ బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించిందని, దీశా పారిశ్రామిక వాడలో జరిగిందని ఈ ఉదయం తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. పేలుడు ధాటికి శ్లాబ్ కూలిపడింది. కార్మికుల కుటుంబాలు కూడా ఫ్యాక్టరీ ఆవరణలోనే నివసిస్తున్నాయి. మున్సిపల్ అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చింది.



## రోలర్ స్కేటింగ్‌లో దొంతర గ్రీష్మ ప్రతిభ

**విజయవాడ,ఏప్రిల్ 1,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖకు చెందిన ఆర్టిస్టిక్ స్కేటర్ దొంతారా గ్రీష్మను ఏపీ ప్రభుత్వం సముచిత రీతిన సత్కరించే దిశలో సన్నద్ధమవుతుంది. శాప్ చైర్మన్ రవినాయుడు, క్రీడా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆ దిశలో అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఇటీవల తైవాన్‌లో జరిగిన ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 3 స్వర్ణపతకాలు సాధించింది. విశాఖ వ్యాలీ స్కూల్‌లో ప్లస్ టూ చదువుతున్న 16 ఏళ్ల గ్రీష్మ ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు తైవాన్‌లో జరిగిన ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంది. పెయిర్, పెయిర్ డ్యాన్స్, క్వార్టెట్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు కైవసం చేసుకుంది. ఈ క్రమంలో స్కేటర్ దొంతారా గ్రీష్మకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. జరిగిన ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ పోటీల్లో 3 స్వర్ణాలు సాధించిన గ్రీష్మ మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఎక్స్ లో పోస్ట్ చేశారు. మరో రెండు ఈవెంట్లలో నాలుగో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది దక్షిణ కొరియాలో జరగనున్న ఆసియా ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలు సాధించడమే లక్ష్యమని గ్రీష్మ వెల్లడించింది. తల్లిదండ్రులు, కోచ్‌లు సత్యనారాయణ, చిట్టిబాబుల తర్ఫీదు వల్లనే ఈ పతకాలు సాధించినట్లు, వారికి గ్రీష్మ కృతజ్ఞతలు తెలిపారు. పాల్గొన్న ప్రతి పోటీలోనూ గ్రీష్మ పతకాల పంట పండిస్తోంది.

# వైద్యులు నైతిక విలువలకు కట్టుబడి పనిచేయాలి

**- ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్**

### అవసరం లేకున్నా స్కానింగ్‌లు,ఎక్స్‌రేలు రాయకండి, ఆస్పత్రి అంటే ప్రజలు భయపడకుండా వచ్చేలా చేయండి




మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఏప్రిల్ 1.,ప్రభాతవార్తప్రతినిధి;** వైద్యులు నైతిక విలువలకు కట్టుబడి పనిచేయాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. వైద్యో నారాయణో హరి అన్న నానుడిని నిజం చేస్తూ ముందుకు సాగాలన్నారు. అవసరమున్న లేకున్నా ఎక్స్ రేలు,స్కానింగ్‌లు రాయకూడదన్నారు. వైద్య వచ్చిన వారిలో ఆత్మస్థయిర్యం కలిగించాలి తప్ప ఆస్పత్రికి వెళ్ళాలంటే భయపడే పరిస్థితి తీసుకుని రావొద్దన్నారు. ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం, పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మంగళవారం వేడుకగా జరిగింది. ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ జి. సుజాత, డాక్టర్ కె. వెంకట సుబ్బనాయుడు, డాక్టర్ డి. శ్రీహరి, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావు బాబు, డాక్టర్ సి. మల్లేశ్వరీ ల చేత మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్ లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. వైద్యులు తమ సర్టిఫికెట్లను ప్రతి ఐదేళ్లకు ఒకసారి రెన్యూవల్ చేయించుకోవాలని, ఈ నిబంధన ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. దీంతో వైద్యుల పనితీరుపై పర్యవేక్షణ పెరుగుతుందన్నారు. విదేశాల్లో ఉన్న వైద్యుల విషయం లో కొంత సమస్య ఉన్నప్పటికీ వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. వైద్యులు నైతిక విలువలు పాటించాలని, అవసరం ఉన్నా లేకపోయినా యాంటిబయోటిక్స్ వాడించడం, టెస్ట్ లు పేరుతో రోగులు ఆర్థికంగా చితికిపోయేలా వ్యవహరించకూడదన్నారు. నేడు వైద్య వృత్తి వ్యాపారమైందన్న విమర్శలకు చెక్ పెట్టాలని కోరారు. పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలని వైద్యులకు మంత్రి సూచించారు. అయితే కొంత మంది రోగులు, వారి బంధువులు ఎక్కువ టెస్ట్ లు రాసి, ఎక్కువ మందులు రాసిన వారే మంచి వైద్యులన్న ఆలోచన లో ఉన్నారని, వారు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. నేటి కాలంలో సిజేరియన్ ఆపరేషన్లు పెరిగిపోయాయని,

అందుబాటులోకి వస్తున్న కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని నార్మల్ డెలివరీలు జరిగేలా వైద్యం అందించాలన్నారు.

ఏపీఎంసీలో మొత్తం 23 మంది సభ్యులు ఉంటారని, నలుగురు ఎక్స్ అఫిషియో మెంబర్లు, 13 ఎలక్టెడ్ మెంబర్లను ఎన్ను కోవాల్సి ఉందన్నారు. అలాగే మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల ఎన్నిక కూడా జరగాల్సి ఉందన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆలయంలో 6న శ్రీరామనవమి ఆస్థానం -7న పట్టాభిషేకం



**తిరుమల,ఏప్రిల్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్ర మూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంధాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 6వతేదీ వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 7న శ్రీరామపట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. 6వతేదీ ఆదివారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం6.30గంటల నుండి 8గంటలవరకు హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. 7వతేదీ సోమవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక ఆస్థాన మహోత్సవం వేడుకగా నిర్వహిస్తారు.

## బేడిఆంజనేయస్వామి మూలమూర్తికి నిధులు విడుదలైనా అమలుకాని బంగారుతాపడం



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** మూడేళ్ళక్రిందట అప్పటి అధికారంలో ఉన్న టిటిడి పాలకమండలి ప్రతిపాదనలకు నేటికీ మోక్షం కలగలేదు. ఆ ఆమోదం అమలుకాకపోగా ఆ వైదిక కార్యక్రమం కోసం విడుదలైన నిధులు ఏమయ్యాయో?అనేది ఇప్పుడు టిటిడి అర్చకుల్లో చర్చ మొదలైంది. ప్రస్తుతం వెండి తాపడాలతోనే బేడి ఆంజనేయ స్వామి భక్తులకు దర్శనమిస్తుండటం విశేషం. కలియుగవైకుంఠం తిరుమలకొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా బేడిఆంజనేయస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయానికి ప్రత్యేకత కూడా లేకపోలేదు. సాక్షాత్తు స్వామివారి ప్రియభక్తుడుగా పూజలందుకుంటున్నాడు. ఇక్కడ బేడి ఆంజనేయస్వామి మూలవిరాట్టుకు బంగారుతాపడం చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం 2002 జులైలో నిర్ణయించింది. ఇందుకు అవసరమైన సుమారు 18.75లక్షలు రూపాయలు నిధులను మంజూరుచేస్తూ అప్పటి పాలకమండలి ఆమోదించింది. ఈ పనులు అదే ఏడాది సెప్టెంబర్‌లో వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలయ్యేనాటికి పూర్తిచేసే దిశగా టిటిడి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయినా ఈ పనులు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. ప్రస్తుతం బేడిఆంజనేయస్వామికి వెండితోతయారుచేయబడిన కవచాలును అమర్చిఉన్నారు. వీటిపై బంగారుతాపడం చేయాలని భక్తుల కోరిక మేరకు టిటిడి ఈ పనులు మొదలుపెట్టాలని, ఇందుకు దాతల సహకారం కూడా తీసుకోవాలని నిర్ణయించారు. అయితే గత మూడేళ్ళుగా ఇవేమీ అమలు కాలేదు. తిరుమలలో ఏదేని ఆలయ శుభకార్యాలు, పట్టువస్త్రాలు సమర్పణ, మఠాధిపతులు, పీఠాధిపతులు పెద్దమర్యాద సమయాల్లో, బ్రహ్మోత్సవాల్లో గొడుగులు సమర్పణకు ముందు వాటిని తొలుత బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు తీసుకువచ్చి ఇక్కడ ఉంచి ప్రత్యేక పూజలు చేయడం సంప్రదాయం. దీంతో బేడి ఆంజనేయస్వామికి మరింత విశిష్టత సంతరించుకుంది. ఇక్కడ స్వామివారికి బంగారు తాపడం చేయాలనేది భక్తుల అభిప్రాయాలు మాత్రం కాగితాలపైనే ఉండిపోయింది. అంతేగాక తిరుమల ఆలయంలో మూలవిరాట్టు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైఉన్న బంగారువాకిలిని కూడా స్వర్ణమయం చేయాలని సంకల్పం నెరవేరడం లేదు.

## విజయవాడలో ప్రవీణ్ ఉన్న మూడు గంటల్లో ఏమి జరిగింది?

**- పాస్టర్‌కు కుటుంబ సమస్యలున్నాయా..**

**విజయవాడ,ఏప్రిల్ 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాజమహేంద్రవరంలో పాస్టర్ ప్రవీణ్ మరణానికి ముందు విజయవాడలో గడిపిన మూడు నుంచి నాలుగు గంటల నడుమ ఏం జరిగిందనే విషయాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఆయన విజయవాడ రామవరప్పాడు చౌరస్తా సమీపంలోని ఓ పార్కులో విశ్రాంతి తీసుకున్న తర్వాత నుంచి మృతి వరకు మధ్యలో ఏం జరిగిందనే విషయాలు బయటికొస్తున్నాయి. ప్రధానంగా విజయవాడలో ఆయన్ని చివరిసారిగా చూసిన ట్రాఫిక్ ఎస్ఐ, టీకొట్టు మాస్టర్ ఆ రోజు సాయంత్రం నుంచి రాత్రి వరకు రామవరప్పాడు వద్ద ఏం జరిగిందనేది వివరించారు. ప్రవీణ్ ద్విచక్రవాహనం హెడ్‌లైట్ పగిలిపోయి ఉండటం మరోవైపు చాలా నీరసంగా కనిపించడంతో ఈ రాత్రి వేళ రాజమహేంద్రవరం వెళ్లొద్దని, స్థానికంగా ఉన్న హోటల్‌లో విశ్రాంతి తీసుకుని ఉదయం బయల్దేరి వెళ్లాలని ఎస్ఐ, టీకొట్టు మాస్టర్ ప్రవీణ్‌కు సూచించినా ఆయన వినిపించుకోలేదని అందున్నారు. రాజమహేంద్రవరంలో అత్యవసర పని ఉంది ఇప్పుడే వెళ్లాల్లి అంటూ ప్రవీణ్ లైట్లు లేని ఆ బైక్‌పైనే వెళ్లిపోయినట్లు వారిద్దరూ పేర్కొన్నారు. గత నెల 24న సాయంత్రం 4.45 గంటలకు గొల్లపూడిలో పెట్రోల్ బంక్‌కు ప్రవీణ్ చేరుకున్నారు. అప్పటికే ద్విచక్ర వాహనంపై తూలుతూ ఉండటం, బైకు లైట్ పగిలిపోయి ఉండటం, బైక్ సేఫ్టీ రాడ్ వంకర పోవడం పెట్రోల్ బంకులోని సీసీ కెమెరాలో నమోదైంది. బంకులో సిబ్బంది ఎంత పెట్రోల్ కావాలని అడిగితే చేతితో 8 అని సైగ చేశారు. రూ.872 తన ఫోన్‌పే ద్వారా నగదు పంపించి విజయవాడ వైపు వెళ్లిపోయారు. రామవరప్పాడు రింగ్ వద్ద తాను ఆ రోజు విధులు నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. సాయంత్రం 5:20 గంటల ప్రాంతంలో సెల్ఫ్ యాక్సిడెంట్ అయిందని చెప్పారు. చుట్టుపక్కల వారు ప్రవీణ్‌ను లేపి పక్కన కూర్చోబెట్టారని వివరించారు. సమాచారం తెలిసిన వెంటనే తాను ప్రమాద స్థలానికి వెళ్లినట్లు పేర్కొన్నారు. బండికి హెడ్‌లైట్ ఊడిపోయిందని, కళ్లజోడుకు ఒక అద్దం లేదన్నారు. దెబ్బలు తగిలాయా? అని అడిగితే ప్రవీణ్ లేదని చెప్పారు. ఆయన్ని సమీపంలోని పార్కులో కూర్చోబెట్టామని సుబ్బారావు వెల్లడించారు; దాదాపు మూడు గంటలు ప్రవీణ్ అక్కడే కూర్చున్నారని సుబ్బారావు పేర్కొన్నారు. తన విధులు ముగిసిన తర్వాత ఎనిమిది గంటల సమయంలో వెళ్లి ప్రవీణ్‌ను పలకరించానని చెప్పారు. టీకొట్టుకు తీసుకెళ్లి టీ ఇప్పించినట్లు తెలిపారు. అప్పటికే హెడ్‌లైట్ వేలాడుతోందని తాను ట్రాఫిక్ బూత్‌లోకి తాడు కోసం వెళ్లానని వివరించారు. మళ్లీ తిరిగి వచ్చే సరికే కనిపించలేదని ఆయన బాగా నీరసంగా, మగతగా ఉన్నారని ట్రాఫిక్ ఎస్సై అన్నారు. ద్విచక్ర వాహనం పడిపోవడంతో పగిలిపోయిన హెడ్‌లైట్‌ను మరమ్మతు చేసేందుకు ఎవరైనా స్థానికంగా మెకానిక్ ఉన్నారా అంటూ ప్రవీణ్ తనను అడిగారని టీకొట్టు మాస్టర్ నాగార్జున తెలిపారు. ఇక్కడ ఎవరూ లేరని తాము చెప్పామని అన్నారు. హెడ్‌లైట్ కిందకు వేలాడుతుండటంతో కనీసం దానిని తీగతో కడతాను ఉండండి అంటూ హోటల్‌లోకి వెళ్లి వచ్చేలోగానే అక్కడి నుంచి ప్రవీణ్ తన వాహనంపై వెళ్లిపోయారని వివరించారు.



## మత్స్యకారులపై అలల పంజా

**-ఇద్దరు మత్స్యకారులు గల్లంతు**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటలో మంగళవారం ఉదయం సముద్రంలో వేటకు వెళ్లి రాకాసి అలకు ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. మంచినీళ్లపేటలో మంగళవారం ఉదయం నాలుగు గంటల సమయంలో గ్రామానికి చెందిన బొంగ కోటేశ్వరరావు, చింతల వెంకటేష్, వంక కృష్ణ, బుంగ ధనరాజులు వేటకు వెళ్లారు. రాకాసి అలలకు బోటు బోల్తా పడింది. ఈ ఘటనలో చింతల వెంకటేష్, బొంగ కోటేశ్వరరావు ఈదుకుంటూ ప్రమాదం నుంచి తప్పించుకుని ఒడ్డుకు చేరుకున్నారు. మరో ఇద్దరు గల్లంతయ్యారు. వీరి ఆచూకీ కోసం స్థానిక మత్స్యకారులు సముద్రంలో గాలిస్తున్నారు. మత్స్యకారుల గల్లంతుపై మంత్రి అచ్చెన్నాయుడు మత్స్యశాఖ అధికారులతో ఫోన్‌లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేటకు వెళ్లి వస్తుండగా మత్స్యకారుల బోటు తిరగబడడంతో ప్రమాదం జరిగినట్లు అధికారులు వెల్లడించారు. గల్లంతైన నలుగురు మత్స్యకారుల్లో ఇద్దరు క్షేమంగా ఒడ్డుకు చేరుకోవడంతో మిగిలిన ఇద్దరు మత్స్యకారులను ఒడ్డుకు చేర్చేందుకు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

## అనారోగ్యంతో తమిళనాడు భక్తుడు మృతి

**తిరుమల,ఏప్రిల్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన తమిళనాడు భక్తుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆలయానికి సమీపంలోని సహస్రదీపాలంకారసేవ జరిగే ప్రాంతంలో అతను ప్రాణాలు కోల్పోయాడు. తిరుమల పోలీసుల సమాచారం మేరకు.....తమిళనాడు తిరువళ్ళూరుకు చెందిన ఎస్. మోహన్‌సుందర్(35)గా గుర్తించారు. అతని జేబులోని ఆధార్‌కార్డు ఆధారంగా వివరాలు తెలుసుకుని కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అనారోగ్యంతో మృతి చెందాడనేది పోలీసుల సమాచారం. అయితే మరెలాంటి వివరాలు లేకపోవడంతో దర్శనానికి వచ్చి ఇలా జరిగిందా లేక ఏదేని కారణాలు ఉన్నాయా అనేది పోస్టుమార్టమ్ నివేదికలో తేలాల్సివుందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని తిరుపతి రుయా మార్చురీకి తరలించారు. తిరుమల 1టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## దుర్గమ్మకు విశేష పుష్పార్చన



పుష్పార్చనలో పాల్గొన్న జపాన్ టోక్యోకు చెందిన మహిళలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 1, ప్రభాత'వార్త'** ప్రత్యేక పుష్పార్చనలందుకున్న దుర్గమ్మ వారు భక్తులను అనుగ్రహించారు. వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా తెల్లచామంతులు, మల్లెపూలు అమ్మవారి అర్చన ప్రాంగణానికి అధికారులు పండితులు, అర్చకస్వాములు తీసుకొచ్చి అక్కడ అమ్మవారికి పూజాదికాలు జరిపించారు. జపాన్ టోక్యోకు చెందిన ఇద్దరు మహిళలుశ్రీ అమ్మవారి పుష్పార్చనలో పాల్గొనడం విశేషం.

# 6న సీతారాముల కళ్యాణోత్సవానికి సన్నాహాలు

**శ్రీరామనవమికి ముస్తాబౌతున్న ఆలయాలు**



కైకాలవీధిలోని సూరాతివారి రామమందిరంలో వెలసిన సీతారామలక్ష్మణుల

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తి పట్టణంలోనూ, పరిసర గ్రామాల్లో శ్రీరామ మందిరాలు నవమి ఉత్సవాలకు ముస్తాబౌతున్నాయి. ఈ నెల 6 శ్రీరామనవమి కావటంతో గ్రామాల్లో సందడి నెలకొంది. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా శ్రీరాముని కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఇఓ టి.బాపిరెడ్డి సారథ్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

**6న కళ్యాణోత్సవం:** ఏర్పాట్లులో అధికారులు శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించే సీతారాముల కళ్యాణోత్సవం ఈ నెల 6న నిర్వహించుటకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. గతంలో ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రంగణంలో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించే వారు. గత మూడేళ్ళుగా వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణం జరుగుతున్నందువల్ల నెహ్రూవీధిలోని శ్రీరామ మందిరంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు అక్కడ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఇఓ టి.బాపిరెడ్డికి ఇది కొత్త. కాబట్టి ఎలాంటి అవరోధాలు లేకుండా నిర్వహించుటకు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

**గ్రామాల్లో సందడే సందడి:** సాధారణంగా శ్రీరామనవమి ఉత్సవాల్ని పట్టణంలోనే కాకుండా పల్లెల్లో కూడా అంగరంగవైభవంగా నిర్వహించటం ఆనవాయితి. ఒక్కొక్క మందిరం పరిధిలోని అన్ని కుటుంబాల వారు భాగస్వాములుగా ఉభయాల్ని అందించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శ్రీరామనవమి అంటే పల్లెల్లో ఎక్కడ లేని సంబరాలు, పోటీలు పడి ఉత్సవాలు నిర్వహిస్తారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నెహ్రూవీధిలోని శ్రీ పట్టాభిరామ మందిరంలో బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితి. ఈ ఉత్సవాల్ని నేడు నిర్వహించనున్నారు. ఇప్పటికే మందిరంను శుభ్రం చేసి చలువ పందిళ్ళు వేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో సుమారు 70 మందిరాలు ఉన్నాయి. ఒక్కొక్క మందిరంలో పురాతన కాలం నాటి సీతారామలక్ష్మణుల చిత్రపటాలున్నాయి. ఆ రోజుల్లోనే ఉభయదారులు చిత్రపటాల్లోని శ్రీరాముని చిత్రాల్ని బంగారు పూతతో తయారు చేయించుకున్నారు. వాటిని గుర్తించిన దొంగలు కొందరు చిత్రపటాల్ని తీసుకెళ్ళారు. ఇటీవల కాలంలో సన్నిధివీధి, గాంధీవీధి,వైష్ణవకోనేరు వద్ద శ్రీరామమందిరాలు జీర్ణోద్ధారణ గావించారు. ఉత్సవాల్ని ప్రతి వీధిలోనూ ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. సన్నిధివీధి, అగ్రహారంలోని మందిరంలో భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. దేవస్థానం సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ సీతారాముల కళ్యాణాన్ని ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే వారు. ఇదో పండగ వాతావరణం చోటు చేసుకునేది. ఇప్పటికే రామమందిరాలు ముస్తాబు అయ్యాయి. శ్రీకాళహస్తి పరిసర గ్రామాల్లో శ్రీరామనవమిని ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి గ్రామంలో రెండు మూడు రామమందిరాలుంటున్నాయి. ఇక్కడ ఉభయదారులు కూడా అధిక సంఖ్యలో ఉంటున్నారు. ప్రతి రోజూ రాత్రి వేళల్లో ఉభయదారులు పోటీలు పడి ఉత్సవాల్ని నిర్వహిస్తారు. కొన్ని గ్రామాల్లో 15 రోజుల పాటు ఉత్సవాల్ని నిర్వహిస్తారు. ఏ రోజు కా రోజు పోటీలు పడి సంబరాలు జరుపుతారు. ముఖ్యంగా పట్టాభిషేకం, కళ్యాణోత్సవం, వసంతోత్సవం అంటే పండగల కన్నా అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. శ్రీకాళహస్తిలోని రామమందిరాల్లో చిత్రపటాలుంటే సన్నిధివీధిలో సీతారామలక్ష్మణ భరత శత్రుఘ్నుల విగ్రహాల్ని తయారు చేసి పూజలు జరుపుతున్నారు.

## రూ.2000 కోట్లతో రహదారుల పునరుద్ధరణ

**విజయవాడ ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధ్వాన్నంగా మారిన ప్రధాన రహదారులను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గుంతలు పూడ్చినా చిన్నచిన్న మరమ్మతులు చేసినా వాహనాలు సాఫీగా ప్రయాణించేందుకు అవకాశం లేని రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఇవ్వాలని ఆర్ అండ్ బీశాఖను ఆదేశించింది. ఈ మేరకు 4972 కి.మీ. మేర రహదారుల పునరుద్ధరణ పనులు చేయాల్సి ఉంటుందని ఆర్అండ్‌బీ లెక్కతేల్చింది. వీటికి రూ.రెండు వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేసింది. ఈ నిధులను సమకూర్చేందుకు ప్రభుత్వం కసరత్తు ఆరంభించింది. గత ప్రభుత్వంలో హయాంలో సకాలంలో మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేయకపోవడంతో అనేక రోడ్లు ఘోరంగా తయారయ్యాయి. అటువంటి వాటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేశారు. నాబార్డ్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ ఇచ్చే రూ.400 కోట్లతో 1,247 కి.మీలను అభివృద్ధి చేయనున్నారు. అలాగే మరో 1433 కి.మీల పునరుద్ధరణకు కేంద్రం ఇచ్చే స్పెషల్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ నిధులు రూ.600 కోట్లు వెచ్చించనున్నారు. ఈ పనులకు రెండు రోజుల కిందట అనుమతులు కూడా ఇచ్చారు. న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ నిధులు, రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధితో పనులు చేసేందుకు గతంలో ఎంపికచేసి తర్వాత రద్దయిన రోడ్లలో 2292 కి.మీ.లను పూర్తిస్థాయిలో పునరుద్ధరించనున్నారు. వీటికి కూడా సాస్కి నిధులు రూ.1000 కోట్లు వెచ్చించేలా ప్రతిపాదించారు. మొత్తంగా రూ.2 వేల కోట్లతో 4972 కి.మీ.ల పనులు చేయనున్నారు. ఇందులో జిల్లా రహదారులు 3162 కి.మీ. కాగా రాష్ట్ర రహదారులు 1810 కి.మీ ఉన్నాయి. న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ రుణం రూ.6400 కోట్లతో గత ప్రభుత్వంలో ఏక వరుస రహదారులను రెండు వరుసలుగా విస్తరించేలా పనులు చేపట్టారు. ఈ నిధుల్లో 70 శాతం రుణం కాగా రాష్ట్రవాటా 30 శాతంగా ఉంది. అయితే ఈ ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. మొదటి దశలో 1244 కి.మీ.లు విస్తరణ , రెండు వంతెనల నిర్మాణానికి రూ.3014 కోట్లు మంజూరయ్యాయి.

## పింఛన్ సొమ్ము పంపకం చేయకుండా పరారైన సెక్రటరీ

**పిఠాపురం, ఏప్రిల్ 1, ( ప్రభాత వార్త ) :** పింఛన్ సొమ్మును పింఛనుదారులకు పంపిణీ చేయకుండా, సచివాలయం ఉద్యోగి పరారైన సంఘటన పిఠాపురం పట్టణంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పిఠాపురం పురపాలక సంఘం పరిధిలోని 6వ వార్డు సచివాలయంలో శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న వై. వెంకటరమణ, క్లస్టర్ సి6, సి 7 లో పింఛన్ పంపిణీ అధికారిగా ఉంటున్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఏప్రిల్ నెలకు సంబంధించి, రూ.1,82,000 గాను, 31 తేదీన రూ.32 వేలు నగదును వార్డు అడ్మిన్ సెక్రటరీ రవి వద్ద ఉంచి, మిగిలిన రూ.1,50,000 తీసుకువెళ్ళాడు. మంగళవారం ఉదయం 7 గంటలకు ఫింఛన్ పంపిణీ ప్రారంభ కావాల్సి ఉండగా, పంపిణీ జరగలేదు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ సదరు సెక్రటరీకి ఫోన్ చేయగా, ఫోన్ పని చేయకపోవడం, ఇంటి దగ్గర వారికి కూడా తెలియకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సెక్రటరీ ఆచూకీ తెలియకపోవడంతో అసలు ఏమి జరిగింది, అనేది ప్రశ్నగా మారింది.

BEFORE THE HONOURABLE
DEBTS RECOVERY TRIBUNAL
AT VISAKHAPATNAM
(Ministry of Finance Government of India)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Dabagardens, Visakhapatnam-20

O.A. NO. 50/2025

Between:
ICICI BANK LIMITED
Dwarakanagar, Visakhapatnam
...Applicant Bank
And :
KVV Satyanarayana Murthy
...Defendant

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTEDE

Defendant
KVV Satyanarayana Murthy, S/o. Rama Krishna Rao, Flat No. 301, 3rd Floor, Sai Residency, Midhilapudi Vuda Colony, Madhurawada, Visakhapatnam-530048.
Also-
KVV Satyanarayana Murthy S/o. Rama Krishna Rao Door No. 27-46/1, Kotipalli Street, Penugonda Mandal, West Godavari, Andhra Pradesh-534320.
Whereas OA No. 50/2025 was listed before the Honourable Presiding Officer/Registrar on 30-4-2025.
Whereas this Honourable Tribunal is pleased to issue paper publication/notice on the said application under section 19(4) of the Act, (OA) filed against you for Recovery of debts of Rs. 50,33,626.56 ps.
In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under
2. You are directed to collect the OA Book on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal in person or by a pleader/Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
You are also directed file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the presiding officer On 30-4-2025 at 10:30 A.M. failing which the application shall be heard decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 27th day of March, 2025. At Visakhapatnam.

Assistant Registrar
Debts Recovery Tribunal
Visakhapatnam

తక్కువ పదాలతో ఎక్కువ విషయాలు చెప్పడం మేధావుల లక్షణమైతే, చెప్పేదేమీ లేకపోయినా ఎక్కువ పదాలు వినియోగించడం మూర్ఖుల లక్షణం.

-కాల్టన్

# పంచాయతీలను నిర్వీర్యం చేయొద్దు!

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలకపెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణకు వచ్చేసరికి హామీలుగానే మిగిలిపోతున్నాయి.స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉన్నది. కనీసం రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానిక సంస్థల ప్రతినిధులకు అప్పగించేందుకు పాలకపెద్దలు ఇష్టపడడం లేదు. కొత్త అధికారాల సంగతి దేవుడెరుగు. సర్పంచులకు గతంలో ఉన్న అధికారాలు కూడా క్రమేపీ కనుమరుగైపోతున్నాయి. ఒకనాడు గ్రామాల్లో తిరుగులేని అధికారాలు, హోదా ఉన్న సర్పంచులు నేడు ఉత్సవ విగ్రహాలుగా మారిపోతున్నారనే చెప్పొచ్చు.వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు పెద్దపెద్ద మాటలు చెప్తూనే ఉన్నారు.వాటి పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. వాటికి కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవంగా చూస్తే గ్రామసర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూ వచ్చారు. చివరకు స్వతంత్రంగా చీపురుకట్ట కొనలేని దురదృష్టపు పరిస్థితులుతెచ్చిపెట్టారు. ఇందుకు కారణం వారూవీరు అనే దానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు తమవంతు ప్రయత్నాలు చేశారు,చేస్తున్నారు. గ్రామస్థాయిలో ఎన్నో కమిటీలను పెట్టి సర్పంచులను పక్కకు పెట్టారు. వారి ప్రమేయం లేకుండానే వారికి తెలియకుండా ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకువచ్చారు. ఒకరకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. నిన్న మొన్నటివరకు ఆంధ్రప్రదేశ్‌లో వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచుల ఉనికినే ప్రశ్నార్థకం చేశారు. ఇలాంటి చర్యలతో ఉన్న ప్రాధాన్యత కూడా లేకుండాపోయింది. నేతల వాగ్దానాలు, ఉపన్యాసాలు,హామీలతో ఏదో సాధించాలని సమాజానికి ఏదోచేయాలని నూతన ఉత్సాహంతో ఎందరో యువతీయువకులు పోటీచేసి ఎన్నోవ్యయప్రయాసలకులోనై సర్పంచులయ్యారు. గ్రామాభివృద్ధికి తాము చేసిన వాగ్దానాలు తీర్చేందుకు నడుం కట్టారు. కానీ ఈ చట్టాల వలలో, రాజకీయాల వ్యూహాలలో తాము ఏమీ చేయలేమనే విషయం అర్థంకావడానికి వారికి చాలాకాలం పట్టింది. అయితే తమ గ్రామప్రజలకు తాము చేసిన వాగ్దానాలు పూర్తిచేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి కొన్నిగ్రామాల్లో పనులు పూర్తిచేశారు. అయితే ఎంతకూ ఆ బిల్లులు రాకపోవడం ఆఫీసు చుట్టూ తిరిగి తిరిగి ఇంకొకపక్క అప్పులు, వడ్డీలుపెరిగి మరొకపక్క గ్రామప్రజల ముందు తలవంచుకోలేక డజను మందికిపైగా తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ పరిస్థితిలో గతయేడాది జనవరి 31వ తేదీతో వారి పదవీ కాలం గడువు పూర్తయిపోయింది. అప్పటి నుంచి వారు మాజీలుగా మారిపోయారు. అయినా ఇప్పటికీ వారికి బిల్లుల డబ్బులు రాకపోవడంతో సర్పంచులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. మరొకపక్క ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికీ బిల్లులు వస్తాయో రావో తెలియదు. వస్తే ఎప్పుడువస్తాయో చెప్పేవారు లేరు. అంతా అగమ్యగోచరంగా ఉంది. ఒకనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచులంటే గౌరవమర్యాదలుండేవి. భారత దేశంలో స్థానిక సంస్థలకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్రఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు నుంచి గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. ఆనాడు కూడా గ్రామసభలుండేవి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికం వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామీణ వ్యవస్థ ఏదోఒక రూపంలో భారత్‌లో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తి కల్పించారు.గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్య లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ముఖ్యాంశం. భారతరాజ్యాంగంలో స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. 1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాల అనంతరం ఎన్నో మార్పులు చేర్పులు చేశారు. కానీ సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు ఇవ్వడానికి మాత్రం పాలకపెద్దలకు మనసు ఒప్పడం లేదు.రాను రాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలతో ఎన్నికైన సర్పంచులను సస్పెండ్ చేసే అధికారం అధికారులకు కట్టబెట్టిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఈ వ్యవస్థలో ఎన్నో మార్పులు, చేర్పులు చోటుచేసుకున్నా, ప్రభుత్వాలు మారినా అధికార వికేంద్రీకరణలో మాత్రం ఆది నుంచి అధికారంలో ఉన్న పెద్దలు జాగ్రత్తపడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది వంటిది. అందులో సర్పంచులు చాలాకీలకం. రాష్ట్రానికి మరిన్ని అధికారాలు కావాలని కేంద్రం ముందు కేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం అధికారాలు ఇవ్వకపోవడందురదృష్టకరం. ఇప్పటికైనా ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ పదేపదే వల్లించే నేతలు పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారులతో కాలం గడపడం ఏ కోణంలో చూసినా సమంజసం కాదు.



వినడంలో మనిషి తొందర పడాలి, కానీ మాట్లాడటంలో తొందర పడకూడదు. అపార్థం చేసుకోవడంలో అసలు త్వరపడకూడదు.

జేమ్స్ జ్యూడిత్



మనస్సును మంచి ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి. అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.

విల్‌కిన్స్

## ప్రజావాక్కు



### అయ్యో! బర్మా

**పెను** భూకంపం ధాటికి మయన్మార్ (బర్మా) కకావికలమైంది.పదహారు వందలకుపైగా మానవప్రాణాలు పోయినట్లు,మూడు వేల మంది క్షతగాత్రులైనట్లు లెక్క ఇప్పటికి తేలినా,గంట గంటకు ఈ సంఖ్య పెరుగుతూ వస్తోంది. అమెరికా అంచనాల ప్రకారం విగత జీవుల సంఖ్య కొన్ని వేలల్లో ఉండొచ్చు. అక్కడి రెండు పెద్ద నగరాలు కూలిన భవనాలు,నిర్మాణాలతో మట్టిదిబ్బలుగామారినట్లు ఛాయాచిత్రాలుచెప్తున్నాయి.ఆ శిథిలనగరాల్లో చిక్కుకున్న ప్రాణాలు ఎన్ని ఉన్నాయో, ఎంతవరకు నిలబడతాయో ఎవరూ చెప్పలేరు. వెంటనే అక్కడ సహాయకచర్యలు అందించడానికి భారత్ ముందుకురావడం,139 టన్నుల సహాయక సామగ్రి, పలు సహాయక బృందాలు, విపత్తు నిర్వహణా టీములు వెంటనే పనిలోకి దిగడం అభినందనీయం.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### పథకాలతో ప్రయోజనాలు

**ఇటీవల** తెలంగాణ ప్రభుత్వము తెస్తున్న రెండు పథకాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇది భూమిలేని నిరుపేదల పాలిటవరం.ఎందుకంటే రాజ్యగంలో ప్రస్తావించిన అధికరణ 41 ద్వారా పౌరుల పనికి హక్కును కల్పిస్తూ మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టంద్వారా పౌరులను కనీస సమయం పనిలో కచ్చితంగా భాగాస్వాములను చేస్తూ మీవెంట మేమున్నాం అనే భరోసాను కల్పిస్తుంది. మరొకవైపు వడ్డీలేని రుణాలను మహిళలకు పెద్ద మొత్తంలో అందిస్తూ మహిళలలో నాయకత్వ బాధ్యతను సమిష్టి తనాన్ని పెంచుతూ మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగాస్వాములను చేస్తూ బ్యాంకులద్వారా రుణాలు ఇవ్వడం ద్వారా గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతమవుతుంది.

-భారత అవినాష్, జనగామ

### అభివృద్ధికి కృషి చేయాలి

**హైదరాబాద్** సెంట్రల్ యూనివర్శిటీ భూమిని యూనివర్సిటీకే అప్పగించాలని కోరుతూ విద్యావ్యవస్థ బలోపేతంలో భాగంగా యూనివర్సిటీ భూములు యూనివర్సిటీ అభివృద్ధికే ఉపయోగించాలని తెలుపుతూభవిష్యత్తు తరాలకు సంపూర్ణ విద్యను అందించాలి అంటే యూనివర్సిటీలలోఉన్న భూములను క్రీడా మైదానాలకు ల్యాబ్‌లకు, నూతనకోర్సులు ప్రవేశపెట్టి భవన నిర్మాణాలు చేపట్టాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### 16వ వసంతంలోకి విద్యహక్కు చట్టం

**ఆరు** నుండి పధ్నాలుగు సంవత్సరాలు గల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం కోసం భారత పార్లమెంటులో 2009 ఆగస్ట్ 4న ఆమోదం పొందిఆగస్టు 26నాడు రాష్ట్రపతి ఆమోదం పొందింది.2010 ఏప్రిల్ 1నుండి విద్యహక్కు చట్టం అమలులోకి వచ్చింది. ఆర్టికల్ 21లో ఇది పొందుపర్చారు. విద్యను ప్రాథమిక హక్కుగా అందించే 135 దేశాల సరసన మనదేశం చేరింది. 7 అధ్యాయాలు,38సెక్షన్లు, ఒక అనుబంధ సెక్షన్ పొందుపరిచారు. బడుల మంజూరు,విద్య పని దినాలు, ఉపాధ్యాయ విధులు, ప్రైవేట్ పాఠాశాలల్లో పేద విద్యార్థులకి సీట్లు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. చట్టం అమలులోకి వచ్చి 16 సంవత్సరాలు అవుతున్నా నేటికీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదు. బడులను మంజూరు చేయాలని చట్టంలో ఉంటే దేశ వ్యాప్తంగా హేతుబద్ధీకరణ పేరుతో బడులు మూసివేయడం చెస్తున్నారు. ఇప్పటికైన విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలు చేయాలి. టీచర్లను బడుల్లో బోధనకు మాత్రమే వినియోగించుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేలా అందరూ కలిసి కృషి చేయాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### తల్లిదండ్రులను గౌరవించండి

**తమ** జీవితాంతం పిల్లల కోసం బతికిన తల్లిదండ్రులనుచివరకు వృద్ధాశ్రమంలో, రోడ్లపైనా వదిలేస్తున్నారు కొందరు. తల్లిగా ప్రేమను పంచిన అమ్మ, కష్టపడి సంపాదించి చదువు చెప్పించి బిడ్డల ఉన్నతికి కారణమైన తండ్రి, రోడ్డుపై , వృద్ధాశ్రమంలో జీవిత చరమాంకంలో ఒంటరిగా,అనాథలా కాలం గడపాల్సి వస్తుంది. అదెంత బాధాకరం అనే విషయాన్ని పిల్లలు తెలుసుకోవాలి. రేపు తమ బిడ్డలు కూడా అలాగే చేస్తే అని ఒక్కసారి ఊహించుకుంటే ఇంకెప్పుడు అలాంటి తప్పు చెయ్యరు. పిల్లలు వృద్ధ తల్లిదండ్రులకు అండగా ఉంటే, సమాజం మరింత సంతోషకరంగా మారుతుంది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### తెలుగు భాషపై కమిటీ వేయాలి

**సుమేరియన్లు** తెలంగాణ ప్రాంతం నుండి వలస వెళ్ళారని ప్రొ. జేమ్స్ ఎడ్గర్ స్వైన్ పేర్కొన్నారు. తెలుగు భాష నుండే సుమేరియన్ భాష ఆవిర్భవించింది. తెలుగు ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన భాష. తెలుగు భాష ప్రాచీనత గురించి అధ్యయనం చేయడానికి రాష్ట్రప్రభుత్వం కమిటీనిఏర్పాటు చేయాలి.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్'తో న్యాయం సాధ్యమా?

న్యాయవ్యవస్థలోని అవినీతి ఆరోపణలను కేంద్రప్రభుత్వం, సుప్రీంకోర్టు ఏవిధంగా చట్టపరంగా పరిష్కరించగలదు అన్నదే దేశం ఎదుర్కొం టున్న సమస్య. తెరమీదికి అప్పుడప్పుడూ వచ్చే ఈ అంశం ఇప్పుడు ఢిల్లీ జడ్జి ఇంట్లోని కరెన్సీ మంటల ఆరోపణల నేపథ్యంలో తక్షణ పరిష్కారాన్ని కోరుతున్నది. ప్రస్తుతం ఏర్పాటు చేసిన అంతర్గత న్యాయాధీశుల కమిటీ ఎలాంటి రిపోర్టు ఇస్తుందో అని అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. సామాన్యుడు పౌరుడిగా ఈ దేశంలో జీవించే వ్యక్తి కోరుతున్నది ఒక్కటే. అవినీతి ఆరోపణ రాజకీయ నాయకుడు ఎదుర్కొన్నా, న్యాయాధీశులు ఎదుర్కొన్నా, ప్రభుత్వ ఉద్యోగస్థులు ఎదుర్కొన్నా చట్టాలు వారి పట్ల పారదర్శకతతో న్యాయాన్ని బాహాటంగా చేస్తేనే ప్రజాస్వామ్య విలువలను, మనుగడను కాపాడినట్లవుతుంది. ఈ అంటుకున్న నిప్పును కేవలం నామమాత్రంగా ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్‌తో తాత్కాలికంగా ఆర్పుతే న్యాయం జరగదు.



రావులపాటి సీతారాంరావు

ఢిల్లీ హైకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మ బంగ్లాలో అవుట్‌హౌస్‌గా పిలవబడే ఇంటి పరిసరాలలోనే తగలబడిన లెక్కకు మించిన కరెన్సీ నోట్లు, నిప్పును ఆర్పటానికి వచ్చిన ఫైర్ డిపార్టుమెంట్ వారు చూసి పోలీసులకు చెప్పారని అదీ, జస్టిస్ ఊళ్లోలేని సమయంలో జరిగిందని కథలుకథలుగా ఘటన గురించి వదంతులో, నిజాలో బయటకు వచ్చాయి. మొదట ఫైర్ డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారి కాలిన కరెన్సీ మాట నిజం కాదన్నారు. తర్వాత నీళ్ల నమిలారు. కానీ ఈ సంఘటన జరిగిన మరునాటి సాయంత్రం ఢిల్లీ చీఫ్ జస్టిస్‌కు ఢిల్లీ పోలీసు కమిషనర్ సంఘటన గురించి తెలియపర్చారు. ఆ తర్వాత చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాకు కూడా తెలిసింది.వివాదంలో చిక్కుకున్న జడ్జిని తిరిగి అలహాబాద్ హైకోర్టుకు (ఆయన పారెంట్ కోర్టు) పంపటం జరిగింది. జడ్జిగారు ఆరోపణనుఖండించారు.బహుశా ఎవరి కుట్ర అయినా వుండొచ్చు అన్న సందేహాన్ని కూడా వెలిబుచ్చారు. ఉన్నతస్థాయిలో ఉన్న జడ్జీలు అవినీతి ఆరోపణలు ఎదుర్కోవటం చాలా అరుదు. అన్నివ్యవస్థలూ పారదర్శకత లోపించి, అవినీతికి పాల్పడుతున్నప్పుడు న్యాయస్థానాలు నిప్పులాంటివి అని, చెదలు అంటవని భారతదేశవాసుల ప్రగాఢనమ్మకం. ఆ నమ్మకం నీరు కారిపోవటంతో న్యాయవ్యవస్థ కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్న జాబితాలో చేరటం, వ్యవస్థకు కాదు నష్టం, దేశం అనుసరిస్తున్న రాజ్యాంగానికీ, ప్రజాస్వామ్యానికి అపార నష్టం కలిగిన భావనతో ప్రస్తుత సమాజం ఉండటం కడు విషాదకరం. ఇది కేవలం టీకప్పులో తుఫాన్‌గా చెదిరిపోవాలనే సామాన్యులు ఇప్పటికీ ఆశిస్తున్నారు. న్యాయస్థానాలలో అవినీతి చోటు చేసుకుంటున్న అంశం పూర్వాపరాలు గమనిస్తేఇదేమీ కొత్తగా బయటకు వచ్చిన మురికికాదు అని విశ్లేషకుల అభిప్రాయం. అభిప్రాయాలు వేరు, నిజాలువేరు. నిజాలు నిగ్గు తేల్చడానికే ఉన్నత న్యాయస్థానం అంతర్గతంగా ఒక జడ్జీల కమిటీని నియమించి వారు ఇచ్చేరిపోర్టు కోసం ఎదురు చూస్తున్నది. సుప్రీంకోర్టే కాదు, దేశంలో అన్నివ్యవస్థలతోపాటు సామాన్య ప్రజానీకం కూడా ఎదురుచూస్తున్న మాట నిజం. కొన్నేళ్ల కిందట పట్టాభిరామారావు అనే సెషన్స్ జడ్జి స్థాయి న్యాయాధీశుడు, అందరికీ తెలిసిన కర్ణాటక మైనింగ్ కింగ్, గాలిజనార్థన రెడ్డి కేసు విషయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని, అరెస్టు కాబడి, అవమాన భారాన్ని తట్టుకోలేక బెయిల్ మీద ఉన్నప్పుడు ఆత్మహత్య కు పాల్పడ్డారని ఒక కథనంగా ఘటనగా ఇప్పటికీ మర్చిపో లేదు. ఈ కొత్త ఆరోపణ, ఉన్నత న్యాయాధీశుడు మీద వెలుగులోకి రావటంతో మళ్లీ ఈ సంఘటన గురించి చర్చించుకుంటున్నారు. లోయర్ లెవల్‌లో ఉన్న జడ్జి కాబట్టి సి. బి.ఐ ఆయన మీద తీవ్రచర్యలు తీసుకున్నట్లుగా భావిస్తున్నారు కానీ, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయాధీశులకు ఇంపీ చ్‌మెంట్ మాత్రమే చర్యలకు ఆఖరిఅస్త్రంగా ఉండటం గమనార్హం. సామాన్యుడికి ఒక న్యాయం, న్యాయం చెప్పే వారికి మరొక న్యాయం



అన్న అంశం బయటపడింది. రాజ్యాంగంలో ఇలాంటి భేదాలు చోటు చేసుకున్నాయా, న్యాయస్థానాలు చట్టాలను విశ్లేషించి అవసరమైతే తగు చర్యలతోపాటు లోపాలను సరిదిద్దాల్సిన బాధ్యత ఉన్నది కదా అన్నదే చర్చ. ఒకటో, రెండో కేసులు వారి పరిధిలో విచారణకు వచ్చిఉండొచ్చు. కానీ అవి అంతగా వెలుగుచూడ లేదు. ప్రజాబాహుళ్యంలో నాన లేదు. అందుకే ఇంకా ఈ చట్టం గురించి అవగాహనా లోపం వల్లనో, స్పష్టత లేకపోవడం వల్లనో పరిస్థితులు, న్యాయాన్యాయాలు క్షుణ్ణంగా ప్రజాస్వామ్యంలో వ్యవహరిస్తున్న మనదేశంలోని చట్టసవర ణకు ప్రతిపాదనలు చోటు చేసుకోలేదు. ప్రముఖ పబ్లిక్ ఇంట్రెస్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఈ సమస్యను వివరిస్తూ మీడియాలో ఒక వ్యాసం ద్వారా తన అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సంఘటన వల్ల ఉత్పన్నమైన పరిస్థితుల ను ప్రభుత్వం తమకు వీలుగా మల్చుకొనే ప్రయత్నంలో భాగంగా జడ్జీలను నియమించే విషయాన్ని పూర్తిగా తమ కంట్రోల్‌లోకి తీసుకొనేప్రయత్నం మరొకసారి చేస్తున్నదని అభిప్రాయపడ్డారు. అందుచేతే రాజ్యసభ ఛైర్మన్ వైస్ ప్రసి డెంట్ రాజకీయ నాయకులను (అన్ని పక్షాల నుంచి) సమావేశపర్చి నేషనల్ జ్యుడిషియల్ అపాయింట్‌మెంట్ యాక్ట్‌ను కొట్టేసిన తిరిగి ఎందుకు చట్ట పరిధిలోకి తీసుకొని రాకూడదన్న వివాదాంశాన్ని తెరమీదికి తీసుకొని వచ్చారు. (సుప్రీం ఆ యాక్ట్ రాజ్యాంగ బేసిక్ స్ట్రక్చర్‌ను ఉల్లంఘిస్తుందని కొట్టి వేయడం జరిగింది)సుప్రీంకోర్టు జ్యుడిషియల్ అపా యింట్‌మెంట్స్ విషయంలో ప్రభుత్వ జోక్యం సరికాదన్న భావనతో ఈ యాక్ట్‌ను కొట్టేసింది. ఆ విషయాన్ని జడ్జిల అవినీతి ఆరోపణలతో ముడిపెట్టిన చర్చలు అవసరమా? విషయం ఒకటవుతే మరొక విషయాన్ని ముడిపెట్టి సమస్య పరిష్కారం బదులు సమస్యలో భాగంకావడం ఎంతవరకు సమంజసమని కొందరు విజ్ఞులు కూడాభావిస్తున్నారు. అయితే జడ్జిల నియామకాలు కొలీజియం వ్యవస్థ పారదర్శకత లోపించి పూర్తిన్యాయం చేకూర్చటం లేదన్న భావన కూడా న్యాయనిపుణులలో ఉంది. ఆ సమస్యను తేలిగ్గా తీసివేయడం సమంజసం కాదని మరి కొందరి అనుభవజ్ఞుల అభిప్రాయం. ప్రభుత్వం ఎక్కువగా న్యాయమూర్తుల నియామకాలు నియంత్రణ చేయడంకూడా ఈ సమస్యకు పరిష్కారంకాదు. కొలీజియంలోని సిట్టింగ్ జడ్జీలు పనిభారంతో సతమతమ వుతున్నారు.అందుకనే నియామకాల బాధ్యతను పూర్తి ఏకాగ్రతతతో నిర్వర్తించలేకపోతున్నారు. సంవత్సరానికి వందలమంది జడ్జీల నియామకాలు జరగాల్సిన అవసరంఉంది. పూర్తిస్వేచ్ఛతో ఈ బాధ్యతను నిర్వహించటానికి జ్యుడిషియల్ అప్పాయింట్‌మెంట్ కమిషన్ లాంటిది మిగతా నియామకాల వ్యవస్థల మాదిరి చట్టం ద్వారా నిర్దిష్టమైన మార్గదర్శకాలతోటి, అనుభవం కలిగిన వ్యక్తులతోటి జడ్జిలనియా మకాలు చేపట్టటం అనేది మరొక పరిష్కారంగా భావించవచ్చు. న్యాయవ్యవస్థలోని అవినీతి ఆరోపణలను కేంద్రప్రభుత్వం,సుప్రీంకోర్టు ఏవిధంగా చట్టపరంగా పరిష్కరించగలదు అన్నదే దేశం ఎదుర్కొంటున్న సమస్య. తెరమీదికి అప్పుడప్పుడూ వచ్చే ఈ అంశం ఇప్పుడు ఢిల్లీ జడ్జి ఇంట్లోని కరెన్సీ మంటల ఆరోపణల నేపథ్యంలో తక్షణ పరిష్కారాన్ని కోరుతున్నది. ప్రస్తుతం ఏర్పాటు చేసిన అంతర్గత న్యాయాధీశుల కమిటీ ఎలాంటి రిపోర్టు ఇస్తుందో అని అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. సామాన్యుడు పౌరుడిగా ఈ దేశంలో జీవించే వ్యక్తి కోరుతున్నది ఒక్కటే.అవినీతి ఆరోపణ రాజకీయ నాయకుడు ఎదుర్కొన్నా, న్యాయాధీశులు ఎదుర్కొన్నా,ప్రభుత్వ ఉద్యోగస్థులు ఎదుర్కొన్నా చట్టాలు వారి పట్ల పారదర్శకతతో న్యాయాన్ని బాహాటంగా చేస్తేనే ప్రజాస్వామ్య విలువలను, మనుగడను కాపాడినట్లవుతుంది. ఈ అంటుకున్న నిప్పును కేవలం నామమాత్రంగా ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్‌తో తాత్కాలికంగా ఆర్పుతే న్యాయం జరగదు. •

# వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన అవసరం


రామ కిష్టయ్య సంగన భట్ల

వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం. వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల హక్కు అని అర్థం. భారత దేశంలో 1986లో వినియోగదారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం వినియోగదారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగదారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాదకారక వస్తువులు,సేవల నుంచి రక్షణపొందే హక్కు. అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు సేవలను పొందాలి.అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియజేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు. వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసుకోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. వినియోగదారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, లోపాల నుండి పరిహారం పొందేహక్కు.వినియోగదారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు. వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచుకోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతోఅవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారులు హక్కుల పట్ల అవగాహన లేకఎంతో మోసపోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈకామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుంతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. వినియోగదారు రక్షణచట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కారసంస్థల ఏర్పాటుకు మార్గంసుగమం చేసింది. కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. కేంద్రప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటుచేసే రాష్ట్రవినియోగదారు పరిష్కారసంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయస్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై,సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. •

# తీవ్ర ఒత్తిడిలో ఉపాధ్యాయ లోకం

శ్రీశ్రీ కుమార్

విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయ లోకమే నేడు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నట్టు స్పష్టమవుతున్నది. పరీక్షలు, ఫలితాలు వాటితో పాటుగా ప్రమాణాల పేరుతో రకరకాల సర్వేలు, రిపోర్టులు తయారవుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుండడం గమనార్హం. పబ్లిక్ పరీక్షలలో ఫలితాలు ఇంత శాతం సాధించాలని జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులు ప్రతి సంవత్సరం నిర్దేశించడం మామూలే. ఫలితాలు అనేవి నిర్దేశిస్తే వచ్చేవి కావని మన అధికారులు ఎప్పటికీ గ్రహించలేరు. వారు క్షేత్రస్థాయిలో వాస్తవాలు గ్రహించకుండా కేవలం ప్రభుత్వాల మెప్పుపొందడం కోసమే ఈ రకమైన నిర్దేశాలు, ఆదేశాలు జారీ చేస్తారు. వారు ఆ రకంగా ఉపాధ్యాయ లోకంపై ఒత్తిడి పెంచడం, ఉపాధ్యాయులు విద్యార్థులపై ఒత్తిడి పెంచడం పర్యవసానంగా విద్యార్థులు తీవ్రమైన చర్యలకు అనగా ఆత్మహత్య లాంటి చర్యలకు పాల్పడడం మనం ప్రతి ఏడూ చదువుతాం. ఫలితాలలో ప్రమాణంగా భావించినంత కాలం నిజమైన ప్రమాణాల స్థాయి ఎప్పటికీ మెరుగుపడదనేది వారు గ్రహించాలి. మనదేశంలో విద్యను ఆషామాషీగా ఆటపాటలుగా నేర్చుకోవడం జరగడం లేదు. అది ఒక తపస్సు లాగాసాగుతుంది. మే నెలలోనే తదుపరి విద్యా సంవత్సరానికి ఒక క్యాలెండర్ తయారు చేయించడం కోసం కొంతమంది మేధావులు నియమింపబడుతారు. వారు తమదైనశైలిలో తమస్థాయిలో ఒక క్యాలెండర్ తయారు చేసి ఆమోదింపచేసుకున్న తర్వాత అన్ని పాఠశాలలకు కళాశాలలకు పంపడం జరుగుతుంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులతో నిమిత్తం లేకుండా ఏసీ గదుల్లో కూర్చుని తయారు చేసే క్యాలెండర్ వాస్తవాల లోతుల్లోకి చూడకపోగా కనీసం వాటి దరిదాపుల్లో కూడా చేరదు. అందుకే అవన్నీ ప్రయోగాత్మక వైఫల్యాలే. కేవలం పరీక్షల నిర్వహణా మాత్రమే ఆ క్యాలెండర్ ప్రకారం సజావుగా జరుగుతుంది. వాటిలక్ష్యాలు, స్పష్టీకరణలు ఏ మేరకు సాధించగలుగుతున్నారనే ఒక చర్చ ఏనాడూ జరగదు. ప్రతి పాఠ్యాంశానికి సంబంధించిన విషయ బోధన, గ్రహణ లాంటివి ఆచరణాత్మకంగా తయారు కావాలి. సెకండరీ స్థాయిలో కూడా విద్యార్థులకు కనీస సామర్థ్యాలు లేకపోవడం శోచనీయం. అందుకు ఉపాధ్యాయులను నిందించడం దుర్మార్గం. అనేక కారణాలు సమస్యలు ముప్పిరిగొన్న నేపథ్యంలో కనీస సామర్థ్యాల సాధన ఎప్పటికైనా అందని ద్రాక్షే. ఉపాధ్యాయులకు స్వేచ్ఛ లేదు. వారిని ఒక చట్రంలో బిగించి ఈ విధంగానే బోధించాలి, ఇవే బోధించాలి, వాటి ఫలితాలు ఇవే కావాలి అన్నట్లు అధికారులు నిర్దేశించడం హేతుబద్ధం కాదు. అసలు వారికి తరగతి గది పనికి మించి ఇతర కార్యక్రమాలు పనులు ఎక్కువవుతున్నాయి. చివరికి వారు కంప్యూటర్ల లాగానే మానవ రోబోలుగాను మారే పరిస్థితులు దాపురించాయి. బోధన కన్నా బోధనేతర పనులు ఎక్కువైనాయి. అధికారులు కూడా విద్యా ప్రమాణాల గూర్చి, తరగతి బోధనగూర్చి ఏనాడూ పట్టించుకున్న పాపాన పోరు. వారికి కావలసిన, వారు తిరిగి పైఅధికారులకు సమర్పించవలసిన సమాచారం కాగితాల రూపంలో అందిందా లేదా అన్నదే వారి బాధ. అంకెల రూపంలో సమాచారం మాత్రమే వారికి ముఖ్యం. క్షేత్రస్థాయిలో నిజమైన బోధన జరుగుతున్నదో లేదో వారికి



అనవసరం. ప్రమాణాలు మెరుగుపడుతున్నాయా లేదా విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెరుగుదల వారికి ఏనాడు పట్టవు. నైపుణ్యం వెలికి తీసే చర్యలు ఏమీఉండవు. ఆలోచనలకు, సృజనాత్మకతకు తావులేకుండా మన విద్యాధికారులు ఒక ఏడాదికి సరిపోను కార్యక్రమాలు తయారు చేయడం శోచనీయం. వారు మనుషులతో కాకుండా కాగితాలతోనే మాట్లాడతారనేది వాస్తవం. అసలు మంత్రులైనా, అధికారులైనా క్షేత్రస్థాయిలో వాస్తవాలు అధ్యయనం చేశారా వాటిపై సమగ్రమైన సమీక్ష జరిపారా అనేది ఉపాధ్యాయ లోకం ప్రశ్నించాలి. ముఖ్యంగా కరోనా అనంతరపరిస్థితుల్లో విద్యార్థులను నాలుగు గదులకు పరిమితం చేసి వారిచే పాఠ్యాంశాలు చదివించడం, వారికి వినిపించడం ఉపాధ్యాయులకు గగన కుసుమమైన పరిస్థితి. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు అలవాటు పడటం ఒక సంవత్సరానికి పైగా పాఠశాలలకు దూరం కావడం చదువుకు దూరం కావడం ఇలాంటి సమస్యలు మనం తరగతి గదిలో ఎదుర్కొంటున్నాం. కోవిడ్ తర్వాత విద్యార్థులలో మానసిక శారీరక మార్పులు చోటు చేసుకోవడంతో వారిని నియంత్రించడం సరైన మార్గంలో నడిపించడం ఉపాధ్యాయులకు కష్ట సాధ్యమవుతుందనేది కాదనలేని వాస్తవం. కానీ ఇవన్నీ పట్టని అధికారులుమాత్రం మీరు ఏ విధంగానైనా తాము నిర్దేశించిన ఫలితాలు తేవాల్సిందే అనడం ఉపాధ్యాయ లోకాన్ని మరింత సమస్యల వలయంలోకి నెట్టివేస్తున్నది. వారిచే ఇష్టం లేని అనైతిక చర్యలకు పాల్పడేలా చేస్తున్నది. ఎందుకంటే ప్రమాణాల కంటే ఫలితాలు అధికారులను సంతృప్తి పరుస్తాయి. ప్రశ్నపత్రం సరిగా తయారు చేయించలేని లీకులు లేకుండా పరీక్షలు సక్రమంగా జరుపలేని ప్రభుత్వాలు ఫలితాల విషయంలో మాత్రం ఉపాధ్యాయ లోకాన్ని తప్పుపడుతున్నది. ఇటు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అటు అధికారుల మధ్య ఉపాధ్యాయులు నలిగిపోయి తమ విధులుసక్రమంగా నిర్వహించలేకపోతున్నారనేది కఠినమైన నిజం. మొన్న విజయనగరం జిల్లాలో ఒక ప్రధానోపాధ్యాయుడు ఉదయం పూట విద్యార్థుల ఎదుట తనను తాను శిక్షించుకున్నాడు. విద్యార్థులు సరిగాచదవలేకపోతున్నారని వారు కనీస సామర్థ్యాలు సాధించలేకపోతున్నారని బాధతో ఒక నిస్సహాయ పరిస్థితుల్లో మాత్రమే సదరు ప్రధాన ఉపాధ్యాయుడు ఆ రకమైన చర్యకు పాల్పడ్డాడు. అది ఆ ఒక్కప్రధాన ఉపాధ్యాయుడి స్థితి మాత్రమే కాదు. మొత్తం ఉపాధ్యాయ లోకం మానసిక దైన్యస్థితిని తెలియజేస్తున్నది. దానికి కారణాలు విశ్లేషించాలి. వాటికి పరిష్కారాలు కనుక్కోవాలి. సమస్య లోతుల్లోనికి పోకుండా రోగనిర్ధారణ సరిగా జరగకుండా కేవలం పైపూత మందులు పనిచేయవు. ఉపాధ్యాయులు తరగతి గదులలో అద్భుతాలు సృష్టించగలరు కానీ వారు సంతోషంగా స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితులుండాలి. విద్యార్థి ఒక్క ఉపాధ్యాయుడితో ఉండేది కేవలం 45 నుండి 50 నిమిషాలు మాత్రమే. మొత్తం పాఠశాలలో ఆరు గంటలు ఉంటాడు. ఒక్కొక్క ఉపాధ్యాయుడు విద్యార్థులను ఒక్కొక్క రీతిలో ప్రభావితం చేస్తాడు. సమగ్ర మూర్తిమత్వ రూపకల్పనలో ఎన్నో అంశాలు విద్యార్థిని ప్రభావితం చేస్తుంటాయి. ఇవికాక తల్లిదండ్రుల ఇష్టాయిష్టాలు, ఆకాంక్షలు,తోటి విద్యార్థుల ఆలోచనలు కూడా ఇందులోభాగమే. అధికారులు రకరకాల పేర్లతోవిద్యార్థుల సామర్థ్యాల మదింపు చేస్తూ ఉపాధ్యాయులను విద్యార్థులను గందరగోళంలో పడవేస్తున్నారు. స్వీయ శిక్షలు క్రమశిక్షణరాహిత్యాన్ని మార్చలేవు. కేవలం సానుభూ తిని మాత్రమే పెంచుతాయి.చాలీచాలని జీతంతో, డిమాండ్ చేసినా తమ హక్కు అయిన డిఏలు రాక, తమ సొంత పిల్లల చదువులు పట్టించుకోలేక తమ ఆరోగ్యాలు పణంగా పెట్టి నిస్వార్థంగా సేవచేసే ఉపాధ్యాయులకు ఇటు ప్రభు త్వంలోనూ సమాజంలోనూ గుర్తింపు గౌరవం లోపిస్తున్న సందర్భం ఇది. పిఆర్సి గొంతెమ్మ కోరిక అయినది. డిఏలు అడగొద్దంటున్నారు. విద్యకు నిధులు కేటాయింపులు అరకొరగానే ఉంటున్నాయి. ఏనాడో చెప్పిన ఆరు శాతానికి ఆరు దశాబ్దాలు దాటినా దిక్కులేదు. నిత్యం అసంతృప్తితో పని చేస్తే ఆ పనిలో ఎవరూ పరిపూర్ణత సాధించలేరు. •

2-4Pg5.qxd:2-4Pg5.qxd 1/1/02 5:56 AM Page 1



# నెలాఖరుకల్లా బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎన్నిక!

## పది నెలలుగా పెండింగ్‌లోనే..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** భారతీయ జనతాపార్టీకి సుదీర్ఘకాలంగాపెండింగ్‌లో ఉన్న జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ఈ నెలాఖరుకు పూర్తి అవుతుందని అంచనా. గడచిన పదినెలలుగా పెండింగ్‌లో ఉన్న ఈ బిజెపిదేశాధ్యక్షుడి ఎన్నికకు కసరత్తులు ముమ్మరంచేస్తున్నారు. పార్లమెంటు సమావేశాలు ముగిసిన వెంటనే బిజెపి ఇక సంస్థాగత కార్యక్రమాలపై ఫోకస్ పెంచుతోంది. ఎన్నికలు ఇప్పటికే ట్రాక్‌లోకి వచ్చాయి. గత నెల 15వ తేదీనాటికే జరగాల్సి ఉన్నప్పటికీ పార్లమెంటు సమావేశాలకారణంగా వాయిదాపడింది. మొత్తం 13 రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించారు. మిగిలిన 13 రాష్ట్రాల సంస్థాగత అధ్యక్షుల ఎన్నిక పూర్తి అయిన వెంటనే జాతీయ అధ్యక్షుడి ఎన్నిక మొదలవుతుంది. వచ్చే వారంరోజుల్లోనే మిగిలి ఉనన కీలక రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లలో రాష్ట్ర చీఫ్‌లను ప్రకటిస్తారు. మొత్తం 19 రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించిన తర్వాత పార్టీపరంగా జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం అవుతుంది. బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు 50 శాతం రాష్ట్రాల సంస్థాగత ఎన్నికలు పూర్తి చేసుకుని రాష్ట్రాల చీఫ్‌లను ప్రకటించి ఉండాలి. అంతకుముందే బూత్, మండల్, జిల్లాస్థాయిలో ఎన్నికలు పూర్తి చేసి ఉండాలి. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు కేంద్ర ఆరోగ్యమంత్రి జెపినడ్డా బిజెపి జాతీయ అధ్యక్షుడుగా 2019లో బాధ్యతలు చేపట్టారు. 2020లో ఆయన బిజెపి జాతీయ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుత హోంమంత్రి అమిత్‌షానుంచి ఆయన పాలనపగ్గాలుచేపట్టారు. ఆ తర్వాత ఆయన పదవీకాలం 2024 జూన్‌వరకూ పొడిగించారు. ఆకాలంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నందున సంస్థాగత ప్రక్రియను వాయిదావేసారు. ఇక కేంద్రకేబినెట్‌లోకి ఆయన్ను చేర్చుకోవడంతో ఇపుడు జోడుపదవులకు బ్రేక్‌చెపుతూ అర్హుడైన జాతీయ నాయకుడికోసం అన్వేషణ సాగుతోంది. ఈప్రక్రియలో బిజెపి కులాల సమీకరణ చూడాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఇటీవలి కాలంలో పెరిగిపోయిన ఉత్తర దక్షిణ వివాదాలను కూడా సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలి. అలాగే పునర్విభజన, భాషా వివాదాలను కూడా పరిగణనలోనికి తీసుకోవాల్సి ఉంటుంది. ఉత్తరప్రదేశ్‌లో పార్టీబేస్‌ను మరింత శక్తివంతంచేసుకునేందుకు ఇప్పటికే బిజెపి ఒత్తిడి ఎదుర్కొంటున్నది. లోక్‌సభ ఎన్నికల్లో కొంతమేర పార్టీకి విఘాతం కలిగిన సంగతి తెలిసిందే. యుపిలో సీట్లు మెజార్టీ సాధిస్తే లోక్‌సభలో సింగిల్ హ్యాండెడ్‌గా నడుస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అన్నివర్గాలకు ఆమోదయోగ్యుడయిన వ్యక్తి పార్టీ అధ్యక్షుడిగా రావాలి. బిజెపి సైద్ధాంతిక గురువు రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ ప్రభావంతోపాటు సంస్థాగత విలువలను పరిరక్షించుకుంటూ ముందుకుపోయే నాయకుడి అన్వేషణకు బిజెపి ఇప్పటినుంచే మొదలు పెట్టింది.

# ఒకరి అరెస్టు తప్పదు

**ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు**




**వాషింగ్టన్, ఏప్రిల్ 1:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏర్పాటు చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డిఒజిఇ) శాఖ సారథిగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సోషల్ సెక్యూరిటీ నిధుల దుర్వినియోగంపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. సోషల్ సెక్యూరిటీ డేటాబేస్ నుంచి 4 లక్షల నంబర్లు దొంగలించిన వ్యక్తి రేపు అరెస్టు అవుతారని పేర్కొన్నారు. మస్క్ మాట్లాడిన ఒక వాయిస్ నోట్‌ను డోజ్ డిజైనర్స్ ఎక్స్‌లో పోస్టు చేసింది. ఆడియో ప్రకారం 'రేపు ఒకరిని అరెస్టు చేయ బోతున్నారు. అతడు సోషల్ సెక్యూరిటీ డేటా బేస్ నుంచి 4 లక్షల సోషల్ సెక్యూరిటీ నంబర్లను, వ్యక్తగత సమాచారాన్ని దొంగలించి, విక్రయించాడు. ఇది వలసదారులను అక్రమ ఓటర్లుగా మార్చే వేదికగా మారింది' అని మస్క్ పేర్కొన్నారు. అమెరికా పౌరులు ఆని ప్రజలకు వీటిని అందించి తమకు ఇష్టమైన వ్యక్తులకు ఓటు వేసేలా ప్రేరేపిస్తున్నారని మస్క్ ఆరోపించారు. ఈ సందర్భంగా మస్క్ డెమోక్రాట్లపైనా పలు విమర్శలు చేశారు. అక్రమ వలసదారులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించేందుకు డెమోక్రాట్లు ప్రభుత్వంలోని ప్రతిదాన్ని వినియోగించార న్నారు. జాతీయ విపత్తులు నుంచి దేశంలోని పౌరులను రక్షించేందుకు ఫెమాకు అందించే నిధులను సైతం దారి మళ్లించారని ఆరోపించారు. వాటిని న్యూయార్క్‌లోని లగ్జరీ హోటల్స్‌లో అక్రమ వలసదారులను ఉంచేందుకు వినియోగించారన్నారు. గతంలోనూ ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ మస్క్ ఇదే వ్యాఖ్యలు చేశారు. ఇక ఈ అంశంపై దర్యాప్తు సంస్థలు ఎలాంటి ప్రకటన చేయలేదు.

ఇటీవల కాంగ్రెస్‌లో ప్రసంగించే సమయంలో సోషల్ సెక్యూరిటీ నిధుల దుర్వినియోగంపై ట్రంప్ పలు వ్యాఖ్యలు చేశారు. భారీ స్థాయిలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలిందన్నారు. సోషల్ సెక్యూరిటీ మాజీ కమిషనర్ ఆస్ట్రూ దీనిపై స్పందించారు. ట్రంప్ యంత్రాంగానికి సోషల్ సెక్యూరిటీపై సరైన అవగాహన లేదని విమర్శించారు. దీనికి ఉపయోగించే పాత, ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌పై డోజ్ బృందానికి నైపుణ్యం లేదన్నారు.

# భూకంప మృతులు 2719 పైనే..!

## మరో 441 మంది ఆచూకీ గల్లంతు

## తీవ్రగాయాలతో చికిత్సపొందుతున్న 4521 మంది క్షతగాత్రులు




**నాయ్‌పైథా(మైన్మార్), ఏప్రిల్ 1:** మైన్మార్‌లో సంభవించినభూకంపాలలో మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. గతవారంలో వచ్చిన ఈ భూకంప ధాటికి 2719 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సూనిక ప్రభుత్వం ప్రకటించింది. వీరిలో ఐదేళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని తెలిపాయి. 4521 మంది గాయపడగా 441 మంది ఆచూకీ ఇప్పటికీ లభించాల్సి ఉంది. సైనికపాలన అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మైన్మార్‌ప్రజలపై గత వారం సంభవించిన భూకంపం తీవ్రప్రభావమే చూపించింది. ప్రాణ, ఆస్థినష్టం భారీస్థాయిలో ఉంది. సహాయక బృందాలు చేరుకోలేని ప్రాంతాలు ఇప్పటికీ అనేకం ఉన్నాయి. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు వారి కుటుంబీకులు యత్నిస్తున్నారు. ప్రీస్కూలు కూలిపోవడంతో 50 మందిచిన్నారులు, ఇద్దరు టీచర్లు చనిపోయినట్లు ఐక్యరాజ్యసమితి సిబ్బంది వెల్లడించారు. కొన్ని భూకంప తాకిడిప్రాంతాలకు తరలివెళ్లేందుకు ఆయా చోట్లప్రభుత్వ తిరుగు బాటు దళాలమధ్య జరుగుతున్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ పరిణామాలమధ్య మృతులసంఖ్య ఎంతకు చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం నీరు, షెల్టర్ తక్షణమే అందించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇదిలా ఉంటే బ్యాంకాక్‌లో కూలిన భారీ భవనం శిథిలాల్లో అనేక భవనాలు నేలమట్టం అయ్యాయి. బ్యాంకాక్‌నిర్మాణంలో ఉన్న 30 అంతస్తుల భవంతి పేకమేడలా కూలిపోయింది. మొత్తం 74 మంది శిథిలాలకింద ఉన్నారని చెపుతున్నా ఆ శిథిలాలకింద 300నుంచి 400కు పైగా ఉంటుందని అధికారులే అంచనాలు వేస్తున్నారు. శిథిలాలకింద చిక్కుకున్నవారిలో 60 మంది మైన్మార్ వాసులున్నారు. మిగిలిన వారంతా కూలిపనులకోసం విదేశాలనుంచి తీసు కువచ్చిన కార్మికులేనని చెపుతున్నారు. 2020లో ఈభవన నిర్మాణంప్రారంభించారు. చైనాకు చెందిన ఒకసంస్థకు భాగస్వామ్యం ఉంది. ఈ భవంతి కూలినతర్వాత నలరగురు చైనీయులు శిథిలాలు ఉన్న ప్రాంతం వద్దకు అక్రమంగా వెళ్లి కొన్ని పత్రాలు తీసుకునేందుకు యత్నించారని తేలింది. ఇతర భవనాలు సురక్షితంగానే ఉన్నా ఈ భవనం కూలిపోవడం అనుమానాలకు తావిస్తోంది నాసిరకం ఉక్కు, ఇతర నిర్మాణ సామగ్రి వాడినట్లు గుర్తిం చామన్నారు.

# నేను ఒక యోగిని.. పాలిటిక్స్ నాకు ఫుల్‌టైమ్ జాబ్‌కాదు

**యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్**



**లక్నో, ఏప్రిల్ 1:** ప్రధాని నరేంద్ర మోడీ వారసత్వం గురించి మహారాష్ట్ర అధికారి, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన రాజకీయ జీవితంపై యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని . పార్టీ నన్ను యుపి ప్రజల కోసం నియమించింది. అందుకే రాష్ట్రాభివృద్ధి కోసం పని చేస్తున్నారు. ఇక పాలిటిక్స్ నాకు ఫుల్‌టైమ్ జాబ్ కాదు. వాస్తవానికి 'నేను ఒక యోగిని' అని ఆయన పేర్కొన్నారు. ప్రతి పనికి ఒక కాలపరిమితి ఉంటుందని అదేవిధంగా తన రాజకీయ జీవితానికి కూడా పరిమితి ఉంటుందని అన్నారు. జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బిజెపి హైకమాండ్‌తో తనకు విభేదాలు ఉన్నాయని వస్తున్న వార్తలను యోగి ఖండించారు. తనకు పార్టీ ఇచ్చిన అవకాశం వల్లే ఇక్కడ కూర్చున్నానని, పార్టీ పెద్దలతో విభేదాలు ఉంటే ముఖ్యమంత్రి స్థానంలో కొనసాగేవాడిని కాదని అన్నారు. ఎవరో ఒకరు తప్పుడు ప్రచారాలు చేస్తూనే ఉంటారని వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. నాగ్‌పుర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని ప్రధాని నరేంద్రమోడీ సందర్శించడంపై శివసేన నేత సంజయ్‌రౌత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

గత పదేళ్లలో ఎన్నడూ ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనుక ముఖ్యమైన కారణం ఉండవచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశ రాజకీయ నాయకత్వంలో ఆరెస్సెస్ మార్పు కోరుకుంటోందని, మోడీ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని అన్నారు. ఆయన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కొట్టిపడేశారు. ఈ నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## పార్కు చేసిన ట్యాంకర్ నుంచి విషవాయువు లీక్

# ముగ్గురు మృతి, 50 మందికి తీవ్ర అస్వస్థత



**జైపూర్,ఏప్రిల్ 1:** రాష్ట్రంలోని బేవార్‌జిల్లాలో ఉన్న రసాయన కర్మాగారంలో పార్కుచేసిన ట్యాంకర్‌నుంచి ప్రమాదకర విషవాయువు విడుదల కావడంతో ముగ్గురు చనిపోయారు. 50 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఫ్యాక్టరీ యజమానితోపాటు మరో ఇద్దరు కూడా చనిపోయినట్లు తేలింది. జిల్లాకలెక్టర్ మహేంద్ర ఖడ్‌గావత్ మాట్లాడుతూ నైట్రిక్‌యాసిడ్ లీకు వల్ల ఈప్రమాదం జరిగిందని, నివాసిత ప్రాంతం అయిన బైద్య ప్రాంతంలో అక్రమంగా నిల్వచేసి ఉంచారని, ఈప్రమాదంలో 53 మందికిపైగా గాయపడినట్లు గుర్తించామని చెప్పారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని ఎస్పీ శ్యాంసింగ్ చెప్పారు. అనేకమంది ఈప్రాంతం పరిసరాల్లో ఉన్నవారు కూడా అస్వస్థతకు లోనుకాగా వారందరినీ వివిధ ఆసుపత్రుల్లో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ఫ్యాక్టరీ యజమాని సునీల్ సింఘాల్(47) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. స్థానికులు దయారామ్, నరేంద్ర సోలంకి అనే ఇద్దరు మంగళవారం చనిపోయారు. ఈప్రాంతంలో అనేకమందికి ఈ విషవాయుప్రభావం సోకడంతో వారిని కూడా ఆసుపత్రులకు తరలించారు. అందరికీ శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు, వాంతులు రావడంతో అందరినీ ఆసుపత్రులకు తరలించామన్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో వీరిని అజ్మేర్‌లోని జెఎల్‌ఎన్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఫ్యాక్టరీ పరిసరప్రాంతాలుమొత్తం ఖాళీ చేయించినట్లు కలెక్టర్ చెప్పారు. అంతేకాకుండా నగరపరిషత్, రెవెన్యూ,పోలీస్‌శాఖలతో కమిటీలుఏర్పాటుచేసి అనుమతుల్లేకుండా కొనసాగిస్తున్న ఫ్యాక్టరీలను సర్వే చేయాలని ఆదేశించారు.

# సౌదీకి ట్రంప్ తొలి విదేశ పర్యటన..

**వాషింగ్టన్, ఏప్రిల్ 1:** అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా పాలనపగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ తొలి విదేశీపర్యటనకు రెడీ అవుతున్నారు. వచ్చే నెలలో అరబ్‌దేశాల్లో పర్యటించనున్నట్లు ఆయన స్వయంగా ప్రకటించారు. వైట్‌హౌస్ మీడియా మీట్‌లో ఆయనే ఈ సమాచారం తెలిపారు. తాను ఖతార్, యుఎఇ, సౌదీ అరేబియా దేశాల్లో పర్యటిస్తానని ట్రంప్ తెలిపారు. అయితే పర్యటన పూర్తి షెడ్యూల్, అజెండా వంటి వివరాలపై అధ్యక్షుడు స్పష్టత నివ్వలేదు. అమెరికా కంపెనీల్లో సౌదీ ఒక ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతున్న అంశాన్ని ట్రంప్ గుర్తుచేసారు. ఆ కంపెనీలు సౌదీతోపాటు మధ్యప్రాచ్యంలోని ఇతర దేశాలకు కావాల్సిన పరికరాలు తయారు చేస్తాయన్నారు. మధ్యప్రాచ్యదేశాలతో కూడా తనకు మంచి సంబంధాలున్నాయన్నారు. 2017లో ట్రంప్ అధ్యక్ష హోదాలో తొలిసారి సౌదీలో పర్యటించారు. ఆ సమయంలో రియాద్‌తో ఆయన సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకున్నారు. అవి కొనసాగించాలనే లక్ష్యంతోనే తొలిపర్యటనకు అక్కడికే వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే ఇజ్రాయెల్ దాడులతో ధ్వంసమైన గాజాను స్వాధీనంచేసుకుని అమెరికా పునర్నిర్మిస్తుందని ట్రంప్ ప్రకటించారు. అంతకంటే ముందు గాజాలో యుద్ధం కారణంగా నిరాశ్రయులైన పాలస్తీనీలకు అరబ్‌దేశాలు ఆశ్రయం కల్పించాలని ప్రతిపాదిస్తే ఆదేశాలు ఖండించాయి. తమ ప్రతిపాదనలు నిరాకరిస్తే అమెరికా నుంచి అందే సాయం నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే ఈజిప్టు రూపొందించిన గాజా అభివృద్ధిప్రణాళికవైపు గల్ఫ్ దేశాలు మొగ్గుచూపాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ అరబ్‌దేశాల పర్యటనకు వెళతానని ప్రకటించడం గమనార్హం.

# గడువుకు ముందే.. భారత్ వేసే సుంకాలు తగ్గొచ్చు

**యుఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ స్పందన**



**వాషింగ్టన్, ఏప్రిల్ 1:**భారత్ సహా కీలక భాగ స్వామ్యదేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సుంకాలపై రేపు (బుధవారం) తుది నిర్ణయం వెలువడనుంది. ఈ తరుణంలో మన దేశాన్ని ఉద్దేశించి ట్రంప్ స్పందించారు. లిబరేషన్ డే డెడ్‌లైన్‌కు ముందే భారత్ నుంచి భారీగా టారిఫ్ కోతలు ఉంటాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. అమెరికా ఉత్పత్తులపై సుంకాలను గణనీయంగా తగ్గించాలని నిర్ణయానికి వచ్చిందని పేర్కొన్నారు. 'అమెరికాతో అన్యాయంగా ప్రవర్తించిన చాలా దేశాలు తమ సుంకాలను తగ్గించుకుంటాయి.ఇయు ఇప్పటికే 2.5 శాతం మేర తగ్గించుకుంది. భారత్ కూడా గణనీయంగా సుంకాలను తగ్గించుకుంటుందని ఇటీవల విన్నాను' అని అధ్యక్షుడు తాజాగా మాట్లాడారు. పరస్పర సుంకాల తగ్గింపు అమలులోకి తీసుకురావాలనుకుంటున్న రోజునే ఆయన లిబరేషన్ డేగా అభివర్ణిస్తున్నారు. ఈనెల 3నుంచి వాహ నాలు, వాటి విడిభాగాలపై 25శాతం సుంకాలు అమలు కానున్నాయి. ఇంతకుముందు ఇదే అంశంపై వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ మాట్లాడారు.అమెరికా ఉత్పత్తులపై భారత్ 100శాతం సుంకాలు వసూలు చేస్తోం దని అన్నారు. ఇతర దేశాలు విధించే అధిక సుంకాల వల్ల అమెరికా ఉత్పత్తులను ఎగుమతి చేయడం అసాధ్యంగా మారుతోందని అన్నారు. అందుకే వాటిపై ప్రతీకార సుంకాలకు ఇదే సరైన సమయమని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం భారత్‌కు అమెరికా చేసే ఎగుమతులకు సగటున 7.7 శాతం టారిఫ్ ఉండగా అమెరికాకు భారత ఎగుమతులపై కేవలం 2.8శాతమే ఉంది. అంటే వ్యత్యాసం 4.9శాతం. ఒకవేళ భారత్ నుంచి ఎగుమతయ్యే అన్నిఉత్పత్తులపై ఏకరీతిలో అమెరికా టారిఫ్‌లు విధిస్తే అదనంగా ఈ 4.9 శాతం మేర పెరగొచ్చు. ఒకవేళ వ్యవసాయ, పారిశ్రామికరంగాల ఉత్పత్తులకు వేరుగా టారిఫ్‌లు విధించాలని నిర్ణయిస్తే భారత్ నుంచి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులకు 32.4శాతం, పారిశ్రామిక ఉత్పత్తులకు 3.3శాతం మేర టారిఫ్‌లు పెరిగే అవకాశం ఉంటుంది.

# ధోలాఘాట్‌లో సిలిండర్ పేలి ఏడుగురు మృతి



**కోల్‌కతా, ఏప్రిల్ 1:** రాష్ట్రంలోని దక్షిణ 24 పరగణాల జిల్లాలోని పథర్‌ప్రతిమా ప్రాంతంలో ఒక ఇంట్లో గ్యాస్ సిలిండర్‌పేలి ఏడుగురు మరణించారు. వీరిలో నలుగురు చిన్నారులు, ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. పథర్‌ప్రతిమ బ్లాక్‌లోని ధోలాఘాట్‌గ్రామంలో రాత్రి తొమ్మిది గంటలప్రాంతంలో ఈసంఘటన జరిగిందని సుందర్బన్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కోటేశ్వరరావు తెలిపారు. మృతదేహాలన్నింటినీ స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకు పంపించారని, తీవ్రంగా గాయపడిన ఒక మహిళను మాత్రం ఆసుపత్రిలో చేర్పించామని అన్నారు. ఇంట్లో రెండు గ్యాస్‌సిలిండర్లు ఉన్నాయని, ఇదే ఇంట్లో బాణాసంచాను కూడా దాచిపెట్టడంతో ఈ మంటలు మరింత వ్యాపించాయని రావ్ వెల్లడించారు. ముందు బాణాసంచా పేలి ప్రమాదం జరిగిందని భావించారు. కానీ గ్యాస్ సిలిండర్ అని తర్వాత నిర్ధారణ అయింది. ఇదే మరో సంఘటనలో వారణాసి కంటోన్మెంట్ రైల్వేస్టేషన్ సమీపంలో ఒకసిలిండర్ పేలి అనేక షాపులు ధ్వంసమయ్యాయని పోలీసులు తెలిపారు. సిగ్రా పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ సంజయ్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ రైల్వేస్టేషన్ 59వ పిల్లర్ వద్ద ఈ పేలుడు సంభవించిందని సమాచారం తెలిసిన వెంటనేఫైర్‌మెన్, పోలీసులు స్పాట్‌కు చేరుకుని మంటలను అదుపుచేసారని అన్నారు. కొన్ని షాపులు దెబ్బతిన్నాయని అయితే ఎలాంటి మరణాలు సంభవించలేదని పోలీసులు తెలిపారు.

# మాకు వేరే అవకాశం లేదు.. అణ్వాయుధాల వైపే: ఇరాన్



**టెహరాన్, ఏప్రిల్ 1:** అణ్వాయుధాల ఒప్పందం విషయంలో అమెరికా, ఇరాన్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అగ్రరాజ్యం తమపై దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్ సుప్రీం లీడర్ అయుత్లా అలీ ఖమేనీ హెచ్చరించిన విషయం విదితమే. తాజాగా ఈ విషయమై ఖమేనీ సలహాదారుడు అలీ లారిజానీ కీలక వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే తాము అణ్వాయుధాల వైపు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. 'మేం అణ్వాయుధాల వైపు వెళ్లాలనుకోవడం లేదు. మీరు ఇరాన్ విషయంలో ఏదైనా తప్పు చేస్తే దేశాన్ని రక్షించుకోవాల్సిన అత్యవసర పరిస్థితుల్లో వాటిని వినియోగించడంపై దృష్టి పెట్టాల్సి వస్తుంది' అని ఆయన హెచ్చరించారు. ఇంతకుమించి తమకు వేరు అవకాశం లేదన్నారు.

ఇరాన్ చుట్టూ ఉన్న ప్రాంతంలో అమెరికన్లకు కనీసం 10 స్థావరాలు 50,000 మంది సైనికులు ఉన్నారని ఇరాన్ ఇస్లామికన రివల్యూషనరీ గార్డ్ సీనియర్ కమాండర్ జనరల్ అమిరాలి హాజీజాదే పేర్కొన్నారు. అద్దాలమేడలో కూర్చున్న అధికారులు తమపై రాళ్లు విసిరితే అవి తిరిగి మేడలనే కూల్చేసే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి తమపై విమర్శలు చేసే ముందు అగ్రరాజ్యం మరోసారి ఆలోచించుకోవాలని హితవు పలికారు.

ఇరాన్-అమెరికా మధ్య గత కొన్ని రోజులుగా పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. హూతీ తిరుగుబాటుదారులకు అండగా నిలుస్తున్న టెహ్రాన్‌కు అగ్రరాజ్యం గట్టిగానే హెచ్చరికలు చేసింది.

దీనికి ఇరాన్ స్పందిస్తూ తన కొత్త భూగర్భ క్షిపణి నగరానికి సంబంధించిన విడియోను విడుదల చేసింది. ఇందులో ఖైబర్ షేకాన్స్, ఘద్రహస్, సెజ్జిల్స్, హాజ్ ఖాసీమ్స్, పవేహ్ ల్యాండ్ అటాక్ క్షిపణులు ఉన్నాయి. మరోవైపు, ఈ ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోసేలా అణుఒప్పందం విషయంలో అగ్రరాజ్యం ప్రత్యక్ష చర్చల ఆహ్వానాన్ని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ తిరస్కరించారు. పరోక్ష చర్చలకు మాత్రం దారులు తెరిచే ఉన్నాయని అన్నారు.

ఈ పరిణామాలతో అణు ఒప్పందం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్వరాన్ని పెంచారు.

ఒప్పందాన్ని కుదుర్చుకోని పక్షంలో ఇరాన్‌పై బాంబు దాడులకూ వెనకా డబోమని స్పష్టం చేశారు. ఆయన వ్యాఖ్యలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ అగ్రరాజ్యం దాడులకు తెగబడితే ఎదురుదాడులు తప్పవని బెదిరింపులకు పాల్పడ్డారు.

# లైంగిక హింసకేసులో వివాదాస్పద పాస్టర్‌కు జీవితఖైదు

**అమృత్‌సర్, ఏప్రిల్ 1:** అత్యాచారం కేసులో సెల్ఫ్ స్టైల్డ్ క్రిస్టియన్ పాస్టర్ బాజిందర్ సింగ్‌కు పంజాబ్‌కోర్టు శిక్ష ఖరారుచేసింది. ఆయనకు జీవితఖైదు శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పింది. యేసు యేసు ప్రొఫెట్‌గా సింగ్ పాపులార్ అయ్యారు. బాజిందర్‌సింగ్ తనపై అత్యాచారానికి పాల్పడినట్లు 2018లో పంజాబ్‌లోని జిరాక్‌పూర్‌కు చెందిన ఒక మహిళ ఆరోపించింది. విదేశాలకు తీసుకెళతానని మాయ మాటలు చెప్పి బాజిందర్ తనను శారీరకంగా వాడుకున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు ఆయనపై కేసు నమోదుచేసి అదుపులోకి తీసుకున్నారు. ఆయనతోపాటు మొత్తం ఏడుగురిపై ఈ కేసులో అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసు విచారణ జరిపిన ట్రయల్ కోర్టు బాజిందర్‌సింగ్‌ను నాలుగు రోజుల క్రితమే దోషిగా తేల్చింది. కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న మిగిలిన ఆరుగురిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈక్రమంలో ఈరోజు ఆతడికి శిక్షఖరారుచేసింది. బాజిందర్‌సింగ్‌కు జీవితఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది. అయితే బాజిందర్‌సింగ్ తరచూ వివాదాల్లో ముందుంటాడు. ఆయన తన కార్యాలయంలో ఒక మహిళపైనా మరో వ్యక్తిపైనా దాడికి పాల్పడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వారిని చెంపలపై కొట్టడం, చేతికి ఏది దొరికితే అది విసరడం వంటి దృశ్యాలు విడియోలో ఉన్నాయి. 2022లో ఓ మహిళ తనను లైంగికంగా వేధించాడని సింగ్‌పై ఆరోపణలుచేసింది. అలాగే అనారోగ్యంతో ఉన్న ఒక మహిళను బాగుచేస్తానని చెప్పి ఆమె కుంటుంబనుంచి భారీగా డబ్బులు వసూలు చేసాడు. అయితే ఆమె మరణించింది.



# 13యేళ్ల తర్వాత బంగ్లాకు పాక్ విదేశాంగమంత్రి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** పాకిస్థాన్‌ప్రధానమంత్రి షెహబాజ్‌షరీఫ్ బంగ్లాదేశ్ కేర్‌టేకర్ చీఫ్ మహ్మద్‌యూనస్‌తో ఫోన్‌లోసంభాషించిన తర్వాత ఆదేశ విదేశాంగమంత్రి ఇషాక్‌దర్ సుమారు 13 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్ పర్యటనకు వస్తున్నట్లు ఖరారుచేసారు. ఇరువురు అగ్రనేతలు ఈద్ ఉల్‌ఫితర్ శుభాకాంక్షలు చెప్పుకున్న తర్వాత రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధం మరింతశక్తివంతం కావాలని ఆకాక్షించారు. పాకిస్థాన్‌కు రావాలని షరీఫ్ యూనస్‌ను ఆహ్వానించారు. అంతేకాకుండా బంగ్లాదేశీ సాంస్కృతిక బృందాన్ని కూడా ఆహ్వానించారు. ప్రముఖ గాయని రూనా లైలా కచేరి పాకిస్థాన్‌లో ఏర్పాటుచేయాలని ఆయన కోరారు. ఇక డిప్యూటిప్రధానమంత్రి విదేశాంగమంత్రి అయిన ఇషాక్‌ధర్ కూడా బంగ్లాదేశ్ పర్యటనకు వస్తున్నారు. ఈనెల 22 నుంచి 24తేదీల్లో ఆయన పర్యటిస్తారు. యూనస్‌తోభేటీ అయి వివిధ అంశాలపై చర్చలు జరుపుతారు. బంగ్లాదేశ్ విదేశాంగ సలహాదారు తౌహీద్ హోస్సేన్ ఇతర కేబినెట్ సభ్యులతో చర్చలు జరుపుతారు. కొన్ని ఎంఒయులు కూడా చేసుకుంటారని అంచనా. వాణిజ్యం, ఇతర ఒప్పందాలు, ప్రజలమధ్య నేరుగా సంబంధాలు వంటి వాటిపై ఒప్పందాలు జరుగుతాయని అంచనా. పాక్‌కుచ ఎందిన విదేశాంగమంత్రి హినా రబ్బాని ఖర్ ఒక్కరే బంగ్లాదేశ్‌ను చివరిసారిగా పర్యటించిన పాక్ విదేశాంగ మంత్రిగా నిలిచారు. అమె 2012లో బంగ్లాలో పర్యటించారు. సముద్రమార్గంలో నేరుగా కెనెక్టివిటీ పెంచుకన్న తర్వాత మొదటి కార్గోనౌక బంగ్లా సముద్రజలాల్లోకి వచ్చిన తర్వాతనుంచి పాక్ బంగ్లాదేశ్ రెండూ కూడా వాణిజ్యబంధం పెంచుకోవాలని భావిస్తున్నాయి. బంగ్లాలో రెండో అత్యున్నత ఆర్మీ అధికారి ప్రిన్సిపల్ స్టాఫ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ జనరల్ ఎస్‌ఎం కమరుల్ హస్సన్ కూడా ఇటీవలే పాకిస్థాన్‌లో పలుసార్లు పర్యటించారు.



2-4Pg6exHMNWJQE.qxd:2-4Pg6exHMNWJQE.qxd 1/1/02 7:21 AM Page 1



# ఎస్సీ, ఎస్టీ, బిసి, ఆదివాసీల ఇంటి నిర్మాణాలకు అదనంగా రూ. 3,220 కోట్ల సాయం

**విజయవాడ,ఏప్రిల్ 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఆదివాసీ గిరిజనులు ఇంటి నిర్మాణాల్లో పడుతున్న కష్టాలు మరియు ఆర్థిక ఇబ్బందులను గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి. రాజబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న 5.99 లక్షల ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు పూర్తి చేసుకునేందుకు రూ. 3,220 కోట్ల అదనపు ఆర్థిక సాయాన్ని మంజూరు చేసారని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 1.0 పథకం క్రింద ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ బి.ఎల్. సి., ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్, ప్రధాన మంత్రి జన్ మన్ స్కీం ల క్రింద 20162024 మధ్య కాలంలో 7.32 లక్షల మంది ఇళ్ళు పూర్తిచేయవలసి ఉంది. పురోగతిలో ఉన్న ఆ ఇళ్ళను పూర్తి చేయించి, పేదవారి పక్కా ఇంటి కలను నిజం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ధృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. గత ప్రభుత్వం యూనిట్ విలువను కేవలం రూ. 1.80 లక్షలుగా నిర్ణయించింది. గత 5 సంవత్సరాలలో ఇంటి సామాగ్రి మరియు కూలీల ధరలు విపరీతంగా పెరిగినందున లబ్దిదారులు ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయటానికి అప్పులు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ, రాష్ట్ర స్వంత నిధులతో ఇంటి యూనిట్ విలువకు అదనంగా ప్రతి షెడ్యుల్ కులము వారికి రూ. 50,000/, వెనక బడిన తరగతుల వారికి రూ. 50,000/, షెడ్యూలు తెగల వారికి రూ. 75,000/ చొప్పున మరియు ఆదివాసీ గిరిజనుల (శిజుగిబి) వారికి రూ. 1,00,000/ చొప్పున అదనపు ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. ఈ అదనపు ఆర్థిక సాయం నాలుగు విడతలలో అనగా బేస్మెంట్ స్థాయి, రూఫ్ లెవెల్ స్థాయి, స్లాబు స్థాయి మరియు ఇల్లు పూర్తి స్థాయిలలో లబ్దిదారుల వ్యక్తిగత ఖాతాలకు నేరుగా ఆర్థిక సాయం జమ చేయబడు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సువర్ణ అవకాశాన్ని లబ్దిదారులందరూ వినియోగించుకొని, సత్వరమే ఇంటి నిర్మాణాలను పూర్తిచేసి, మీ పక్కా ఇంటి కలను సాకారం చేసుకోవాలని తెలిపారు.

# బయోఇంధన రంగంలో విప్లవాత్మక మైలురాయి రిలయన్స్ సిబిజి!

## రేపు కనిగిరిలో మంత్రి లోకేష్ చేతుల మీదుగా శ్రీకారం

## 5యేళ్లలో రూ.65వేల కోట్ల పెట్టుబడులు, 2.5లక్షల మందికి ఉపాధి!

**మంగళగిరి(గుంటూరుజిల్లా),ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** భారత్ లో 2035 నాటికి కర్బన ఉద్గారాలను జీరోస్థాయికి తేవడమే లక్ష్యంగా సాంప్రదాయేతర ఇంధన వనరులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతోంది. ఈ లక్ష్యసాధన కోసం విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగవంతంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో రిలయన్స్ సంస్థ రూ.65వేలకోట్లతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ (సిబిజి) ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ఎపి ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా రిలయన్స్ తొలి సిబిజి ప్లాంట్ కు ప్రకాశం జిల్లా కనిగిరిలో 242025 న మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తోపాటు ఇతర మంత్రులు, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పిఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ మెంటర్ పివిఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ బిజినెస్ సిఇఓ హారీంద్ర కె. త్రిపాఠి పాల్గొంటారు. బయో ఇంధన రంగంలో ఇదొక మైలురాయిగా నిలవనుంది. రాబోయే 5ఏళ్లలో రిలయన్స్ ఏర్పాటుచేసే 500 సిబిజి ప్లాంట్లకు అనుబంధంగా ఎనర్జీ ప్లాంటేషన్ ద్వారా 5లక్షల ఎకరాల బంజరుభూమి ఉపయోగంలోకి వస్తుంది. రాష్ట్రంలో 2.5లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అన్నిప్లాంట్లు ఉత్పత్తి ప్రారంభిస్తే ప్రతిఏటా 40లక్షల మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తి అవుతుంది. వ్యవసాయ అవశేషాలు, పారిశ్రామిక వ్యర్థాలు, మున్సిపల్ ఘన వ్యర్థాలు, ఇంధన పంటల ఆధారంగా రిలయన్స్ సంస్థ పాన్ ఇండియా దితీబి ప్లాంట్లను నిరర్థక భూముల్లో ఏర్పాటు చేస్తోంది. రిలయన్స్ సంస్థ దేశవ్యాప్తంగా 4 ఇంటిగ్రేటెడ్ సిబిజి హబ్ లను విభిన్న బంజరుభూముల్లో ఏర్పాటుచేస్తుండగా, అందులో ప్రకాశం జిల్లాలో ఒక హబ్ ఏర్పాటుచేస్తోంది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం, అనంతపూర్, చిత్తూరు, కడప జిల్లాల్లో అధికంగా బంజరుభూములు ఉన్న ప్లాంతాల్లో సిబిజి ప్లాంట్లను ఏర్పాటుచేస్తారు. రాష్ట్రంలోని నిరర్థక భూముల్లో కేవలం 3నుంచి 4శాతం భూమిలో ఎనర్జీ క్రాప్స్ ద్వారా పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేసే లక్ష్యంతో రిలయన్స్ 500 ఇంటిగ్రేటెడ్ సిబిజి ప్లాంట్లను ఏర్పాటుచేస్తోంది. సిబిజి ప్లాంట్, క్యాప్టివ్ ఎనర్జీ ప్లాంటేషన్ కోసం ప్రతిప్లాంటుకు వెయ్యి ఎకరాల బంజరుభూమి అవసరమవుతుంది. ఒక సిబిజి ప్లాంటు నెలకొల్పడానికి రిలయన్స్ బయో ఎనర్జీ సంస్థ రూ.130 కోట్లు ఖర్చు చేస్తుంది. ఇందులో ప్లాంటు ఏర్పాటుకు రూ.105కోట్లు, సమీప బంజరుభూముల పునరుజ్జీవనానికి రూ.25కోట్లు వెచ్చిస్తుంది. ప్రతి సిబిజి ప్లాంటు ఏటా 7,800 మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయోగ్యాస్ తో పాటు 22వేల మెట్రిటన్నుల హైక్వాలిటీ ఫెర్మినేటెడ్ మాన్యూర్ ను ఉత్పత్తిచేస్తుంది.

దీనిద్వారా 3వేల ఎకరాల భూమిని సారవంతంగా మార్చవచ్చు. రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న 5.5లక్షల బంజరుభూముల్లో హైబ్రిడ్ నేపియర్ గ్రాస్, ఇతర ఎనర్జీ పంటలను పెంచడం ద్వారా ఇంటిగ్రేటెడ్ సిబిజి ప్లాంట్లను నెలకొల్పాలని రిలయన్స్ సంస్థ నిర్ణయించింది. సిబిజి ప్లాంట్ల నుంచి ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఫెర్టిలైజర్ ను ఉపయోగించి నిరర్థక భూములను ఉత్పాదక భూములుగా మారుస్తారు. దీనిద్వారా ప్లాంట్లు నెలకొల్పే ప్రాంతాల్లో యువతకు ఉపాధి లభిస్తుంది.

# హెచ్‌సియు భూముల వేలం కుదరదు

## హైకోర్టులో కేసు కొనసాగుతోంది

## ఆ 400 ఎకరాల భూమి అటవీపరిధిలోనిదే..

## కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** హెచ్‌సియు భూములను వేలం వేయడం కుదరదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం కంచ గచ్చిబౌలి భూములపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదన్నారు. అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీంకోర్టు తీర్పు లున్నాయని, కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందన్నారు. వట ఫౌండేషన్ అనే ఎన్‌జిఓ దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఈ విషయం తెలిసి రాష్ట్ర ప్రభుత్వం భూముల చదను పేరుతో కోర్టు ధిక్కరణకు పాల్పడు తుందన్నారు. చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతుం దన్నారు. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గం అన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజాప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్‌రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా? అంటూ ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మ కంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసం హరించుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

# హెచ్‌సియు విద్యార్థులను రెచ్చగొట్టే యత్నం

## 20 యేళ్ల క్రితమే ప్రభుత్వానికి వర్సిటీ మధ్య భూబదలాయింపు

## కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బిఆర్ఎస్‌లవి ఒకే గొంతుక

## బిసి సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ సెంట్రల్ యూనివర్సిటీ స్థలం గుంజుకుంటున్నట్లు ఆరోపణలు చేస్తూ విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తు న్నారని బిసి సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె మహేందర్‌రెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ 7న తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అప్పటివరకు ఉన్న ముళ్ల కంచెలు తొలగించి ఇందిరాపార్క్ ధర్నాచౌక్ ఓపెన్‌చేసి ప్రజాస్వామిక పరిపాలన కొనసాగించామన్నారు. అయితే ఎన్నికైన మొదటి నెల నుండి బిఆర్ఎస్, బిజెపి రెండు కవల పిల్లల లాగా ప్రజాప్రభుత్వానికి పిల్లి శాపనార్థాలు పెడుతూ ప్రభుత్వం కూలిపోతుందని, ప్రభుత్వం సక్సెస్ కావద్దని ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నా రని ఆరోపించారు. ప్రభుత్వం తెలంగాణ సెంట్రల్ యూనివర్సిటీ స్థలం గుంజు కుంటున్నట్టు ఆరోపణలు చేస్తూ విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థి సంఘం నాయకుడిగా విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నానని, 2004లో పంచనామాచేసి 400 ఎకరాలు వర్సిటీకి సంబంధం లేదని గోపనపల్లిలో ఆల్టర్నేటివ్ ల్యాండ్ కింద తీసుకోవడం జరిగిందని 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి యూనివర్సిటీకి మధ్య భూబదలాయింపు జరిగిందని మంత్రి పొన్నం వివరించారు. కంచె, గోపనపల్లి గ్రామా ల పరిసరాల్లో 132 ఎకరాలు ఎన్జీఒలకు కేటా యించారని, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాల్లో అధికారంలో ఉండి కోర్టులో కేసులు నడుస్తుంటే వర్సిటీకి సంబంధించిన అధికారులు కూడా ఈ స్థలం మాది అని కూడా న్యాయపరమైన పోరాటంలో భాగస్వామ్యం తీసుకోలేదని తెలిపారు. 2004 నుండి న్యాయబద్ధమైన పోరాటం ప్రభుత్వం చేస్తున్నదని ఈ 400 ఎకరాలు కోర్టు ద్వారా ప్రభుత్వానికి వచ్చిందని హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి ఈ భూమికి సంబంధం లేదన్నారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బిఆర్ఎస్ పార్టీ ఒకే గొంతుగా తానా తందనా అంటూ విద్యార్థులను రెచ్చగొడుతూ ప్రభుత్వం తప్పు చేస్తుందని అభద్రతా భావంతో మాట్లా డుతున్నారని విమర్శించారు.

## పంట రుణాల మాఫీ, రైతు భరోసాపై గ్రామాల్లో లబ్ధిదారుల జాబితాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** వ్యవసాయ పంట రుణ మాఫీ, రైతు భరోసా పథకాల లబ్దిదారుల జాబితాలను ఇక నుండి గ్రామాల్లో ప్రదర్శించనున్నారు. పంట రుణాల మాఫీ, రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని అమలు చేయడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు ధీటుగా సమాధానం ఇచ్చేందుకు తెలంగాణ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ రెండు పథకాల లబ్ధిదారుల వివరాలతో కూడిన జాబితాను గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేయాలని చేయనుంది. ఇందులో భాగంగా ఒక్కో గ్రామ పంచాయతీకి 6-3 సైజుల్లో మూడు ఫ్లెక్సీల చొప్పున ఏర్పాటు చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఒక్కో ఫ్లెక్సీకి రూ.350 చొప్పున రేటు నిర్ణయించారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య,కలెక్టర్ డా. జి.లక్ష్మీశ,

# మూగజీవాలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

## - ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య,కలెక్టర్ డా. జి.లక్ష్మీశ,

**విజయవాడ,ఏప్రిల్ 1,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామాల్లో మూగజీవాలకు యుద్ధప్రాతిపదికన నీటి తొట్టెల ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వవిప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ లక్ష్మిశ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నిర్మాణం వీటి నిర్మాణం చేపడతామన్నారు. వేసవి ఎండల దృష్ట్యా మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మంగళవారం నందిగామ మండలం, ఐతవరం గ్రామంలో నీటి తొట్టె నిర్మాణానికి ప్రభుత్వవిప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ లక్ష్మిశ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ లక్ష్మిశ వాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 48 నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరిగిందని.. మంగళవారం మరో 143 ఆవాసాల్లో తొట్టెల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. వేసవి తాగునీటి కార్యాచరణలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ముఖ్యమైన పాయింట్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని.. ఇదే విధంగా పశు సంపదకు తాగునీటికి ఇబ్బంది లేకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహకారంతో నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక నీటి తొట్టె నిర్మాణానికి రూ. 33 వేలు మంజూరవుతుందన్నారు. జిల్లాలోని 780 ఆవాసాల్లోనూ నీటి తొట్టెల ఏర్పాటుకు స్థలాలను గుర్తించి, తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. వేసవి నేపథ్యంలో త్వరితగతిన తొట్టెల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీస్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, డ్వామా పీడీ ఎ.రాము, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఎన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు తంగిరాల పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు తంగిరాల సౌమ్యఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య నందిగామ మండలం, ఐతవరం గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు.



# ఉపాధి హామీ ద్వారా పశువులకు 12,500, నీటి తొట్టెల నిర్మాణానికి రూ.56.25 కోట్లు - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఏప్రిల్ 1,.ప్రభాతవార్తప్రతినిధి:** పాధి హామీ ద్వారా పశువుల కోసం నీటి తొట్టెల నిర్మాణం ఈ నెల 15నాటికి పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఆ మేరకు ఆయన పంచాయతీరాజ్.,గ్రామీణాభివృద్ధి అధికారులకు ఆయన వర్చువల్‌గాను.లేఖాపరంగాను ఆదేశాలు జారీ చేసారు.ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.మంగళవారం నుంచి పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా నీటి తొట్టెల నిర్మాణం చేపట్టారు,.పల్లెల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలతోపాటు రైతాంగానికి భరోసా ఇచ్చే విధంగా ఉపాధి హామీ నిధులను వినియోగిస్తున్నారు. గోకులాల నిర్మాణం, పంట నీటి కుంటల తవ్వకాన్ని ఉపాధి హామీ పథకంలో భాగం చేసిన విధంగానే ఇప్పుడు పాడి రైతుల కోసం మరో కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టింది. వేసవిలో పశువులు నీటి కోసం ఇబ్బందిపడకుండా ఉండేందుకు గ్రామాల్లో నీటి తొట్టెలు నిర్మిస్తున్నారు. గ్రామాల్లో పశు సంపదకి తాగు నీటి సమస్య ఎదురు కారాదని పవన్ హెచ్చరించారు.12,500 నీటి తొట్టెలు నిర్మిస్తున్నారు. ఇందుకోసం ఉపాధి హామీ నుంచి రూ.56.25 కోట్లు నిధులు వెచ్చిస్తున్నారు. ఈ నీటి తొట్టెల నిర్మాణం ఈ నెల 15వ తేదీనాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వేసవిలోనే ఈ తొట్టెలు సంపూర్ణంగా వినియోగంలోకి రావాలని స్పష్టం చేశారు.25 లక్షల పశువులు, మూగ జీవాలకు నీరు పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు పశువులకు ఉద్దేశించిన నీటి తొట్టెల నిర్మాణానికి భూమి పూజలు చేశారు. ఒక్కో నీటి తొట్టెకు రూ.45 వేలు వెచ్చిస్తారు. ఈ నీటి తొట్టెలు ద్వారా రోజుకి 25 లక్షల పశువులు, మూగ జీవాలు నీరు తాగే అవకాశం లభిస్తుంది.ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు ఇవి. పశువుల నీటి నిల్వ తొట్టెలపై సంక్షిప్త సమాచారం రాష్ట్రంలో వ్యవసాయ ఆదాయంతోపాటు పాడి పరిశ్రమ ముఖ్యమైన ఆదాయ వనరులలో ఒకటి. కానీ రైతులు తమ పశువులు/మేక/గొర్రెలకు అవసరమైన గడ్డి మరియు తాగు నీటిని అందించడంలో ఇబ్బందిపడుతున్నారు. గ్రామంలోని పశువులు, మేకలు, గొర్రెలకు తాగు నీటి సమస్యను పరిష్కరించడానికి పశువుల నీటి తొట్టెలను ఉపాధి హామీ నిధులతో నిర్మించడానికి ప్రణాళిక సిద్ధం చేశాం. రాష్ట్రంలో 12,500 పశువుల నీటి తొట్టెలు నిర్మాణం అవసరాన్ని పశుసంవర్ధక శాఖ గుర్తించింది. ఉపాధి హామీ పథకం ద్వారా 12,500 పశువుల తొట్టెలు నిర్మాణం చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సంకల్పించింది. ఒక నీటి తొట్టెకు రూ. 45,000 ప్రకారం మొత్తం అవసరమైన నిధులు రూ. 56.25 కోట్లు. పశువులు మేత మేసి ఇంటికి తిరిగి వచ్చే మార్గం లో నీరు తాగుటకు పశువుల నీటి తొట్టిలను ఏర్పాటు చేయాలి. పశువుల నీటి తొట్టిల నిర్మాణం కోసం రెండు రకాల డిజైన్లను అనుసరించాలి. టైప్1 పశువులకు మాత్రమే మరియు టైప్2 పశువులు, మేకలు/గొర్రెలకు. టైప్1 : 4.55 మీ,, 1.55 మీ,, 0.60 మీ. కొలతలతో ఒకే నీటి తొట్టి ఉంటుంది.

# 8న పాపిరెడ్డిపల్లికి జగన్

## - హత్యకు గురైన వైఎస్సార్సీ కార్యకర్త

## లింగమయ్య కుటుంబీకులతో ఫోన్‌లో మాట్లాడిన మాజీ సిఎం

**అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి ఎంపిపి ఎన్నికల నేపథ్యంలో రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో వైసిపి, టిడిపి వర్గాల మధ్య గొడవలు జరగడం, ఆ గొడవల్లో వైసిపి క ఆర్యకర్త లింగమయ్య ఇటీవల హత్యకు గురైన విషయం తెలిసిందే. కురుబ లింగమయ్య సతీమణి రామాంజినమ్మ కుమారుడు శ్రీనివాసులు ఇతర కుటుంబీకులతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఫోన్‌లో పరామర్శించి జరిగిన సంఘటనను ఆరా తీసి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఏమీ భయపడవద్దండి నేను మీ ఊరికి మంగళవారం వస్తాను, పార్టీ అండగా ఉంటుంది, ధైర్యంగా ఉండండి అంటూ ఫోన్ ద్వారా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బాధితులకు ధైర్యం చెప్పడం విశేషం. లింగమయ్య హత్య ఎందుకు జరిగింది, ఎందుకు దాడి చేశారు అని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లింగమయ్య కుటుంబీకులను అడగగా రామగిరి ఎంపిపి ఎన్నికల్లో పాపిరెడ్డిపల్లికి చెందిన వైసిపి నాయకుడు రామ్మోహన్‌రెడ్డికి మేము మద్దతుగా ఉన్నామనే కారణంతోనే దాడి చేశారని, పండగకు గుడ్డలు తెచ్చుకుంటుంటే కూడా విడిచిపెట్టకుండా దాడులకు పాల్పడ్డారని ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబీకులే ఈ దాడులకు పాల్పడ్డారని వివరించారు. పరిటాల కుటుంబీకులతో తమకు ప్రాణహాని ఉందని రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వారి నుంచి తమను కాపాడాలని హత్యకు గురైన లింగమయ్య కుటుంబీకులు మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఫోన్‌లో వారితో మాట్లాడుతూ.. రామగిరి ఎంపిపి ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌పైన, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపైన కూడా పోలీసులు కేసులు పెట్టారని వచ్చే మంగళవారం పాపిరెడ్డిపల్లికి వస్తానని మీతో కలిసి మాట్లాడుతానని ధైర్యంగా ఉండాలని వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, నాయకులు పూర్తి అండగా నిలబడుతారని మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా ఫోన్‌లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధితులతో మాట్లాడిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ఇదే సమయంలో రామగిరి ఎంపిపి ఎన్నికల సందర్భంగా వైసిపి నాయకుడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడిన వీడియోలు కూడా చర్చనీయాంశంగా మారాయి.

# హెచ్‌సియు భూములపై విద్యార్థులతో చర్చించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆందోళనలు కొనసాగుతున్న హెచ్‌సియు భూముల వ్యవహారంపై విద్యార్థి ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములకు సంబంధించి ఆందోళన వ్యక్తం చేస్తున్న హెచ్‌సియు విద్యార్థుల ప్రతినిధి బృందంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించాలని ..అవి హెచ్‌సియు భూములని విద్యార్థులు అంటుండగా.. కాదు రాష్ట్ర ప్రభుత్వానివేనని ప్రభుత్వం అంటున్నదని కూనంనేని అన్నారు.ఆ 400 ఎకరాలకు బదులుగా.. వర్సిటీకి అంతే మొత్తంలో భూములు ఇచ్చామని రాష్ట్ర ప్రభుత్వం రికార్డులు చూపిస్తుందన్నారు. ఈ అంశంపై సందేహాలను నివృత్తి చేసేందుకు విద్యార్థుల ప్రతినిధి బృందంతో చర్చించి.. వారి అభిప్రాయాలను స్వీకరించాలన్నారు. అదే సమయంలో వర్సిటీ విద్యార్థులపై పోలీసుల బలప్రయోగాన్ని ఖండిస్తున్నామని.. అరెస్టయిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భూముల అమ్మకం విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. ఇటువంటి ఆందోళనలను తలెత్తినప్పుడు సామసరస్యంగా పరిష్కరించడం మంచిదని.. ప్రభుత్వం ముందుకొచ్చి మాట్లాడితే మంచి సంకేతాలు ఇచ్చినట్లు అవుతుందన్నారు. ఇలాంటి సున్నితమైన అంశాల విషయంలో పోలీసులు అతిగా ప్రవర్తించవద్దని.. దాని వల్ల సమస్య జఠిలమవుతుందన్నారు. విద్యార్థులకు ఆందోళన ఉంటుందని.. దానిని అర్థం చేసుకొని పరిష్క రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సాంబశివరావు డిమాండ్ చేశారు.

# రైతులకు తక్కువ ధరకు ఎరువులు

## రూ.37,216 కోట్ల సబ్సిడీ మంజూరు కేంద్ర వ్యవసాయ శాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** రైతులకు కేంద్ర ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్ చెప్పింది. తక్కువకే ఎరువులను అందించేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు గాను రూ.37,216 కోట్ల సబ్సిడీని మంజూరు చేసింది. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ఫాస్పరస్, పొటాషియం తదితర ఆధారిత ఎరువులను రైతులకు తక్కువ ధరకే విక్రయించేలా కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటుంది.

# వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే అధికారం

**మర్కుక్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ వేడుకలను వరంగల్ జిల్లాలో నిర్వహించేందుకు గానూ మంగళవారం మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తన వ్యవసాయ క్షేత్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ ముఖ్య నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సిఎం కెసిఆర్ రజతోత్సవ సభకు సంబంధించి పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ దిశగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నేతలు సైనికుల్లా పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలతో ఎన్నో అబద్దపు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని, వాట న్నింటినీ అమలు చేసే వరకు ప్రజా క్షేత్రంలో ప్రజాప్రతినిధులు ఎండ గట్టాలని పిలుపునిచ్చారు.

ఈ సమీక్ష సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్, మాజీ స్పీకర్ మధుసూద నాచారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పెద్ది సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రావు, గండ్ర వెంకట రమణారెడ్డి, గండ్ర జ్యోతి, వినయ్‌భాస్కర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నరేంద్ర, మాలోతు కవిత, రాజ్యసభ సభ్యులు సంతోష్‌రావు, వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# పార్లమెంటుకు చేరిన హెచ్‌సియు భూముల వ్యవహారం

## రాజ్యసభలో ప్రస్తావించిన

## బిజెపి ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని అమ్మే ప్రక్రియను రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం రాజ్యసభలో ఈ కీలకమైన అంశంపై ఆయన మాట్లాడారు. హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయానికి 1974లో విద్య, పరిశోధనల కోసం ఈ 400 ఎకరాల భూమి కేటాయించబడిందని చెప్పారు. ప్రభుత్వాలు అనేక సందర్భాల్లో విశ్వ విద్యా లయ భూములను ఇతర ప్రాజెక్టుల కోసం తీసుకుపోయాయని హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఆరోపించింది. ప్రభుత్వానికి ఈ భూమిని అమ్మకాలు చేసే ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని కోరారు.



## అట్లాంటాలో జనసేన జయకేతనం

గ్రేట్ అండ్ మీట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



# గుండుపాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ





## పాల్గొన్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

గొలుగొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

గుండుపాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పాల్గొన్నారు. పెన్షన్ లబ్ధిదారులకు స్పీకర్ చేతుల మీదగా పెన్షన్లు అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పెన్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఎన్ని కష్టాలు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్స్ అందజేస్తున్నారని వీలైనంతవరకు ఒకేరోజు పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. గుండుపాల గ్రామాల్లో జనాభా 3226 మంది కాగా, ఈ గ్రామంలో మొత్తం 626 మంది పెన్షనర్లు ఉన్నారు అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల 78 వేల మందికి పెన్షన్లు అందజేస్తుండగా, ప్రతి నెలా దీనికి 2 వేల 700 కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి అని అన్నారు. అనకాపల్లి జిల్లాలో 2 లక్షల 56 వేల మంది పెన్షన్లు పొందుతుండగా, నెలకు 108 కోట్ల రూపాయల ఖర్చు అవుతోంది. నర్సీపట్నం నియోజకవర్గంలో 41,528 మందికి పెన్షన్లు అందుతుండగా, 8వ పేజీలో

# గ్రేటర్ విశాఖ మేయర్‌పై అవిశ్వాసం



## ప్రారంభమైన కౌంట్‌డౌన్ -జరగబోయేది ఏమిటి? -పెరుగుతున్న అంచనాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖపట్నం మేయర్ పై అవిశ్వాసం కోసం కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఏప్రిల్ 19వ తేదీన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం కానుంది. అవిశ్వాస తీర్మానంపై ఇప్పటికే కార్పొరేటర్లకు కలెక్టర్ ఆఫీస్ సమాచారం వెళ్లింది. అవిశ్వాసం ఎదుర్కొంటున్న తొలి మేయర్‌గా హరివేంకట కుమారి 8వ పేజీలో

# హోం మంత్రి అనిత దృష్టికి పలు సమస్యలు



8లో

## పునరావాస భూములను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారి

### సంతృప్తి వ్యక్తం

నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఏపీఐఐసీ భూ సేకరణలో భాగంగా భూములు, ఇల్లు కోల్పోయిన నిర్వాసితుల కోసం అవసరమైన పునరావాసం ఏర్పాటుకు సంబంధించి అవసరమైన భూములను మండలంలోని పెద్ద బోధిగల్లం వద్ద సేకరించిన మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ నేతృత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి గిరి షా తో కలిసి పరిశీలించారు. ఆ పునరావాసంనకు సంబంధించిన ఎంత భూమి సేకరిస్తున్నారు, ఇంతవరకు ఎంత భూమిని కొనుగోలు చేశారు.. పూర్తిస్థాయి లే-ఔట్ వివరాలను ప్రత్యేక అధికారి గిరిషా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 150 ఎకరాలు సేకరించడం జరిగిందని, అందులో 40 ఎకరాలకు సంబంధించిన రైతులకు సొమ్ము చెల్లించడం జరిగిందని చెప్పారు. మిగతావారు కూడా సొమ్ము చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. జరుగుతున్న లే-ఔట్ కు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలు 8వ పేజీలో

# సరుకు రవాణాలో విశాఖపట్నం పోర్టు నూతన రికార్డు



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు అథారిటీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 82.62 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్‌తో మరో కీలక మైలురాయిని సాధించింది. గత ఆర్థిక సంవత్సరం సాధించిన 81.09 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణాను అధిగమించి ఈ నూతన రికార్డును నెలకొల్పింది. తద్వారా సరుకు రవాణాలో దేశంలో మేజర్ పోర్టులో తన ప్రత్యేకతను నిలుపుకుంది. ప్రపంచ వాణిజ్య రంగంలో మార్పులు, మౌలిక వసతులలో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, పోర్టు తన ప్రత్యేకతను కొనసాగించింది. ప్రత్యామ్నాయ సరుకులపై దృష్టి, ఆధునీకృత మౌలిక సదుపాయాలు, వాణిజ్య భాగస్వాములతో సమన్వయం వంటి వ్యూహాత్మక చర్యల కారణంగా పోర్టు పనితీరు మరింత మెరుగైంది. ముఖ్యమైన కార్గో విభాగాలైన క్రూడ్ అండ్ పీఓఎల్ మ్యాంగనీస్ ఓర్, బాక్సైట్, రైస్, మరియు జనరల్ కార్గోలో అధిక వృద్ధిని నమోదు చేయడం ద్వారా, తూర్పు తీరంలోని ప్రధాన గేట్‌వేగా విశాఖ పోర్టు తన స్థాయిని మరింత బలోపేతం చేసుకుంది. పోర్టు చైర్‌పర్సన్ డా.ఎం.అంగముత్తు ఈ విజయంపై 8వ పేజీలో

# మరిడి మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



గొలుగొండ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

కొత్తూరు గ్రామంలో శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి గుడి నిర్మాణం చేసి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆయన సతీమణి పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ హాజరై అమ్మవారిని దర్శించుకొని విశిష్ట పూజలు నిర్వహించారు. జి కొత్తూరు గ్రామ మాజీ ఎంపిటిసి రవివర్మ మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా అమ్మవారికి వెండి కిరీటం తయారు చేయించామని, దానికి రూ.2 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ కిరీటాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు, విజయ్ చేతుల మీదుగా అమ్మ వారి విగ్రహానికి అలంకరించారని వెల్లడించారు. అనంతరం స్పీకర్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అంద జేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ సంఘం డైరెక్టర్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సూర్య చంద్ర, టిడిపి మండల అధ్యక్షులు అడిగర్ల నాని బాబు గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్



# ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమం

## పాల్గొన్న విశాఖ జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్



విశాఖపట్నం ఏప్రిల్ 1, ప్రభాతవార్త

విశాఖ నగరంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు గౌరవప్రదమైన జీవితం పొందేందుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి వారిని సామాజికంగా, ఆర్థికంగా వారి ఉన్నతకి కృషి చేస్తున్నదని విశాఖ జిల్లా ప్రత్యేక అధికారి కాటమనేని భాస్కర్, జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం వారిరువురూ జీవీఎంసీ 4వ జోన్ 28వ వార్డు పరిధిలోని జెఎస్ఎం కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని వృద్ధులు వితంతువులు, దివ్యాంగులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, డయాలసిస్ పేషెంట్లు గౌరవప్రదమైన జీవితం పొందేందుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా వారి ఉన్నతకి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పథకం అందించడం జరుగుతుందని అలాగే నేడు 28వ వార్డు జెఎస్ఎం కాలనీలో దివ్యాంగులైన పి శరణ్య, వృద్ధులు రాజు, అప్పారావు, వితంతువులు గంగమ్మ, నారాయణమ్మలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందించారు. అలాగే అక్కడ స్థానిక ప్రజలు అర్హులైన చాలామందికి పింఛన్లు రాలేదని వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందించారు. 28వ వార్డు జేఎస్ఎం కాలనీలో కాలువలు సరిగా లేవని కలెక్టర్ దృష్టికి స్థానికులు తీసుకురాగా వెంటనే ప్రజా ఆరోగ్య అధికారులకు కాలువలను శుభ్రపరచాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ పింఛనీ పంపిణీ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) పిఎం.సత్యవేణి, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఏపీడి పద్మావతి, ఏఎంఓహెచ్ రాజు, శానిటరీ సూపర్వైజర్ కిషోర్ పాల్గొన్నారు.

# అట్లాంటాలో జనసేన జయకేతనం

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

టీం అట్లాంటా జనసేన (తాజ్) ఆధ్వర్యంలో ఎన్.డి.ఎ కూటమి (బి.జె.పి, టి.డి.పి, జనసేన) నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో విశాఖపట్టణం దక్షిణ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మీట్ అండ్ గ్రీట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అట్లాంటాలోని రిసెప్షన్ ఈవెంట్ హాల్, కమ్మింగ్, జార్జియా (అమెరికా) టీం అట్లాంటా జనసేన (తాజ్) వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని ఆకాంక్షించే ఎన్.డి.ఎ మద్దతుదారులు, జనసేన కార్యకర్తలు, వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయకేతనాన్ని విజయవంతం చేశారు. ఈ జయకేతన సభకు ముఖ్య అతిథులుగా బాబ్ (పరమేశ్ ఎర్రమిల్లి), (జాన్స్ క్రీక్ సిటీ కౌన్సిల్ మెంబర్), లావు అంజయ్య చౌదరి (తానా మాజీ అధ్యక్షులు అండ్ ఎన్.టి.ఆర్ ట్రస్ట్), మధు యార్లగడ్డ (తానా ఆర్.వి.పి), మహారాణ యడవల్లి (తాజ్), ప్రశాంత్ కొల్లిపర (బైట్ (గ్రాఫ్), కార్తీక్ బందారు (బి.జె.పి), ప్రియాంక గద్దం (అప్త) పాల్గొన్నారు.

**కూటమితో ఆంధ్రకు కళ..**

అట్లాంటాలో కూటమి పార్టీల జెండాలు రెపరెపలాడగా, జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నినాదాలతో రిసెప్షన్ ఈవెంట్ హాల్ సందడిగా మారింది. సుమారు 300 మందికిపైగా అతిథులు సోమవారం సాయంత్రం ఈ కార్యక్రమంలో పాల్గొని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పయనంలో తమ మద్దతును తెలిపారు. జనసేనాని, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి అతిథులు ప్రసంగించగా, సభికులు హర్షధ్వానాలు తెలిపారు. తెలుగుదేశం అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి దిశగా అమలు చేస్తున్న పథకాల గురించి వివరించగా, ఎన్.డి.ఎ శ్రేణులు ఆనందంతో చప్పట్లు కొట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అందిస్తున్న మద్దతును అందరూ ప్రశంసించారు. శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజోయే నాలుగు ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రాధాన్యతలు- పోలవరం ప్రాజెక్ట్, అమరావతి రాజధాని, భోగాపురం ఎయిర్‌పోర్ట్, రాష్ట్రంలో రోడ్ల విస్తరణ, తాగునీటి సమస్యలు మొదలైన అంశాలపై స్పష్టమైన వివరణ అందించారు. సభికులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారు. లావు అంజయ్య చౌదరి కూటమి చేస్తున్న కార్య క్రమాల పట్ల అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. బాబ్ మాట్లాడుతూ సభలో తెలుగు దనం ప్రతిబింబించడం గర్వించదగిన విషయమని పేర్కొన్నారు. కార్తీక్ బందారు మాట్లాడుతూ వారాహి డిక్లరేషన్, పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం పరిరక్షణ యత్నాలను బి.జె.పి తరఫున ప్రశంసించారు. జలగం నారాయణ మాట్లాడుతూ తెలంగాణలో కూడా జనసేన పోటీ చేయాలని ఆకాంక్షించారు. ప్రశాంత్ కొల్లిపర మాట్లాడుతూ జయకేతన సభలో ఆడియో-విజువల్ ప్రణాళిక ఎలా రూపొందించామో వివరించారు. అట్లాంటా జయకేతనానికి వ్యాఖ్యాతలుగా సురేష్ కరోతు, ప్రియ బత్తిన వ్యవహరించారు. తాజ్ వాలంటీర్లు, గడచిన వారం రోజులుగా కృషి చేసి ఈ సభను విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. కుమారి జనని - పవన్ కళ్యాణ్ పాటలతో నృత్య రూపక ప్రదర్శన అలరించింది. కుమారి అక్షిత పవన్ కళ్యాణ్ పాటల మెడ్లీ ఆలాపన, గాయని ప్రియ బత్తిన అండ్ గాయకులు సందీప్ మెగా మెడ్లీ ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

## గ్రేటర్ విశాఖ మేయర్‌పై ..

7వ తరువాయి ..

నిలవనున్నారు. ఇక, బల పరీక్షలో టీడీపీ నెగ్గాలంటే 75 మంది బలం అవసరం ఉంది. మెజారిటీకి నలుగురు సభ్యుల దూరంలో కూటమి ఉంది. ఇక, 34 మంది కార్పొరేటర్లను వైసీపీ బెంగుళూరుకు తరలించింది. ప్రస్తుతం భీమిలి తర్వాత మరేచోటలో కూటమి నేతలు శిబిరం ఏర్పాటు చేశారు. టీడీపీ క్యాంప్ రాజకీయాలకు దూరంగా జనసేన పార్టీ ఉంది. శిబిరాల సంస్కృతి లేదని, అధినేత ఆదేశాలు ఫైనల్ అని హైకమాండ్ క్లారిటీ ఇచ్చింది. మొత్తం కార్పొరేటర్లు 98 మంది ఉండగా.. ఒక స్థానం ఖాళీగా ఉంది. కార్పొరేటర్లు 97 ఎక్స్ అఫీషియో 14 ఉన్నాయి. టోటల్ ఓట్లు 111 కాగా, 2/3 మెజారిటీ ఉంటేనే అవిశ్వాసం నెగ్గడం కూటమికి సాధ్యం అవుతుంది.

## గుండుపాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

7వ తరువాయి ..

నెలకు 18 కోట్ల 50 లక్షల రూపాయలు వ్యయం అవుతున్నాయి అని అన్నారు. గొలుగొండ మండలంలో 8,493 మందికి పెన్షన్లు అందుతుండగా, నెలకు 3 కోట్ల 53 లక్షల రూపాయల ఖర్చు అవుతోందని వివరించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా గుండుపాల గ్రామానికి 23 లక్షలతో 3 సీసీ రోడ్లు, కొత్తూరు గ్రామానికి 16 లక్షలతో 2 సీసీ రోడ్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఒక్క గుండుపాల పంచాయితీకే 8 నెలల్లో 39 లక్షలతో సీసీ రోడ్లు వేశామని, మిగిలిన 8 రోడ్లలో ఈ సంవత్సరం 4 రోడ్లు, వచ్చే సంవత్సరం మిగిలిన 4 రోడ్లు పూర్తిచేస్తామని స్పీకర్ తెలిపారు. గొలుగొండ మండలంలోని గ్రామాల్లో 170 రోడ్లకు సుమారు 9 కోట్ల 73 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 84 కోట్ల 48 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు స్పీకర్ తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్య చంద్ర, ఆర్టీవో వివి రమణ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అడిగర్ల నాని బాబు, మాజీ సర్పంచ్ గుమ్మడి చిన్నారావు, పాడిశెట్టి రమణారావు, మర్రి రామకృష్ణ, ఎల్లవరం సర్పంచ్ కొల్లి రాంబాబు, మండల నాయకులు పాల్గొన్నారు.

## హోం మంత్రి అనిత దృష్టికి పలు సమస్యలు

నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

గ్రామంలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో ఉద్దండపురం గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు విన్నవించుకున్నారు. మంత్రిని కలిసిన వారిలో టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల వెంకట రమణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, హై స్కూల్ ఛైర్మెన్ వెలగా శ్రీను, బోద్దా రాజు, పెకెటీ రాము, తుమ్మల గోవిందు, ఐటీడీపీ పొడగట్ల వీరబాబు, బొండాడ రాము, దాట్ల కుమార్ పలువురు ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

ఎలమంచిలి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని అచ్యుతాపురం రాంబిల్లి మండలాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ పాల్గొన్నారు. కొత్త మోసాయిపేట, కొత్తూరు గ్రామంలో వృద్ధాప్య పెన్షన్లను (నగదును)ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి నెల ఒకటో తారీఖున పెన్షన్లను ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, జనసేన, తెలుగుదేశం పార్టీ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరుకు రవాణాలో విశాఖపట్నం పోర్టు నూతన రికార్డు


7వ తరువాయి ..

సంతోషం వ్యక్తం చేస్తూ, పోర్టు ఉద్యోగులు, టెర్మినల్ ఆపరేటర్లు, స్టేక్‌హోల్డర్లు, వాణిజ్య సముదాయానికి అభినందనలు తెలిపారు. "ఈ రికార్డు కార్గో హ్యాండ్లింగ్ మా సిబ్బంది అంకిత భావానికి, సమర్థవంతమైన వ్యూహాలకు, స్టేక్‌హోల్డర్ల మద్దతుకు నిదర్శనమని అన్నారు. మేము మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటలైజేషన్, మరియు గ్రీన్ పోర్ట్ పనితీరును మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తాము" అని ఆయన పేర్కొన్నారు. పోర్టు ప్రస్తుతం ఇన్నర్ ఛానెల్ లోతు పెంపు, పీపీపీ మోడల్‌లో బెర్త్‌ల మెకానైజేషన్, రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధి, షోర్ పవర్ ఫెసిలిటీ, ఒక మిలియన్ చెట్లు నాటే లక్ష్యంతో గ్రీన్ పోర్ట్ కార్యక్రమాలు వంటి కీలక ప్రాజెక్టులపై ముందుకు సాగుతోంది. ఈ రికార్డు స్థాయి కార్గో హ్యాండ్లింగ్‌తో, విశాఖపట్నం పోర్టు అథారిటీ భారత ప్రభుత్వ పోర్ట్ ఆధారిత అభివృద్ధి లక్ష్యాన్ని నెరవేర్చేందుకు మారీటైం ఇండియా విజన్ 2030 ప్రకారం ముందుకు సాగుతోంది.

## 22 మందికి ఉచిత తిరుపతి దర్శనం చేయించిన దాత పి.వాసు

భీమునిపట్నం ఏప్రిల్ 1 ప్రభాతవార్త

జీవితంలో ఇప్పటి వరకూ తిరుమల తిరుపతిని దర్శించని వారిని, తిరుమల దర్శనానికి వెళ్లడానికి ఆర్థికంగా ఇబ్బంది పడే పేదవారిని ఇలా మొత్తం 22 మందిని ఎంపిక చేసి తిరుపతి దర్శనం చేయించి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా తన సమస్య నెరవేరితే తానే ఖర్చులన్నీ భరించి 22 మందిని దర్శనానికి తీసుకొని వస్తానని మొక్కుకొని, మొక్కు నెరవేర్చుకున్న దాత పి. వాసుకి తిరుపతి దర్శనం చేసుకున్న 22 మంది కృతజ్ఞతలు తెలియజేశారు.



# పునరావాస భూములను పరిశీలించిన ..

7వ తరువాయి ..

పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ మునిషాతో మాట్లాడారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాసితులతో ఎప్పటికప్పుడు మాట్లాడమని పనులు వేగవంతం చేయమని ఆయన సూచించారు. లే-అవుట్‌కు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఆర్డిఓ వివి రమణ, ఏపీఐఐసి జడ్ ఎం.నరసింహం, తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి, ఏపీఐఐసీ అధికారులు ఉన్నారు.

## పెన్షన్ మొదలు పెట్టిందే ఎన్టీఆర్

### అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యం: రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, ఏప్రిల్1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా అనంతగిరి మండలం భీంపోలు పంచాయతీలో భీంపోలు సర్పంచ్ భిమ్మలమ్మ, ఈశ్వరరావు అధ్వర్యంలో మాజీ మంత్రి, రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించి వృద్ధులకు వితంతులకు పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంక్‌ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నాడు స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీర్ వృద్ధుల వికలాంగుల అభ్యున్నతి కోసం నాడు స్వర్గీయ ఎన్టీ రామారావు ఆలోచన విధానమే నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వృద్ధులకు 4000 పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని వికలాంగులకు 6000 ఒంటరి మహిళలకు 4000 రూపాయలు అలాగే చికిల్ సెల్ ఎనిమియా వారికి పది వేలు కఠినమైన వ్యాధి అంటే పెరాల్సిస్ వ్యాధి వారికి 15000వేల రూపాయలు వీడో 4000 రూపాయలు ఇస్తున్నామని నాడు నారా చంద్రబాబు నాయకత్వంలో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసుకున్నామని అభయస్తం ద్వారా మహిళలకు 500 రూపాయలు ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసి పరిపాలన చేశారని భవిష్యత్తులో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడతామని విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అలాగే కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుతున్నానని ఈ సందర్భంగా జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కుమార్ సచివాలయ సిబ్బంది మండల అధ్యక్షుడు బుజ్జి బాబు, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, క్లస్టర్ ఇన్చార్జిలు జోగులు నిర్మల, యూనిట్ ఇన్చార్జిలు లక్ష్మణరావు, సుందరరావు, దీన్ను, టీడీపీ నాయకులు సన్నీ బాబు, అప్పలస్వామి, తిరుపతి దేముడు, శ్యామ్ శ్యామ్, కో ఆప్షన్ సభ్యులు మదీనా, మాజీ ఎంపీటీసీ కొండమ్మ, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అప్పారావు, మాజీ ఎంపీటీసీ నూకరాజు,ఎంపీడీఓ కుమార్ సమర్ది, కొత్తూరు వైస్ ప్రెసిడెంట్ గాలి నర్సింహారావు, దోన్నుచిరంజీవి, జగన్,ఆనంద్, స్వామి ,బిడ్డ మహేష్ ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫింఛన్ల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

పాడేరు,ఏప్రిల్1, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పించను పథకాన్ని లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పాడేరు మండలం, చింతలవీధి పంచాయితి అడారిమెట్ట గ్రామంలో కలెక్టర్ స్వయంగా ఫించన్ల పంపిణీని చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కేటగిరీల కింద లబ్దిదారులకు పించన్లు ప్రతి నెలా ఒకటవ తేదీన అందజేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని దానిని అమలు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. మొదటి రోజైన మంగళవారం సాయంత్రం 06.00 గంటల సమయానికి సుమారు 93.93 శాతం మందికి ఫించన్లు పంపిణీ చేసారు. జిల్లాలో మొత్తం 1,22,654 మందికి రూ. 51,70,73,500లు పించన్లు మంజూరు కాగా సాయంత్రం 06.00 గంటల సమయానికి 1,15,203 (సుమారు 93.93%) మందికి రూ. 48,43,61,500లు పంపిణీ చేయ్యడం జరిగింది. అడారిమెట్ట గ్రామానికి చెందిన వితంతువు పెన్షన్ తిస్కుంటున్న శ్రీలత బిఇడి చేసి ఇంటికే పరిమితం కావడం, తొబుట్టువులు కూడా ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉండటం పట్ల ఆశ్చర్య పోయిన కలెక్టర్ వారికి నైపుణ్య శిక్షణ అందిస్తామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, మాజీ ఎంపిటిసి జి.వరలక్ష్మి, మాజీ ఎంపిపి బొర్రా విజయ్ రాణి, వైస్ ప్రెసిడెంట్ టి. సూరిబాబు, చింతలవీధి సర్పంచ్ వంతాల సీతమ్మ, లగిశపల్లి సర్పంచ్ పార్వతమ్మ, డిఆర్ డిఎ పిడి వి. మురళి, ఎపిఎం చిన్నరావు, డ్వామా ఎపిడి శ్రీనివాస నాయుడు, పాడేరు ఎంపిడిఒ తేజ రతన్ పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయం వద్ద అన్నప్రసాదం ఏర్పాటు

పాడేరు,ఏప్రిల్1,ప్రభాతవార్త

పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ ఆలయంలో స్థానిక గుడివాడ గడ్డి కాలనీ చెందిన వర్తన దీపక్ వరలక్ష్మి దంపతుల కుమారుడు పుట్టినరోజు సందర్భంగా మరియు విశాఖపట్నం కే.పద్మ వారి ఆర్థిక సహాయంతో మంగళవారం అమ్మవారి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ చేతులు మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు టీ ప్రసాద నాయుడు,సల్ల రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, ఏబీఎన్ హరిబాబు, కిల్లు చంద్రమోహన్, లకె రత్నబాయి, పలాసి రమణమ్మ, కారం దేవుదు,ఉత్సవ కమిటీ మహిళ ప్రధాన కార్యదర్శి కేజీయరాణి, మరలమణి, మోద స్వరూప, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డయాల్సిస్ పెషేంట్‌కు భరోసా ఎన్టీఆర్ భరోసా పింఛన్



రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మంగళవారం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో కోసూరి తమ్మారావు కిడ్నీ వ్యాధితో భాధపడుచూ, డయాల్సిస్ చేయిం చుకోవడంపై ఎన్.టి.ఆర్ భరోసా పింఛను మంజూరు అయ్యిందని మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు తెలిపారు. మూడు నెలల పింఛన్ కలిపి రూ.30వేలు ఈరోజు తమ్మారావుకు సర్పంచ్ తొంటా ఆదిరాజు, మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్, టీడీపీ బూత్ ఇంచార్జి కొచ్చా కాసులమ్మ, కోసూరి లోవ వీరవెంకటరెడ్డి, వంచంగి సచివాలయ కార్యదర్శి సుమర్ల రాంబాబు పాల్గొన్నారు.

## ఊబిలో చిక్కుకొని మత్స్యకారుడు మృతి

భీమునిపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం కాపులప్పాడ కంబాల చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు ఊబిలో కూరుకుపోయి ఓ మత్స్యకారుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే భీమునిపట్నం మండలం కాపులప్పాడ గ్రామానికి చెందిన ఎరుసు. సంతోష్ (36) ఎప్పటిలాగే మంగళవారం చేపలు వేటకు వెళ్లి చెరువులో దిగి ప్రమాదవశాత్తు ఊబిలో పడి మృతి చెందాడు. నిత్యం చేపల వేట కొనసాగించి జీవనం సాగించే సంతోష్ ప్రమాదవశాత్తు ఊబిలో పడి ఉండడం గ్రహించిన తోటి మత్స్యకారులు మృతి చెందిన సంతోష్ మృతదేహాన్ని బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు.

# పేదల సంక్షేమమే చంద్రబాబు సర్కార్ ధ్యేయం...

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి జోన్ 3వ డివిజన్లో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంగళవారం స్థానిక నాయకులతో కలసి గంటా నూకరాజు పంపిణీ చేశారు. బోయవీధి, తోటవీధిలో ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో విసుగుపోయిన ప్రజల కష్టాలకు చరమగీతం పాడి, వారికి పూర్తిస్థాయి భరోసా ఇచ్చేవిధంగా చంద్రబాబు సర్కార్ ఒక రూపకల్పనకు శ్రీకారం చుట్టిందననీ, అందులో భాగమే ఈ పి-4 ప్రాజెక్టు అని అన్నారు. దీనిద్వారా పేదరిక నిర్మూలన చేసి అర్హులైన పేద వారందరికీ ఆర్థిక, ఆరోగ్య భరోసా ఇవ్వాలనీ రూపొందించిన కార్యక్రమమే ఈ పి -4 అనే కార్యక్రమం రూపొందించారని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు ఉన్న అనుభవంతో, నూతన ఆలోచనలతో అడుగులు వేస్తున్నారని, చంద్రబాబు ఆలోచనలే మంచిగా అమలయితే ఇక ఈ రాష్ట్రంలో పేదరికం అనేది ఉండదని, అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కూటమి సర్కార్ ప్రయాణం చేస్తుందని గంటా. నూకరాజు అన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల. రమణ, కాసరపు. నాగరాజు, వాడమొదలు. సత్యారావు, నొల్లి. రమణ, బొడ్డు.రమేష్, కొక్కిరి. అప్పన్న, వాడమొదలు. లక్ష్మయ్య, కురమాన.సత్తిరాజు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 19న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

### జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి



విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నిర్ణయించుటకు గాను 2025 ఏప్రిల్ 19 వ తేదీన ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల కౌన్సిల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడమైనదని జిల్లా కలెక్టర్ , జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ ఎం ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## 3వ జోన్ పరిధిలో 17న బహిరంగ వేలం

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ పరిధిలోని పలు దుకాణాలకు ఏప్రిల్ 17 ఉదయం 11 గంటలకు 3వ జోన్ (ఆశీలమెట్ట) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ శివప్రసాద్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.మహా విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు 2025 - 26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఖాళీగా ఉన్న దుకాణాలకు ఏప్రిల్ 17న ఉదయం 11 గంటలకు 3వ జోన్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడుతుందని, కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరాల కొరకు జోన్-3 ఆశీలమెట్ట కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## అర్హులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ




ఆరిలోవ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా ఫంక్షన్ పంపిణీ కార్యక్రమం స్థానిక 13వ వార్డు ఆరిలోవలో వార్డ్ అధ్యక్షులు పాత్రి కొండ ధర్మారావు ఆధ్వర్యంలో అర్హులైన పెన్షన్ దారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్ , క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, బూత్ ఇంచార్జ్ లు గురుమూర్తి, తురకపూడి మోహన్, కర్రీ మణి, కొండపల్లి పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిప్లా బ్రీత్ ఫ్రీ యాత్రలో స్పష్టం చేసిన డాక్టర్ మోన్సిహా షిల్లా

విశాఖపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

వాయు నాళాల సంబంధిత ఆరోగ్యము, వాటికి సంబంధించి ప్రభావవంతమైన థెరపీ పరిష్కారాలు అందించడము పట్ల అవగాహన కలిగించాలనే దాని నిబద్ధతను కొనసాగించడానికి సిప్లా లిమిటెడ్, రోగికి సపోర్ట్ అందించే ఇనీషియేటివ్, బ్రీత్ ఫ్రీ, ఇది ప్రభావము చూపే ప్రయాణము, దీనిని దేశము అంతటా కొనసాగిస్తోంది. బ్రీత్ ఫ్రీ యాత్రతో. వ్యక్తులకు వారి వాయు నాళాల ఆరోగ్యముని అసెస్ చేయడానికి అర్థము చేసుకోవడానికి సహాయము చేయడమే ఈ యాత్ర ఉద్దేశ్యము, దీర్ఘకాల ఊపిరి రోగాలైన ఉబ్బసము మరియు సిఓపిడి (క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మోనరీ డిసీజ్) వంటి వాటి స్క్రీనింగ్ ఛానెల్సుకి యాక్సెస్ మెరుగుపరచడమే ఈ యాత్ర ఉద్దేశ్యము, ఈ బ్రీత్ ఫ్రీ యాత్ర, 335 పట్టణాలకు ప్రయాణము చేసింది, 6,600 క్యాంపులు నిర్వహించింది. భారతదేశము అంతటా 10 లక్షల రోగులకు సపోర్ట్ అందించింది. పెరుగుతున్న సవాళ్ళ మధ్య వాయు నాళాల ఆరోగ్యము మీద ఫోకస్ పెట్టడం అత్యంత ఆవశ్యకమని డాక్టర్ మోన్సిహా షిల్లా, కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్ అన్నారు, "మిలియన్ల కొద్దీ జనాలు ప్రతి రోజూ పార్టిక్యులేట్ మేటర్ (పిఎం2.5 మరియు పిఎం 10) హానికరమైన స్థాయిలకు ఎక్స్పోజ్ అవుతారు, ఇవి వాహనాల ఉద్గారాలు, పారిశ్రామిక కాలుష్య పదార్థాలు, నిర్మాణములో వచ్చే ధూళి మరియు వ్యవసాయ వ్యర్థాలను కాల్చడము వంటివి అవ్వచ్చు. అదనముగా, నగరాలలో గాలి క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 500 పైన వుండే వాటిల్లో, అక్కడి గాలిని పీల్చడము అనేది రోజుకి 25-30 సిగరెట్లు కాల్చడముకి సమానము. ఈ కారకాలు ఊపిరితిత్తుల రోగాల భారము పెరగడానికి ప్రత్యక్షముగా దోహదము చేస్తాయి, అదే సమయములో ఉబ్బసము, సిఓపిడి తరచూ పెరగడానికి దోహదము చేస్తాయి. రోగులను కేర్ గివర్లను ఎంపవర్ చేయడానికి ప్రజలకు సరైన సమాచారము అందించాలనే ఉద్దేశ్యముతో బ్రీత్ ఫ్రీ యాత్ర వంటి ఇనీషియేటివ్ మొదలయ్యింది, ఇది భారతదేశములో విద్య, ముందుగా డయాగ్నోసిస్ చేయడము మరియు రోగికి సపోర్ట్ అందించడము వంటి వాటితో వాయు నాళాల రోగాల పెరుగుతున్న భారముని తగ్గించడానికి చూస్తోంది."

## మాతృక కల్చరల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దేవికి ఘన సత్కారం

విశాఖపట్నం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



గత కొన్ని సంవత్సరాలుగా మాతృకా కల్చరల్ అసోసియేషన్ తరుపున ఎన్నో సమాజిక, సాంఘిక, సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహిస్తున్న మాతృక కల్చరల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దేవి మాతృకకి ఘన సత్కారం నిర్వహించారు. ఉగాది పండుగ సందర్భంగా హైదరాబాదుకు చెందిన రెయిన్ బోవ్ చిల్ డ్రన్ ఫిల్మ్‌సొసైటీ వైభవంగా ఉగాది సంబరాలు నిర్వహించాయి. అతిరథ మహారథులు చేతులు మీదుగా ఆమెను సాలువాతో మెమెంటో తో పాటు సేవా రత్న బిరుదును ప్రధానం, చేసి ఉగాది పురష్కారములు ఇవ్వడము జరిగింది. అందుకు గాను రెయిన్‌బోవ్ చిల్ డ్రన్ ఫిల్మ్‌సొసైటీ సభ్యులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమం లో మాతృక కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు పిళ్ళా సన్యాసిరావు, వర్రెనాంచారయ్యకి, ప్రభావెంకట రామకష్ణా, ప్రభావెంకటలక్ష్మణ కృష్ణకి వంకాయల కృష్ణకి, వంకాయల మారుతిప్రసాద్, కురిటి సత్యం నాయుడుకి అల్లాడ వెంకటరావు, ఎస్ ఎస్ మణిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పింఛన్లు పంపిణీ

నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మండలంలోని గోడిచర్ల గ్రామంలో కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు భర్త చనిపోయిన వెంటనే పెన్షన్ అందజేసే ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ నెలకి గాను నూతనంగా మంజూరైన పింఛన్ సొమ్మును మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకట రమణ చేతుల మీదుగా అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గెడ్డమూరి వెంకటరమణ, నీట్లా గోవిందు, నల్లల రత్నాజీ, నల్లల సత్యనారాయణ, నల్లల నారాయణరావు ,వారాగాంధీ, కోనేటి నాగు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్య నారాయణ జయంతి

నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మత్స్యకారులు పూజించే మత్స్య నారాయణ జయంతి సందర్భంగా మంగళవారం మండలం లోని బోయపాడు గ్రామంలో సిరిపిల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో మత్స్యకార నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు బోయపాడు రామాలయంలో మహ విష్ణువుకి పూలమాల వేసి మత్స్య నారాయణ మంత్రాన్ని మూడుసార్లు ఆచరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార యువ నాయకుడు వాసుపల్లి శివ మాట్లాడుతూ పరాశ్యుడు అనే రాక్షసుడు వేదాలను దొంగలించి సముద్ర భాగర్భంలో దాచిపెట్టగా మహ విష్ణువుమత్స్య అవుతారు నెత్తి వేదాలను తెచ్చి ఈ సృష్టిని ప్రారంభించడం జరిగిందన్నారు. వేదాల నారాయణుడు అని మరో పేరుతో కూడా పిలుస్తారు చెప్పారు. మహ విష్ణునీ ఆరాధిస్తే మత్స్యకారులకు అంత శుభం జరుగుతుందనే భావన ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు. మాజీ ఉపసర్పంచ్ సిరిపల్లి అప్పలరాజు, వాసపల్లి నూకరాజు, పిక్కి కాశి రావు, గంగిరి సింహాచలం, ఎరుపల్లి దేవుడు, గంగిరి సురేష్, వాసుపల్లి బంగారి, కోడ జగ్గా,వాసుపల్లి జగన్నాథం,వాసుపల్లి కొండతల్లి, తండేలా అప్పలనారస తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్య నారాయణ జయంతి వేడుక



నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మత్స్యకారులు పూజించే మత్స్య నారాయణ జయంతి సందర్భంగా మంగళవారం మండలం లోని పెద్ద తీనార్ల గ్రామంలో మత్స్యకార యువకులు ఆధ్వర్యంలో మత్స్యకార నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రామాలయంలో మహ విష్ణువుకి పూలమాల వేసి మత్స్య నారాయణ మంత్రాన్ని మూడుసార్లు ఆచరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార యువ నాయకుడు వాసుపల్లి శివ మాట్లాడుతూ పరాశ్యుడు అనే రాక్షసుడు వేదాలను దొంగలించి సముద్ర భాగర్భంలో దాచిపెట్టగా మహ విష్ణువుమత్స్య అవుతారు నెత్తి వేదాలను తెచ్చి ఈ సృష్టిని ప్రారంభించడం జరిగిందన్నారు. వేదాల నారాయణుడు అని మరో పేరుతో కూడా పిలుస్తారు చెప్పారు. మహ విష్ణునీ ఆరాధిస్తే మత్స్యకారులకు అంత శుభం జరుగుతుందనే భావన ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు. మాజీ ఉపసర్పంచ్ సిరిపల్లి అప్పలరాజు, వాసపల్లి నూకరాజు, పిక్కి కాశి రావు, గంగిరి సింహాచలం, ఎరుపల్లి దేవుడు, గంగిరి సురేష్, వాసుపల్లి బంగారి, కోడ జగ్గా,వాసుపల్లి జగన్నాథం,వాసుపల్లి కొండతల్లి, తండేలా అప్పలనారస, బొంది రమణ,పేర్ల జగన్, కోడ వెంకటరమణ, బొంది చిట్టిబాబు, మెరిగి గంగరాజు, పేర్ల శ్రీనివాస్, పిక్కి కోదండరావు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా

## ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న కరణం రవికుమార్..

ఎలమంచిలి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



నియోజవర్గం అచ్చుతాపురంలోని తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలమంచిలినియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీకి విలువైన సేవలు అందించినందుకు గాను ఉత్తమ కార్యకర్త అవార్డు కర్ణం రవికుమార్ నారా లోకేష్ చేతుల మీదుగా అందుకున్నారు. నియోజవర్గ పరిధిలోని కరణం కుమార్ తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్‌గా బాధ్యత నిర్వహిస్తున్నారు. ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్నందుకు కరణం రవికుమార్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



ఎలమంచిలి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మండలంలోని లైన్ కొత్తూరు గ్రామపంచాయతీ లోని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని జనసేన పార్టీ నాయకులు లాలం సోమనాయుడు పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు .కొత్తగా పింఛన్లలో నమోదయిన వారికి మూడు నెలలకి రూ.12 వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వితంతువులకు పింఛన్ పంపిణీ.!

నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం భర్త చనిపోయిన మరుక్షణమే వితంతువులకు పింఛన్ మంజూరు చేస్తున్నారని టిడిపి నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. అందులో భాగంగా మంజూరైన పింఛన్లను మంగళవారం పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం సకాలంలో స్పందించి భర్త చనిపోయిన వెంటనే భార్యకి పెన్షన్ ఇచ్చే ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని టిడిపి నాయకులు పిక్కి గంగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, వాసపల్లి శివాజీ, మౌనిక, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కోడ మహేష్ కరుణ, పాల్గొన్నారు.

## గ్రామాల్లోకి వేకువ జామున అధికారులు సంతోషం వ్యక్తం చేసిన పింఛన్ దారులు



నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏప్రిల్ నెలకు సంబంధించి పింఛన్ పంపిణీ కార్యక్రమా లలో భాగంగా ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో నూటికి నూరు శాతం ఒక్కరోజే పూర్తి చేయాలనే ఏకైక లక్ష్యంతో మంగళవారం వేకువ జామునే పింఛన్ దారుల ఇండ్ల వద్దకు చేరుకున్నారు. పలు గ్రామాల్లో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, టెక్నికల్ సిబ్బందితో కలిసి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పింఛన్ పంపిణీ నేరుగా పరిశీలిం చారు. అధికారులు ఉదయాన్నే పింఛన్ సొమ్మును అందజేసేందుకు ఇండ్ల వద్దకు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ పలువురు కార్యదర్శులు కలిసి ఎప్పటికప్పుడు పింఛన్ పంపిణీ విషయాన్ని పరిశీలిస్తూ పలు సూచనలు అందజేశారు. ఇన్చార్జి ఈవో పిఆర్‌డి మజ్జి శ్రీనివాసరావు, ఏపీఎం కే. శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, అంగన్వాడి, సచివాలయ సిబ్బందితోపాటు కార్యదర్శులు సిహెచ్. జయప్రకాష్ ,పివిపి రాజశేఖర్ ,నర్సింగరావు తదితరులు ఉన్నారు.



## నేటి నుంచి ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ

అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



పౌర్ణమి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2 నుండి 28 వరకు ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కేకే వి ఏ నారాయణరావు తెలిపారు. కళ్యాణి నర్సింగ్ హోమ్ మేడ పైన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పౌర్ణమి సేవా సంస్థ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ ఇవ్వబడుతున్నట్లు ఆయన తెలిపారు. 17 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ శిక్షణ అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ కు అతి చేరువలో ఉన్న కళ్యాణి నర్సింగ్ హోమ్ మేడ పైన 12 మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులతో ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థిని విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులని ఈ అర్హత ఉన్నవాళ్లంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని డాక్టర్ నారాయణరావు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పౌర్ణమి సేవా సంస్థ అధ్యక్షులు బుద్ధ సోమేశ్వరరావు, కార్యదర్శి బొడ్డేడ కాశి, కోశాధికారి మొల్లి నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు ఆది కోటి తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవలు చిరస్మరణీయం : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



అనకాపల్లి ఎస్.బి డీఎస్పీగా పదవీ విరమణ పొందిన బి.అప్పారావు, ఉషారాణి దంపతులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఘనంగా సత్కరిం చారు. పట్టణంలోని సన్ క్యాస్టల్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో డీఎస్పీ కుటుంబ సభ్యులు, పోలీస్ శాఖ అధికారులు, స్నేహితులు, సహచరులు పాల్గొని ఆయన సేవలను ఘనంగా కొనియాడారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "మీ అంకితభావం, పట్టుదల, నిబద్ధత, విధేయత పోలీస్ శాఖకు గొప్ప మార్గదర్శకమని, మీరు సమర్థవంతంగా నిర్వహించిన విధులు మా అందరికీ ఆదర్శప్రాయంగా ఉంటాయి," అని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, కుటుంబంతో ఆనందంగా గడపాలని సూచించారు. పోలీస్ శాఖ నుంచి అవసరమైన అన్ని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమయానికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అప్పారావు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించి, అనేక కీలక బాధ్యతలు నిర్వర్తించారని, ఆయన సమర్థత, నిబద్ధత, సేవాతత్పరత, నైపుణ్యాలను కొనియాడారు. జిల్లా అదనపు ఎస్పీలు మాట్లాడుతూ, "మీరు పోలీస్ శాఖ లక్ష్యాలను నెరవేర్చడంలో అత్యుత్తమ కృషి ప్రదర్శించారు. మీ సహాయ సహకారంతో పోలీస్ శాఖకు గొప్ప పేరు తెచ్చారు," అని అన్నారు. పదవీ విరమణ పొందిన బి.అప్పారావు మాట్లాడుతూ "ఈ విధంగా ఘనంగా వీడ్కోలు పలకడం, సత్కరించడం మా జీవితంలో మరుపురాని సంఘటనని, పోలీస్ శాఖలో చేసిన సేవలను గుర్తుంచుకుని మా సేవలను స్మరించుకోవడం ఆనందదాయకం," అని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తో పాటు రిటైర్డ్ ఎస్పీ రవివర్మ, అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, మహిళా పోలీస్ డీఎస్పీ ఇ.శ్రీనివాసు, ఏవో ఏ.రామ కుమార్, సిఐలు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మీ, జిల్లాలోని ఇతర సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

## గునుపూడిలో పింఛన్లు పంపిణీ

నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం మొదటి రోజు అందజేసిన పింఛన్లను మండలంలోని గునుపూడి గ్రామంలో సర్పంచ్ ఐనంపూడి చిన్న పేర్రాజు (బాబు) చేతుల మీదుగా కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. ఈ పింఛనుదారులతోపాటు నూతనంగా మంజూరైన వారికి సంబంధించిన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేష్ ,అయినంపూడి సురేష్ రాజు, వార్డు సభ్యులు వర్మ బాబు ,సురేష్, జి. శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ అనుమానస్పద మృతి పై విచారణ చేపట్టండి

### హెూం మంత్రి అనితను కలిసిన పాస్టర్లు!



నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ప్రపంచ సువార్తకులైన పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ అనుమానాస్పద మృతి పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి న్యాయం చేయాలని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కు పాస్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ముందుగా నక్కపల్లిలో మంత్రి అనిత క్యాంప్ కార్యాలయం వద్ద హెూం మంత్రిని కలిసిన రాష్ట్ర పాస్టర్ల యూనియన్ నాయకులు ప్రవీణ్ పగడాల కేసు విషయంలో హెూం మంత్రితో పలు అంశాలపై చర్చించారు. స్పందించిన మంత్రి అనిత పాస్టర్లు తో మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కేసు విషయంలో ఉన్నత స్థాయి పోలీస్ అధికారులచే లోతుగా విచారణ చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు అణువణువు పరిశీలించడం జరిగిందని, రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో రిపోర్ట్ రానున్నదని చెప్పారు. ప్రవీణ్ పగడాల అంటే మాకు గౌరవమేనని ప్రతీరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కేసు కోసం ఆరా తీస్తున్నారని అన్నారు. పాస్టర్లు మాట్లాడుతూ కొంతమంది కావాలనే ఈ కేసు విషయంలో రాజకీయం చేస్తున్నారని మతవిద్వేశాలు రెచ్చకొట్టడానికి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందించిన ఆమె సోషల్ మీడియాలో మతపరమైన విద్వేశాలు రచ్చగొట్టే వారిపై దృష్టి పెట్టామని హెూం మంత్రి అనిత చెప్పారు. ఈ కేసు విషయం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రతి క్షణము పనిచేస్తుందని అన్నారు. ఆమెను కలిసిన వారిలో పలువురు పాస్టర్ సంఘం నాయకులు ఉన్నారు.



## మహిళ శిశు సంక్షేమ సాధికారత నోటిపికేషన్‌లో ఆదివాసులకు తీవ్ర అన్యాయం

### ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాలదేవ్

అరకులోయ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



షెడ్యూల్ ఆదివాసీ అల్లూరి సీతారామరాజు జిల్లాలో మహిళ ,శిశు సంక్షేమ శాఖ విడుదల చేసిన నోటిపికేషన్‌లో ఆదివాసులకు ఒక పోస్టు కూడా కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మండి పడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడారు. జిల్లా మహిళ, శిశు సంక్షేమ సాధికారత కార్యాలయం అల్లూరి సీతారామరాజు జిల్లా మిషన్ వాత్సల్య నందు మంజూరైన పోస్టులకు గిరిజనేతరులతో భర్తీకి నోటిపికేషన్ జారీ చేశారని, ఆదివాసులకు ఒక పోస్ట్ కూడా కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేశారని తక్షణమే నోటిపికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా పిల్లల రక్షణ అధికారి విభాగంలో సోషల్ వర్కర్( 1) అవుట్ రీచ్ వర్కర్( 1 ) ప్రత్యేక దత్తత ఏజెన్సీ (ఎస్ఎస్ఎ): విభాగంలో మేనేజర్, కోఆర్డినేటర్ (,1) డాక్టర్ పార్ట్ టైమ్ 1అయాస్ పోస్టులో ఒక్కటి కూడ ఆదివాసి గిరిజనులకు కేటాయించలేదన్నారు. మిషన్ శక్తి ఆధ్వర్యంలో వన్ స్టాప్ సెంటర్లో పని చేయుటకు మానసిక సామాజిక సలహాదారు (స్త్రీ) 1 బహుళ ప్రయోజన సిబ్బంది / కుక్ (మహిళ) 1 సెక్యూరిటీ గార్డ్/నైట్ గార్డ్ (మహిళ)1 పోస్టులో పూర్తి గా కాంట్రాక్ట్ పద్ధతి పని చేయుటకు నోటిఫికేషన్ విడుదల చేశారని, ఈ నోటిఫికేషన్‌లో ఆదివాసులకు ఒక్క పోస్టు కూడా లేకపోవడం చాల దారుణమని పేర్కొన్నారు. ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసీలతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేసారు.

## పాడేరు పట్టణంలో అమలులోకి వచ్చిన ప్లాస్టిక్ నిషేధం

### షాపుల్లో ఉన్న ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం



పాడేరు, ఏప్రిల్1, ప్రభాతవార్త

ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం నుండి ప్లాటిక్స్ కవర్లు నిషేధం అమలు జరుగుతుండటంతో కలెక్టర్ ఆదేశాలు మేరకు పాడేరు. పట్టణం అంబేద్కర్ జంక్షన్ నుంచి వివిధ హెూటళ్ళు, దుకాణాలు,కిరాణా షాపులు, టీ స్టాల్స్, బట్టలు షాపులు వద్ద రెవెన్యూ సిబ్బంది తనిఖీలు నిర్వహించి వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుంటున్నారు. కొన్ని షాపులకు జరిమానా కూడా విధించారు..ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నందున షాపుల యజమానులు ప్లాస్టిక్ కవర్లను వాడకం నిలిపీ వేయాలని లేదంటే ఇకమీదట షాపుల యజమానులు ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే జరిమానా విధిస్తామని రెవెన్యూ సిబ్బంది హెచ్చరించారు. ప్లాస్టిక్ నిషేధంపై కూడా వర్తకులను అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో పాడేరు ఈఓపీఆర్డీఓ అర్ వైఎస్ రమేష్, పాడేరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్, విఆర్ఓ లువెంకటలక్ష్మి, రామునాయుడు,రవి కుమార్, రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.50.25 లక్షల వ్యయంతో తాగునీటి తొట్టెల నిర్మాణం : జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు, ఏప్రిల్1, ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జిల్లాలో రూ. 50లక్షల 25 వేల వ్యయంతో పశువులకు తాగునీటి తొట్టెలను నిర్మిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేసారు. స్థానిక కుమ్మరి పుట్టు గ్రామం వద్ద పశువుల మంచినీటి తొట్టెల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంపద పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పశువులకు వేసవిలో తాగు నీటి ఎద్దడి రాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పశువుల తాగునీటి తొట్టెల నిర్మాణం చేపట్టామన్నారు. జిల్లాకు 150 నీటి తొట్టెలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పాడేరు మండలం లో 6 మంచి నీటి తొట్టెలను నిర్మిస్తున్నామన్నారు. ఒక్కొక్క మంచినీటి తొట్టెకు రూ. 33,550ల వ్యయం చేస్తామన్నారు. తాగునీటి తొట్టెల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఉపాధి హామీ పథకం అధికారులను ఆదేశించారు. నిర్మాణాలలో తగిన నాణ్యతలు పాటించాలని చెప్పారు. పశువులు నీళు తాగడానికి అనువుగా ఉండే విధంగా నిర్మాణాలు జరగాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, ద్వమా పి.డి. డా. విద్యాసాగర్, ఎంపిటిసి వరలక్ష్మి, స్థానిక నేతలు బొర్రానాగరాజు, బొర్రా విజయరాణి ఉపాధి హామీ ఎపిడి శ్రీనివాస నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో శిశువులు చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

### చిన్నపిల్లల వైద్య నిపుణురాలు ప్రభావతి



చింతపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

వేసవికాలంలో శిశువులు, చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని స్థానిక ఆసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రభావతి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎండ వేడిమి కారణంగా పెద్దవారిలోనే గాక శిశువులు, చిన్నారులలోను ఉష్ణతాపం అధికంగా ఉంటుందన్నారు. దీనివలన పలు ఆరోగ్య సమస్యలు ప్రభలే అవకాశం లేకపోలేదన్నారు. శిశువులు, చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉదయము సాయంత్రం వేలల్లో కాచే ఎండ పరవాలేదు కానీ మధ్యాహ్నం వేళలో కాచే ఎండ వలన వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు. ఈ సమయంలో పిల్లలను ఆడుకునేందుకు బయటకు పంపరాదన్నారు. అధిక ఉష్ణోగ్రతలో తిరగడం వలన పిల్లలలో కళ్ళు తిరగడం, వాంతులు, విరోచనాలు తదితర సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో పిల్లలకు కొబ్బరి నీళ్ళు, నిమ్మకాయ రసం కలిపిన నీళ్లు, బార్లీ వంటి ద్రవ పదార్థాలు వాడడం వలన శరీర ఉష్ణోగ్రత సక్రమంగా ఉంటుందన్నారు. ఎండ వేడిమీ ఎక్కువగా ఉన్న సమయంలో పిల్లలను ఫ్యాన్ల క్రింద, చల్లని ప్రదేశాలలో ఉంచాలన్నారు. వేసవికాలంలో లభించే పుచ్చకాయలు ఎక్కువగా తీసుకోవడం వలన మంచి ఫలితం ఉంటుందన్నారు. వడదెబ్బ తగిలేటట్లు అనుమానం ఉంటే తక్షణమే సమీపంలోని ఆసుపత్రులలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందాలని ఆమె సూచించారు.

## జనసేన పార్టీలో భారీ చేరికలు

హుకుంపేట, ఏప్రిల్1 ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం రాప పంచాయతీ కె తాడి పుట్టు గ్రామంలో జనసేన పార్టీ మండల సంయుక్త కార్యదర్శి జన్ని లింగన్న ఆధ్వర్యంలో మంగళవారం జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం గ్రామంలోని సుమారు ముప్పై మందికి పైగా అరకు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చెట్టి చిరంజీవి,మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్ సమక్షంలో జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క జనసైనికుడు కృషి చేయాలని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియపరచాలని. అతి త్వరలో మేనిఫెస్టో లోని ఇచ్చిన హామీలు అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని. ప్రజలు గమనించాలని కోరారు, మండల అధ్యక్షులు కోటేశ్వరరావు పడాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు, రాష్ట్ర ఖజానా లూటీ తప్ప అభివృద్ధి అనేదే లేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు తీర్చడమే కాకుండ అభివృద్ధి, సంక్షేమం రెండు సమన్వయంతో బాధ్యతగా ముందుకు నడుపుతుందని అన్నారు.అలాగే వేసవిలో పశువులకు తాగునీటి కుండీలు నిర్మాణం, పి4 వంటి అంశాలపై ఏకాతాటికి తీసుకొచ్చేల ప్రణాళిక చేయడం,ఉప ముఖ్యమంత్రి చొరవతో నేడు పల్లె పండగ వాతావరణంలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శోభ రాంబాబు దొర, బూడిద నాగరాజు, కార్యదర్సులు శరభ ప్రసాద్, డుంబేరి చిరంజీవి, జన్ని సతీష్, పాంగి నరసింగరావు, మజ్జి రామకృష్ణ, బాకూరు కామేశ్వరరాజు, జనసైనికులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విడిది గృహాల ఏర్పాటుతో ఉపాధి

డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ దినేష్కుమార్ పర్యాటకులకు ఆహ్లాదం కలిగేలా విడిది గృహాలను ఏర్పాటు చేసుకుంటే ఉపాధికి ఊతమిచ్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ దినేష్కుమార్ పీటీజీ గిరిజనులకు సూచించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన్యం పర్యటన నేపథ్యంలో పోతంగి పంచాయతీ పీటీజీ గ్రామం పెదపాడు, కోసంగి గ్రామాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించనున్న బహిరంగ సమావేశానికి స్థల పరిశీలనతోపాటు జాతీయ రహదారికి అనుకుని వాలీబాల్ మైదాన ప్రాంగణంలో వాహనాల నిలుపుదల స్థలాన్ని పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా ఎస్పీ అమిత్బర్దర్తో కూడిన ఉన్నత యంత్రాంగం సందర్శించారు. పెదపాడులో జన్మన్ గృహ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో ఆయన మాట్లాడారు. గృహాలను త్వరితగతిన నిర్మించుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాలన్నారు. పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారికి అనుకుని ఉన్న ఈ గ్రామంలో జన్మన్ గృహాలు నిర్మితమయితే పాత ఇళ్లకు సొబగులు కల్పించి స్థానికంగా ఉపాధి కల్పించుకుంటే ఆదాయాన్ని పెంపొందించుకుంటారని గిరిజనులకు సూచించారు. కోసంగి గ్రామంలో తాగునీటి సౌకర్యం లేక గెడ్డ నీటితో అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు విన్నవించారు. స్పందించిన ఆయన తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఇన్చార్జి తహసీల్దార్ ముజీబ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల తాగునీటి తొట్ల నిర్మాణానికి శంకుస్థాపన

కొయ్యూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ఏపీడి లాలం సీతయ్య, ఏపీఓ అప్పలరాజు నేతృత్వంలో మంగళ వారం మండలంలోని కొయ్యూరులో సర్పంచ్ మాకాడ బాలరాజు, టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, బిజెపినేత మేడిబోయిన చక్రరావు చేతుల మీదుగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ– మండలంలో 21 పంచాయతీల్లో ఈ పశువుల నీటి తొట్లను నిర్మిస్తున్నట్టు, ఒక్కో నీటి తొట్టికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.33 వేలు చొప్పున నిధులను మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మేడి బోయిన సత్తిబాబు, జీలకర్ర శ్రీను, నేమాని సత్యనారాయణ, వంజరి సన్యాసిరావు, పంచాయతీ కార్యదర్శి నాయుడు, వీఆర్పీ ధమంతి కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు జడ్డంగిలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఏప్రిల్ రెండో తేదీ బుధవారం జడ్డంగి గ్రామంలో గ్రామపెద్దలు సహకారంతో నియోజకవర్గ స్థాయి శ్రీశ్రీశ్రీ భ్రమరంభికా మల్లిఖార్జునస్వామి మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబిస్తున్నట్లు యువకులు తెలిపారు. సుమారు 40 రోజులు పాటు ఈ టోర్నమెంట్ జరుగుతుందని అన్నారు. విన్నర్‌కు రూ.40 వేలు, రన్నర్‌కు రూ. 20 వేలు ప్రైజ్ మనీ, షీల్డ్ ఇవ్వనున్నామని యువకులు వెల్లడించారు.

## ఉచితంగా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కొరకు కోచింగ్:

పాడేరు, ఏప్రిల్1, ప్రభాతవార్త

పాడేరు జి.యం.ఆర్.పాలిటెక్నిక్ ఆధ్వర్యంలోఉచితంగా పాడేరుజి.యం.ఆర్.పాలిటెక్నిక్ఆధ్వర్యంలో ఉచితంగా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం కోచింగ్ ఇవ్వనునట్లు ప్రిన్సిపాల్ డా.కే.సుజాత, మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ నెల రెండవ తేదీ నుంచి ఉదయం 9.30 నుంచి మద్యాహ్నం 12.30 గంటల వరకు నిపుణులైన అద్యపకులతో శిక్షణ ఇప్పిస్తునట్లు ఆమె తెలిపారు, కోచింగ్ మెటీరియల్ ఉచితంగా ఇవ్వ నున్నామని మరిన్ని వివరాలకు 7382191203, 9490491157, 8309393981, సంప్రదించాలని ప్రిన్సిపాల్ సుజాత కోరారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KASIREDDI VARUN KUMAR S/O KASIREDDI VENKATESWARA RAO previously called KASIREDDY VARUN KUMAR R/O 29-13-6/2, GF-2 VICEROY VILLA, LALITHA COLONY, VIZAG now changed my name from KASIREDDY VARUN KUMAR to KASIREDDI VARUN KUMAR Henceforth I will be called as KASIREDDI VARUN KUMAR for all purposes.
(Ro.No.48978)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఎంవీపీ, మిథిలాపురి కాలనీలను ధీటుగా జీఎస్ అగ్రహారం లే అవుట్

### 9 ఏళ్ల సమస్యకు పరిష్కారం -భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆనందపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ఎం.వి.పి. కాలనీ, మధురవాడ మిథిలాపురి లే అవుట్లకు ధీటుగా మండలంలోని రామవరం పంచాయతీ గంగసాని అగ్రహారం లే అవుట్ను అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఫలసాయాన్ని సైతం వదులుకుని 245 ఎకరాల భూములిచ్చిన రైతుల 9 ఏళ్ల ఎదురు చూపులకు తెరపడిందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో రైతులు, వి.ఎం.ఆర్.డి.ఎ. అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ హైవే నుంచి లే అవుట్‌కు 80 అడుగుల రోడ్డును నిర్మించాలని అధికారులకు సూచించారు. ఎన్నో ఏళ్ల క్రితం భూములు ఇచ్చి దాని ద్వారా రావాల్సిన లబ్ధి కోసం ఓపికగా ఎదురుచూస్తున్న రైతులకు మరింత లాభం కలిగేలా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మున్సిపల్ మంత్రి పి. నారాయణ తనకు చెప్పారన్నారు. గూగుల్, టీసీఎస్ వంటి అనేక అత్యున్నత సంస్థలు విశాఖకు రానున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో నివేశన స్థలాలకు డిమాండ్ పెరుగుతుందని చెప్పారు. భవిష్యత్ లో ల్యాండ్ పూలింగ్ చేసినప్పుడు ప్రజలకు నమ్మకం కలిగించేలా రైతులకు త్వరితగతిన స్థలాలను అందించాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సమస్యను గాలికి వదిలేసిన నేపథ్యంలో తక్షణమే సర్టిఫికెట్లు జారీ చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన లే అవుట్ అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని కోరారు. వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ 2016 లో గృహ నిర్మాణం కోసం తీసుకున్న 245 ఎకరాల్లో 85 ఎకరాలను ప్రాథమికంగా 6 నుంచి 9 నెలల్లో లే అవుట్ వేసి రైతులకు కేటాయిస్తామని ప్రకటించారు. ఒకట్రెండు నెలల్లో ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేస్తామని తెలిపారు. 25 ఎకరాల ఉన్న డి.ఫారం భూములకు 450 గజాల చొప్పున కేటాయించాలని ప్రభుత్వానికి లేఖ రాశామని, సర్వే సవరణలు కూడా సరి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుల తరపున రామవరం సర్పంచ్ ఎర్రరాజు, కె. శ్రీకాంత్ వర్మ, అగరపు దేముడు బాబు మాట్లాడారు. వి.ఎం.ఆర్.డి.ఎ. చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలతో తస్మాత్ జాగ్రత్త

### ఈజీ మనీ సంపాదించాలనే కోరిక ఉన్న వారే లక్ష్యం -పోలీస్, సీబీఐ, ఈడీ, ఇన్‌కంటాక్స్, కస్టమ్స్ అధికారులమంటూ బెదిరింపులు -అప్రమత్తతతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట -1930కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయండి -విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చీ



విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

టెక్నాలజీ పెరుతున్న తరుణంలో కొత్త తరహా మోసాలు వెలుగుచూస్తు న్నాయి. ఇందులో ప్రధా నంగా చెప్పుకోదగ్గది సైబర్ ఫ్రాడ్. ఇటీవల కాలంలో ఇలాంటి మోసాలు చాలా ఎక్కువైపోయాయి. బాధి తులు మోసం చేయడానికి సైబర్ మోసగాళ్లు పలు రకాల టెక్నిక్‌లతో అమాయ కులను బురిడీ కొట్టిస్తున్నా రు. ఈజీగా మనీ సంపాదించాలనే కోరిక ఉన్న వారే లక్ష్యంగా సైబర్ క్రిమినల్స్ రెచ్చిపోతున్నారు. ఈ తరహాలోనే సరికొత్త పంథాలను ఎంచుకుంటున్నారు. ముఖ్యంగా సామాన్యుల బలహీనతలు అస్త్రంగా చేసుకొని మాయ గాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. పోలీసులు, సీబీఐ, ఈడీ, ఇన్‌కంటాక్స్, కస్టమ్స్ అధికారులమని భయ పెట్టడంతో కేసుల్లో ఇరుక్కుంటామని అనేక మంది భయపడి డబ్బులు పోగొట్టుకొంటున్నారు. ఈ సైబర్ నేరస్తుల ఉచ్చులో చిక్కుకొన్న వారిలో ఉన్నత విద్యావంతులు, విశ్రాంతి ఉద్యోగులే అధకంగా ఉన్నట్టు గణాం కాలు చెబుతున్నాయి. కొత్తగా డిజిటల్ అరెస్టు పేరిట సైబర్ క్రిమినల్స్ బాధితులను బయపెట్టి భారీ మొత్తం లో కాజేస్తు.. అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. పౌరుల సెల్‌ఫోన్ నెంబర్, ఆధార్, పాన్‌కార్డు, బ్యాంకు ఖాతాలు, డెబిట్, క్రెడిట్‌కార్డుల వివరాలు మాయగాళ్లు చేతికి చేరాయి. ఫోన్‌కాల్‌లో తమ ఆధార్, ఇంటి చిరు నామా చెప్పగానే బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. కుటుంబ సభ్యుల వివరాలు, వారి విద్యార్హతలు వివరిస్తుంటే అట్నుంచి వచ్చే మాటలు నమ్ముతున్నారు. తమ డేటా చోరీ చేసి మోసం చేస్తున్నారని తెలుసుకోలేకపోతున్నారు. ఈ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వాలు అలర్ట్ చేస్తున్నాయి.

### అప్రమత్తతతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

ప్రస్తుతం అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని సైబర్ నేరస్తుల వలలో పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి తెలిపారు .అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టొద్దన్నారు . ఎవరో చెప్పిందని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోవద్దన్నారు. మీరు పెట్టుబడి పెట్టండి, మీ బంధు మిత్రులతో పెట్టుబడి పెట్టించి అధిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరిత మైనదని గ్రహించండి అని ప్రజలకు తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించాలని అన్నారు. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు,మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని వేధింపులకు గురి చేస్తారని అన్నారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు,క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పాలని, 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుంచి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇన్‌స్టాగ్రామ్‌లో కానీ ఫేస్బుక్‌లో కానీ వీడియో కాల్ చేసి ఫోటోలను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము, ఫోటోలు పంపిస్తాం, యూట్యూబ్‌లో అప్లోడ్ చేస్తామని ఇబ్బంది పెడుతున్నారన్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కజేస్తారని అన్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలు మీరు జాగ్రత్తగా ఉండండి తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించండి అని కోరారు.



పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న టిడిపి ముఖ్య నాయకులకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, అమలకంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, బొందు కాశీ విశ్వనాథ్, కోన నరసింహమూర్తి లతోపాటు మిగతా వారికి సభ్యత్వ కార్డులను అందజేసిన దృశ్యం. (నక్కపల్లి- ప్రభాతవార్త)

## దుర్గమ్మ గుడిలో చోరీ కేసు నమోదు



నక్కపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివారు మన బాలబానిపాలెం దుర్గమ్మ ఆలయంలో సోమ వారం అర్ధరాత్రి దుండగుడు చోరీకి పాల్పడ్డాడు. చోరీకి పాల్పడినప్పటికీ ఆ హుండీ లో డబ్బులు లేకపోవడంతో కొంగు తిన్నారు. సోమవారం ఉదయమే హుండీలోని డబ్బు లు గ్రామస్తులు తీసేశారు. యధావిధిగా పూజారి బుజ్జి మంగళవారం ఉదయం ఆలయం తలుపులు తెరిచి ఉండడంతో స్థానికులకు సమాచారం అందజేశాడు ఆ సమాచారం మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఐ కే. కుమార స్వామి క్లూస్ టీంపంపించి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాలు నిందితుడి చిత్రం ఉంది.

## పోస్కో చట్టంపై గీతం ఎన్ఎస్ఎస్ అవగాహన

విశాఖపట్నం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త





లైంగిక దాడుల నుంచి బాలలను కాపాడటానికి నిర్ధేశించిన పోస్కో చట్టం పై గీతం జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాఠశాలలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి.రెడ్డి నేతృత్వంలో గీతం న్యాయ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనంద మార్గ్ బాలల వసతి గృహంలో జరిగిన కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ప్రతిమ పాల్గొని బాలలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంటే ఏమిటి, చిన్న పిల్లల పట్ల జరుగుతున్న లైంగిక దాడుల నుంచి ఏ విధంగా రక్షించుకోవాలి, సమస్య ఎదురైన పుడు ఎవరి సహాయం తీసుకోవాలి అనే అంశాలను వివరించారు. బాలలకు చిత్రరూపంలో ఉన్న వర్క్ షీట్లను అం దించి అవగాహన కలిగించారు. వీటితో పాటు వసతిగృహంలోని బాలలకు పోషకాహారం, శారీరక పరిశుభ్రత ప్రాధాన్యతను తెలియజేయడంతో పాటు పలు ఆహర పదార్థాలు అందించారు. గీతం న్యాయ కళాశాల విద్యార్థినుల ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమాన్ని సహితం నిర్వహించి బాలలను ఆకట్టుకోవడం విశేషం.

### పదేళ్ల క్రితం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన

## ఏడు సంవత్సరాల బాలిక వేపాడ దివ్య హత్య కేసులో నిందితునికి మరణశిక్ష

### మహిళలపై నేరాలకు సంబంధించి గడచిన 8 నెలల్లో 97 నేరాలకు శిక్షలు : డీజీపీ హరీష్ కుమార్ గుప్తా





అనకాపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

పదేళ్ల క్రితం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏడు సంవత్సరాల బాలిక వేపాడ దివ్యను అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితునికి మరణశిక్ష మరియు పది వేల రూపాయల జరిమానాను అనకాపల్లి జిల్లా, చోడవరం అదనపు జిల్లా న్యాయమూర్తి విధించారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే.... వేపాడ మురుగన్, ధనలక్ష్మి దంపతులు బ్రతుకు తెరువు నిమ్మిత్తమై అనకాపల్లి జిల్లా, గొల్లపేట వీధి, దేవరపల్లి గ్రామంలో హెూటల్ నిర్వహించేవారు. వారి ఒక్కగానొక్క కుమార్తె వేపాడ దివ్య(7)స్థానిక ఉషోదయ స్కూల్లో యూకేజీ చదువుకుంటుంది. తాము నిర్వహిస్తున్న హెూటల్లో పనిచేయడానికి ధనలక్ష్మికి వరుసకు సోదరుడయ్యే ప్రకాశం జిల్లా, చీమకుర్తికి చెందిన గుణశేఖర్ సుబ్బాచారి (23) పనికి కుదుర్చు కున్నారు. సుబ్బాచారి పనిలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, విధులను సక్రమంగా నిర్వర్తించకుండా ఇష్టారీతిన వ్యవహరించడంతో ఆయన ప్రవర్తనతో విసిగి వేసారిన ధనలక్ష్మి, మురుగన్ దంపతులు సుబ్బాచారిని పనిలో నుండి తొలగించారు. దీంతో అవమానంగా భావించిన సుబ్బాచారి కక్ష కట్టి వారి కుటుంబం మీద ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశంతో అవకాశం కోసం ఎదురుచూసాడు. 2015 డిసెంబర్ 23వ తేదీన స్కూల్కు వెళ్లి వచ్చిన వేపాడ దివ్య సాయంత్రం నుండి కనపడకుం డాపోయిందని తల్లిదండ్రులు వేపాడ ధనలక్ష్మి, భర్త మురుగన్ సహాయంతో దేవరపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి ఎవరిమీదన్నా అనుమానం ఉందా అని మురుగన్ దంపతులను అడగ్గా.. దివ్య మేనమామ అయిన సుబ్బాచారి పై వారు అనుమానం వ్యక్తం చేసారు. 2015 డిసెంబర్ 24వ తేదీన ఉదయం 6 గంటలకు బిల్లాల మెట్ట వద్ద ఓ బాలిక మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచార మిచ్చారు. బాలిక మృతదేహంపై కత్తితో కోయబడిన గాయాలున్నట్లు పోలీసులు గుర్తించారు. చనిపోయిన బాలికను దివ్యగా గుర్తించి. సుబ్బాచారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా దివ్యను తానే హత్య చేసినట్లు నేరాన్ని ఒప్పుకొన్నాడు. 23వ తారీఖున దివ్య చదువుకుంటున్న ఉషోదయ స్కూల్ దగ్గరికి వెళ్లి, దివ్య చేతిలో 20 రూపాయలు పెట్టి గారెలు కొనుక్కోమని, అక్కడనుండి చిన్నారి దివ్యను రైవాడ జలాశయం సమీపంలోని బిల్లలమెట్ట కొండ వద్దకు తీసుకువెళ్లి పగలకొట్టిన బీరు సీసాతో పీక కోసి హత్య చేసినట్లు నిందితుడు సుబ్బాచారి పోలీసుల వద్ద నేరం ఒప్పుకున్నాడు. నిందితుడు సుబ్బాచారిపై గతంలో ఒంగోలులో వాహన దొంగతనం కేసు నమోదు అయి ఉంది. ఈ కేసును విచారణ జరిపిన చోడవరం, 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి కే.రత్నకుమార్ బాలిక హత్యకు కారణమైన నిందితునికి దోషిగా నిర్ధారిస్తూ మరణశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసును చేధించి, న్యాయస్థానం ముందు పటిష్టమైన సాక్షాధారాలు ఉంచి నిందితునికి ఉరి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అభినందించారు. మహిళలపై నేరాలకు సంబంధించి గడచిన 8 నెలల్లో 97 నేరాలకు శిక్షలు పడ్డాయని అందులో 04 నేరాలకు 25సం.ల జైలు శిక్ష, 22 నేరాలకు జీవిత ఖైదు, 17 నేరాలకు 20 సంవత్సరాల జైలు శిక్ష 4 నేరాలకు 10 సంవత్సరాల జైలు శిక్ష, 50 నేరాలకు 07సం.ల జైలుశిక్షలు పడ్డాయని డీజీపీ వెల్లడించారు. మహిళలు, చిన్నారులపై హత్య, అత్యాచారాలకు పాల్పడేవారి పట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని డీజీపీ హెచ్చరించారు.

## ఎంవీపీ, మిథిలాపురి కాలనీలను ధీటుగా జీఎస్ అగ్రహారం లే అవుట్

### 9 ఏళ్ల సమస్యకు పరిష్కారం : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆనందపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

ఎం.వి.పి. కాలనీ, మధురవాడ మిథిలాపురి లే అవుట్ లకు ధీటుగా మండలంలోని రామవరం పంచాయతీ గంగసాని అగ్రహారం లే అవుట్ ను అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఫలసాయాన్ని సైతం వదులుకుని 245 ఎకరాల భూములిచ్చిన రైతుల 9 ఏళ్ల ఎదురు చూపులకు తెరపడిందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో రైతులు, వి.ఎం.ఆర్.డి.ఎ. అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ హైవే నుంచి లే అవుట్ కు 80 అడుగుల రోడ్డును నిర్మించాలని అధికారులకు సూచించారు. ఎన్నో ఏళ్ల క్రితం భూములు ఇచ్చి దాని ద్వారా రావాల్సిన లబ్ధి కోసం ఓపికగా ఎదురుచూస్తున్న రైతులకు మరింత లాభం కలిగేలా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మున్సిపల్ మంత్రి పి. నారాయణ తనకు చెప్పారన్నారు. గూగుల్, టీసీఎస్ వంటి అనేక అత్యున్నత సంస్థలు విశాఖకు రానున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో నివేశన స్థలాలకు డిమాండ్ పెరుగుతుందని చెప్పారు. భవిష్యత్ లో ల్యాండ్ పూలింగ్ చేసినప్పుడు ప్రజలకు నమ్మకం కలిగించేలా రైతులకు త్వరితగతిన స్థలాలను అందించాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సమస్యను గాలికి వదిలేసిన నేపథ్యంలో తక్షణమే సర్టిఫికెట్లు జారీ చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన లే అవుట్ అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని కోరారు. వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ 2016 లో గృహ నిర్మాణం కోసం తీసుకున్న 245 ఎకరాల్లో 85 ఎకరాలను ప్రాథమికంగా 6 నుంచి 9 నెలల్లో లే అవుట్ వేసి రైతులకు కేటాయిస్తామని ప్రకటించారు. ఒకట్రెండు నెలల్లో ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేస్తామని తెలిపారు. 25 ఎకరాల ఉన్న డి.ఫారం భూములకు 450 గజాల చొప్పున కేటాయించాలని ప్రభుత్వానికి లేఖ రాశామని, సర్వే సవరణలు కూడా సరి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుల తరపున రామవరం సర్పంచ్ ఎర్రరాజు, కె. శ్రీకాంత్ వర్మ, అగరపు దేముడు బాబు మాట్లాడారు. వి.ఎం.ఆర్.డి.ఎ. చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



### తైవాన్ ఆర్టిస్టిక్ రోలరు స్కేటింగ్ ఓపెన్ కాంపిటీషన్లో

## చైత్రదీపిక ప్రతిభా ప్రదర్శన

### అభినందించిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం,ఏప్రిల్ 1,ప్రభాతవార్త

తైవాన్లో ఈ నెల 24వ తేదీ నుండి 30వ. తేదీ వరకు జరిగిన తైవాన్ ఆర్టిస్టిక్ రోలడు స్కేటింగ్ ఓపెన్ కాంపిటీషన్లో నర్సీపట్నంకు చెందిన పెదిరెడ్ల కృష్ణబ్బాయి మనవరాలు కుమారి పి. చైత్రదీపిక భారత జట్టు తరపున పలు విభాగాల్లో ప్రాతినిధ్యం వహించి విశేష ప్రతిభను కనబరిచింది. పెయిర్ (చైత్రదీపిక - కైవల్య) విభాగంలో బంగారు పతకం, ఇన్లైన్ విభాగంలో కాంస్య పతకు, కపుల్ డాన్స్ (చైత్రదీపిక -కైవల్య) విభాగంలో రజత పతకం సాధించి, భారతదేశం తరపున పోటీ ఇచ్చిన ఆరు దేశాలకు దీటుగా నిలిచి మూడు పతకాలు సాధించింది. ఈ సందర్భంగా పి.చైత్రదీపిక నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసి తైవాన్లో తన స్కేటింగ్ విజయాలను వివరించింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు చైత్రదీపికను అభినందించి భవిష్యత్తులో మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. నర్సీపట్నం చెందిన చైత్రదీపిక తైనా రోలర్ స్కేటింగ్లో పతకాలు సాధించడం ఆంధ్రప్రదేశ్ కే గర్వకారణం అని చాలా సంతోషంగా ఉందని అన్నారు. అంతేకాకుండా మన నర్సీపట్నం కూడా గుర్తింపుని కొనియాడారు. నర్సీపట్నంలో స్కేటింగ్ రింగ్ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఆంధ్ర రాష్ట్రంలో అన్ని క్రీడలకు సబంధించిన క్రీడాకారులు ఉన్నారని గౌరవ స్పీకర్ పేర్కొన్నారు. స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరారు. వ్యాపారవేత్తలు సి.ఎస్.ఆర్ గ్రాంట్ ద్వారా క్రీడాకారుల ఆట స్థలాలను అభివృద్ధి చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారులకు ఒక శాతం కేటాయించి ప్రోత్సహించాలని కోరారు. చైతదీపిక తన అసాధారణ ప్రతిభతో దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు కీర్తి తెచ్చింది. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడా అభిమానులు, స్నేహితులు, ప్రవాస ఆంధ్రులు, కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు. టీమ్ ఇండియా రోలర్ స్కేటింగ్ కోచ్ పి.సత్యనారాయణను ప్రత్యేకంగా అభినందించారు.

## సత్యవరంలో విషాదం.. ఇరువురు మృతి..!

### ఒకనికి తీవ్ర గాయాలు...

నక్కపల్లి, ఏప్రిల్ 1,ప్రభాతవార్త







మండలంలోని గొడిచెర్ల జాతీయ రహదారిపై మంగళ వారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు రైతులు మృతి చెందగా.. ఒక రైతు తీవ్రంగా గాయపడిన సంఘటన.! ఈ రోడ్డు ప్రమాదం విషయం తెలిసిన వెంటనే వారి స్వస్థలమైన పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో విషాదం అలము కుంది..! వివరాలు ఇలా ఉన్నాయి. పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామానికి చెందిన కీర్తి చక్ర రావు, గోళ్ల శివ, కీర్తి రమణలు కలసి నక్కపల్లి మండలం రేబాక వద్ద ఉన్న గూడుపమ్మ వారి గుడి వద్ద జరిగే ఒక కార్యక్రమానికి వేరువేరు ద్విచక్ర వాహనాలతో బయలుదేరారు. చక్ర రావు, శివ లు కలిసి ఒక బండి, రమణ ఒక్కరే కలిసి మరో బండి పైన ప్రయాణం చేశారు. గొడిచర్ల జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి కాకినాడ నుంచి విశాఖపట్నం వెళ్తున్న కియో కారు ఒక్కసారిగా అదుపుతప్పి వారి ఇరువురు వాహనాలపై దూసుకుపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో చక్ర రావు(41), అక్కడికక్కడే మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే సీఐ కుమార్ స్వామి, హైవే పెట్రోలింగ్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన శివ, రమణలను తుని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శివ(45) మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన రమణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరై విలపించారు. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు.! కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సీఐ కే.కుమారస్వామి కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్ఆర్ఇజిఎస్‌లో అద్భుత ప్రగతితో జిల్లా ముందంజ

### పలు అంశాలలో రాష్ట్రంలో మొదటి స్థానం - జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్



పాడేరు,ఏప్రిల్1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎన్ఆర్ఇజిఎస్ కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి, ఉపాధి కల్పన, మరియు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో అద్భుత విజయాలను సాధించిందని, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమిస్తూ, అనేక రంగాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు.

### ఉపాధి కల్పనలో అగ్రగామిగా....

అత్యధికంగా 69,062 కుటుంబాలకు 100 రోజుల ఉపాధిని అందించడం ద్వారా జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించింది. ప్రతి కూలీకి సగటు 74.85 రోజుల పనిని అందించడంతో రాష్ట్రంలో మొదటిస్థానం. హార్టికల్చర్ 10939 ఎకరాలు సాగు చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. నిర్దేశించిన 148 లక్షల పని దినాల లక్ష్యాన్ని అధిగమించి 161 లక్షల పని దినాలను కల్పించడం ద్వారా జిల్లా రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచింది. కూలీలకు సగటు రోజువారీ వేతనంగా రూ. 263.19/- చెల్లించి, రాష్ట్రంలో 8వ స్థానం. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 737.32 కోట్లు ఖర్చు పెట్టగా అందులో %-%రూపంలో వేతనాలు 421.94 కోట్లు - రూపంలో మేటిరియల్ 301.30 కోట్లు - కింద అడ్మిన్ %-% 14.08 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు.

### ప్రభుత్వ ప్రాధాన్యతా పనులలో పురోగతి

'పంట సంజీవని' పనులను 2451 పూర్తి చేసి, రాష్ట్రంలో మొదటి స్థానాన్ని, 13609 ఇంకుడు గుంతలను నిర్మించడం ద్వారా రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించిందని కలెక్టర్ పేర్కొన్నారు. 'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా 55 కట్టెల్ షెడ్స్ నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. పల్లె పండుగలో భాగంగా రూ.250 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు మరియు %ఔదీవీ% రోడ్లను నిర్మించామన్నారు.

### 2025-26 పనుల ప్రణాళిక

పశువుల త్రాగే నీటి తొట్టెలు - 500 పూర్తి చేయాలని, వ్యవసాయ భూముల సంరక్షణకు అత్యంత కీలకమైన పంట సంజీవని మొదటి మూడు నెలలలో 8000 పూర్తి పూర్తి చెయ్యాలని ఆదేశించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సగటు వేతనం రూ.307 వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, కాలువల పూడికతీత పనులు, చెరువుల పూడికతీతపనులు మొదలగు ప్రభుత్వ ప్రాధాన్యతా పనులను మొదటి మూడు నెలల్లోనే పూర్తిచేసే విధంగా పకడ్బందీ ప్రణాళిక రూపొందించి అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీకాకుళం వార్త



## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

కొత్తూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 17 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ప్రభుత్వం పదో తరగతి పరీక్షలు నిర్వహించిన సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హోలీ క్రాస్ క్రిస్టియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు నిర్వహించారు. ఈ పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 1వ తేదీ మంగళవారంతో ముగిసాయి. అయితే స్థానిక పోలీసు సిబ్బంది నేతృత్వంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. పరీక్ష సమయాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్, సిటింగ్ స్క్వాడ్‌లు పలుమార్లు ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్‌లుగా ఎ.గోవిందరావు, బి.వెంకటరమణ, ధర్మాన కృష్ణవేణిలు, డిపార్ట్‌మెంటల్ అధికారులుగా బి.ఈశ్వరరావు, జి.శంకరనారాయణ, కె.వెంకటరావులు వ్యవహరించారు. అలాగే మూడు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల కోసం అన్ని రకాల మౌళిక సౌకర్యాలు కల్పించారు.

## పశువుల దాహార్తి తీర్చేందుకు అధికారులు దృష్టి సారించాలి

పాతపట్నం/కొత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



మండుతున్న వేసవి ఎండలకు త్రాగునీరు దొరకడం కష్టంగా ఉన్న తరుణంలో మూగ జీవాలు త్రాగునీరు పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో పాతపట్నం మండలం బూరగాం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న వేసవి ఎండలు మనుషులకు నీరు దొరకడం కష్టంగా ఉండగా పశువులకు మరింత ఇబ్బందిగా మారుతోందని అన్నారు. ప్రస్తుతం వేసవిలో చెరువులు, కుంటల్లో నీరు అడుగంటడంతో నీటి సమస్య తలెత్తనుంది. గతంలో నిర్మించిన పశువుల తొట్లు అనేక గ్రామాల్లో వృధాగా ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం వేసవిలో పశువుల దాహార్తి తీర్చేందుకు పశువుల తొట్లను ఉపయోగంలోకి తీసుకు వచ్చేలా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరముందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీ కులాల జనగణన చేపట్టాలి : సీతమ్మ యాదవ్

నందిగాం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



రాష్ట్రంలో బీసీ కులాల జనగణన తక్షణమే ప్రభుత్వం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బద్రి సీతమ్మ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ బీసీల జాబితా నిష్పత్తి ప్రకారం ఎవరి కుల జనాభా ఎంతో వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో కూడా వారికి అంత వాటా కల్పించాలని కోరారు. రాష్ట్రంలో బీసీ సబ్‌ప్లాన్ అమలు చేయాలని, ఈ ఏడాది బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి కేవలం 29వేల కోట్లు రూపాయలు మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని, ఈ నిధులు మరింతగా పెంచాలని సీతమ్మ యాదవ్ డిమాండ్ చేశారు. కుల గణన చేయడం బీసీల ప్రధాన డిమాండ్ అని, కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల వ్యతిరేక వైఖరి అవలంభిస్తుందని, పద్ధతి మార్చుకోకపోతే జాతీయస్థాయిలో లక్షలాది మంది బీసీలతో మరింతగా ఉద్యమం చేపడతామని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో దాదాపు 139 దాకా బీసీ కులాలు ఉన్నప్పటికీ కేవలం 10 కులాలకు కూడా చట్టసభలలో ప్రాతినిధ్యం దక్కడం లేదని బద్రి సీతమ్మ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తక్కువ జనాభా ఉన్న అగ్రకులాలే రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నాయని, అధిక జనాభా ఉన్న బీసీలకు స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినప్పటికీ రాజ్యాధికారం దక్కడం లేదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటిష్ హయాంలో జరిగిన ఎన్నికలకు గమనించిన ఆంధ్రాలో కుల రాజకీయాల్లోనూ వెనుకబడిన కులాల చైతన్యం కనిపిస్తుందని, ఇది భవిష్యత్తులో బీసీ ఉద్యమానికి దారి తీసే అవకాశాలు లేకపోలేదని, ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరిచి తక్షణం కుల గణన చేపట్టాలని బద్రి సీతమ్మ యాదవ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం/కొత్తూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



పాతపట్నం మండలం అంతరాబ గ్రామంలో మంగళవారం ఉదయం జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను వివరిస్తూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అలాగే రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇంటి వద్దకే చేరుతాయని ఆయన అన్నారు. పింఛన్ పెంచి ఒకటో తారీఖు సెలవు దినాలు అయితే ముందు రోజే పంపిణీ చేసిన ఘనత దేశ చరిత్రలోనే ఒక్క చంద్రబాబు నాయుడకే చెందుతుందని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద పద్ధతిలో ఆహారంలో మార్పులు

టెక్కలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

శీతాకాలం నుంచి వసంతకాలం (సంధి కాలం)కు మారుతున్నప్పుడు, కాలానుగుణ అనారోగ్య సమస్యలను నివారించడానికి సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్య రక్షణ సాధ్యపడుతుందని ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ మధుమిత కృష్ణన్ అన్నారు. కాలిఫోర్నియా ఆల్మండ్స్ ఆధ్వర్యంలో మారుతున్న కాలం దృష్ట్యా ఆరోగ్య మార్పులపై నిర్వహించిన వర్క్ షాప్‌లో ఆమె మాట్లాడుతూ ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు జీర్ణక్రియను బలహీన పరుస్తాయని, రోగ నిరోధక శక్తిని తగ్గిస్తాయన్నారు.

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం

### రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని, వారి జీవన ప్రమాణాల పెంపునకు మొదటి అడుగు పడిందని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన మంగళవారం మండలం కిష్టపురం గ్రామంలో పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. అలాగే కిష్టపురంలో పలువురు వృద్ధులకు, వికలాంగులకు మంత్రి అచ్చెన్నాయుడు పింఛన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విడత విడతలుగా రూ.2250 మాత్రమే మూలుగుతూ పింఛన్లు ఇచ్చారని, రూ.200 పింఛన్ని 2వేలు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ.3వేలు పింఛను రూ.4వేలు చేశారని, డయాలసిస్ రోగులకు, తలసేమియా రోగులకు రూ.10వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నామన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



డీజీపురం గ్రామానికి చెందిన సింధు మూలి తన తల్లితో కలిసి అమ్మవారి గుడికి వెళ్తుండగా గుడి వద్ద కొండ ముచ్చు బాలికపై దూకిందని దీంతో బాలిక కిందపడి తలకు గాయమైంది. స్థానికుల సహాయంతో ఎంఎస్‌పల్లి పిహెచ్‌సికి వచ్చి చికిత్స చేయించారు. ప్రభాతవార్త-కంచిలి

## పాలకులు నిర్ణయాలు వల్ల రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోయాయి

### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త




రాష్ట్రంలో గత పాలకులు అనాలోచిత నిర్ణయాలు కారణంగా ఉన్న పరిశ్రమలు తరలిపోవడమే కాకుండా, కొత్త పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పరిస్థితి గత ఐదేళ్లలో జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి ఫలితంగా తొమ్మిది నెలల్లో రాష్ట్రానికి రూ.7లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని, రానున్న ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ధృడ సంకల్పంతో ఉన్నారని అందుకు తగ్గట్టుగానే పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుం టున్నారని పేర్కొన్నారు. సాంకేతికంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి అవకాశాలు సాధ్యమని గుర్తించామని, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు స్వయం ఉపాధి-ఆధారిత నైపుణ్య కార్యక్రమాలను అభివృద్ధి చేసి తద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. జిల్లాలో ఫార్మా రంగానికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని అందుకు చంద్రబాబునాయుడు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. విద్యతో పాటు ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు దోహదపడుతుందని తెలిపారు. నియోజకవర్గానికి ఒక చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. త్వారా పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారని జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని వెల్లడించారు. పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు యువతకు ఆయా ప్రాంతాలకు అవసరమైన నైపుణ్య శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాకు సుమారు 36 సంస్థలు రావడం సంతోషంగా ఉందని అన్నారు. వచ్చిన అవకాశాలను యువత అంది పుచ్చుకుని ఆయా రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయికుమార్, టెక్కలి ఆర్‌డిఓ కృష్ణమూర్తి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్, తహశీల్దార్ ఆర్.అప్పలరాజు, ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంతోషి, తెదేపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## స్పౌస్ కోటా నూతన పింఛన్లు పంపిణీ

సంతబొమ్మాళి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



భర్త మరణిస్తే ఆ మరుచటి నెల నుంచి భార్యకు అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సంతబొమ్మాళి మండలం మేఘవరం సచివాలయంలో లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులు సమక్షంలో మంగళవారం సిబ్బంది పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మరువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు, మేఘవరం మాజీ సర్పంచ్‌లు పరపటి రాజశేఖర్, వంక సోమేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ మధు, సచివాలయ సిబ్బంది, కూటమి కార్యకర్తలు సిరిగిడి కొండలరావు, సూరాడ రాయుడు, చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాన టీవీఎస్ షోరూంలపై అధికారులు సీజ్ -వ్యాపారవర్గాల్లో ఆందోళన

శ్రీకాకుళం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో 20 ఏళ్లుగా నడుస్తున్న ధర్మాన టీవీఎస్ షోరూంలను మంగళవారం రాత్రి అధికారులు సీజ్ చేశారు. హైకోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు వరుస నోటీసులు జారీ చేసి చివరకు షోరూంలను మూసివేశారు. ఇప్పటికే 15 ఏళ్లుగా విద్యుత్ కనెక్షన్ ఉన్నప్పటికీ ఆకస్మాత్తుగా నోటీసులు జారీ చేయడం, ట్రేడ్ లైసెన్స్ ఉన్నప్పటికీ వ్యాపారానికి ఆటంకాలు కలగించడంపై వ్యాపారవర్గాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఆన్‌లైన్ చెల్లింపులు చేసినప్పటికీ నిరంతరం ఒత్తిడి కొనసాగడం, అధికారులు వెనక్కి తగ్గకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇది అధికార దుర్వినియోగమా? రాజకీయ కుట్రలో భాగమా? ధర్మాన ఇంటి పేరునే లక్ష్యంగా చేసుకున్నదా? అనే ప్రశ్నలు చర్చనీయాంశమయ్యాయి.

## ప్రైవేట్ కళాశాలలు వద్దు... ప్రభుత్వ కళాశాలలే ముద్దు

### -ప్రచారం చేస్తోన్న వీరఘట్టం కళాశాల అధ్యాపకులు

వీరఘట్టం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ప్రైవేటు కళాశాలలు వద్దు.. ప్రభుత్వ కళాశాలలే ముద్దు అంటూ విద్యార్థుల్లో చైతన్యం తీసుకు వచ్చే విధంగా హైస్కూళ్లకు వెళ్లి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రచారంలో నిమగ్నమయ్యారు. డీవీ ఈఓ మంజులవీణ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ త్రినాథ్ నేతృత్వంలో మంగళ వారం వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్, బాలి కోన్నత పాఠశాలలో ప్రచారాన్ని చేపట్టారు. ప్రభుత్వ కళాశాలలో చేరితే అర్హత గల అధ్యాపకుల నేతృ త్వంలో తరగతులు నిర్వహించడం జరుగుతుందని, దీని ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు దోహదపడుతుందని వారు విద్యార్థులకు వివరించారు. అంతే కాకుండా అన్ని మౌళిక సదుపాయాలు ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో జాయిన్ అవ్వాలని, తద్వారా ప్రభుత్వపరంగా వచ్చే అన్ని రాయితీలు పొందవచ్చునని వారు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఇంటర్ ఫస్టియర్‌లో చేర్పించాలంటూ కరపత్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిజిటి అధ్యాపకులు ఎం.కమల కుమారి, ఓఎస్ అధ్యాపకులు శ్రీనివాస్, హిస్టరీ అధ్యాపకులు సంగీత, ఎకనామిక్స్ అధ్యాపకులు గోవిందరావు, ఇంగ్లీష్ అధ్యాపకులు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## 3న మున్సిపాలిటీలో బీసీ కార్పోరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఈ నెల 3 గురువారం మున్సిపాలిటీ పరిధిలో బీసీ కార్పోరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎన్.రమేష్ చెప్పారు. ధరఖాస్తుదారులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కుల, ఆదాయ, విద్యార్హత ధృవపత్రాలు, వాహనాల కోసం ధరఖాస్తు చేసుకున్న డ్రైవింగ్ లైసెన్స్‌లు, దివ్యాంగులు సదరన్ ధృవపత్రాలతో హాజరు కావాలని కోరారు.

## మండలంలో 21 పింఛన్లు మంజూరు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



మండలంలో నూతనంగా 21 ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు మంజూరైనట్లు మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు చెప్పారు. ఈదుపురంలో 8, లొద్దపుట్టిలో 3, కొళిగాంలో 2, కేదారిపురం, కేశుపురం, బూర్జపాడు, బాలకృష్ణాపురం, అరకభద్ర, మండపల్లి, తేలుకుంచి, ధర్మపురంలలో ఒక్కొక్కటి చొప్పున పింఛను తీసుకుంటున్న భర్త మృతి చెందిన భార్యలకు వితంతు పింఛన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్కత కామేశ్వరరావు, బుడత సంతు, తారక్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఒడిశా దివస్ వేడుకలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఒడిశా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. బరంపురం బ్రహ్మముఖి సమాజ సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్‌పాడి అధ్యక్షతన జరిగాయి. డాక్టర్ సంరక్షణపాత్రో బరంపురం ఆకాశవాణి డైరెక్టర్ రుషికేష్ పాణిగ్రాహి, కార్యదర్శి మహ్మద్ అస్మల్, బరంపురం యూనివర్శిటీ ప్రొఫెసర్ బొనమాలి పాడి తదితరులు పాల్గొన్నారు. ఒడిశా రాష్ట్ర అవతరణ కోసం పాటు పడిన ప్రతినిధులకు నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో రాజేంద్ర త్రిపాఠి, నిత్యానంద పట్నాయక్, శివకుమార్, శ్రీనివాసరావు, జ్ఞానేశ్వరరావు, సంతోష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## స్పౌజ్ పెన్షన్లను అందజేసిన ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు

నరసన్నపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన స్పౌజ్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆదివారం పేటకు చెందిన వారణాశి జగదాంబ, బండివీధిలో రుప్ప మీనాక్షి, పచోరి కాలనీకి చెందిన సాయిపల్లి ఈశ్వరమ్మ, శ్రీనివాస్ నగర్‌కు చెందిన వైఎస్ రాజు బాలామణి, భైరివీధికి చెందిన ఎర్రగళ్ల కళావతిలకు కుటుంబ పెన్షన్ అందజేసే కార్యక్రమాన్ని నరసన్నపేట మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, బెవర రాము, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏసు కృష్ణ, జామి వెంకటరావు, సరిపల్లి మధు, మేజర్‌పంచాయతీ ఈఓ పి.ద్రాక్షాయిని, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

ఆముదాలవలస, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



పాలిసెట్-2025కు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆముదాలవలస ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏప్రిల్ 3 నుంచి 28వ తేదీ వరకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గోపి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు చివరిగా పాలిసెట్ నమూనా పరీక్ష నిర్వహించబడునని తెలిపారు. పాలీసెట్‌కు ఏప్రిల్ 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఏప్రిల్ 30వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని వెల్లడించారు. ఈ అవకాశం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాలిసెట్ కోర్సులు పూర్తి చేయడం వలన విద్యార్థులకు ఉద్యోగాలు పొందడానికి ప్రభుత్వం వివిధ పరిశ్రమలలో కోర్సులకు అనుసంధానం చేసినట్లు తెలిపారు. ఉచిత శిక్షణ కోసం మరిన్ని వివరాలకు 9666209696 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## గిరిజన కళల అభివృద్ధికి కృషి : ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి

సీతంపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



సవర పెయింటింగ్స్ అభివృద్ధికి కృషి చేస్తామని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సీతంపేటలోని పీఎంఆర్‌సిలో జరుగుతున్న సవర పెయింటింగ్ శిక్షణ కార్యక్రమాన్ని పీఓ సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజన చిత్రకారులు గీసినటువంటి సవర పెయింటింగ్ చిత్రాలను పీఓ పరిశీలించి చాలా బాగున్నాయని ప్రశంసించారు. ఈ శిక్షణకు మరికొన్ని రోజులు కొనసాగించాలని సూచించారు. సవర పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రదర్శించుటకు పీఎంఆర్‌సిలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లో రెండు గదులను ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐ టిసిఓ డైరెక్టర్ సుధీర్, అపర్ణ లక్ష్మి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఆలయంలో సోంపేట చిన్నారుల నృత్య ప్రదర్శన

సోంపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



ఉగాది సందర్భంగా స్వర్ణగిరి హైదరాబాద్ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీనటరాజ నాట్యమండలి సోంపేట చిన్నారుల నృత్యప్రదర్శన జరిగింది. ఆదివారం రాత్రి ఆ శ్రీమహావిష్ణువు యొక్క కృపకు ప్రాప్తిలవుతూ మారువీధులలో శ్రీ వైభవ వెంకటేశ్వరస్వామి తిరువీధుల కార్యక్రమంలో పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో కుమారి, స్నేహ, మనస్విని, లలిత, లాసిన్, హేమప్రియ, పల్లవి, చరిష్మా, చిన్మయి లహరి, నాట్య గురువు ఇద్ది కామేశ్వరి పాల్గొని ఆ వెంకటేశ్వరస్వామి యొక్క ఆశీర్వాదాలు తీసుకున్నారు. దేవాలయం కార్యదర్శి, సాంస్కృతిక కార్యక్రమం ప్రతినిధి నరేంద్ర యాదవ్ చేతుల మీదుగా సత్కారం పొందారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### - రణస్థలం సర్పంచ్ వెంకటభానోజినాయుడు



రణస్థలం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజినాయుడు పారిశుధ్య కార్మికులకు సూచించారు. రణస్థలం పంచాయతీలో పరిసరాల పరిశుభ్రతలో భాగంగా మంగళవారం పారిశుధ్య కార్మికులు చేపట్టిన చెత్తసేకరణ విధానాన్ని ఆయన పరిశీలించారు. ప్రతీరోజు ఉదయం 7గంటలకు పారిశుధ్య కార్మికులు క్రమం తప్పకుండా గ్రామంలోని రోడ్లు, పరిసరాల్లో చెత్తా చెదారం లేకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన పారిశుధ్య కార్మికులకు సూచించారు. అలాగే కాల్వల్లో మురికిని తొలగించి దోమల నివారణకై బ్లీచింగ్‌ను చల్లాలని, నివాస గృహాల చుట్టూ అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూడాలని ఆయన పారిశుధ్య కార్మికులకు సూచించారు.

## పింఛన్‌దారులకు బాసటగా కూటమి ప్రభుత్వం

### - ఎమ్మెల్యే ఎన్ఇఆర్, ఎంపీ కలిశెట్టి

రణస్థలం, ఏప్రిల్ 1ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం పింఛన్‌దారులకు ప్రతీనెల 1వ తేదిన పింఛన్ అందిస్తూ వారికి బాసటగా నిలుస్తోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని బంటుపల్లి పంచాయతీలో కంబాలపేట గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు వారు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అలాగే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిసిని జగన్నాధం నాయుడు, పిన్నింటి వెంకటభానోజినాయుడు, రౌతు శ్రీనివాసరావు, వెలిచేటి సురేష్‌కుమార్, దన్నాన వంశీకృష్ణ, సర్పంచ్ ఆకుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


**ఒరిజనల్ దస్తావేజు పోయినందున బహిరంగ ప్రకటన**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము, శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం మండలం, ప్రస్తుతం అచ్యుతాపురం, పాతపట్నం గ్రామం, గృహిణి, పురజాన సావిత్రమ్మ W/O లేట్ జగ్గునాయుడు అనే నేను, యావత్ ప్రజానీకాని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా నేను పురజాన వరహాలమ్మ గారి వద్ద నుండి కోటబొమ్మాళి సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయము లో దస్తావేజు 1030/1985 నెంబర్ గల క్రయచీటి ద్వార శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం, రాణ గ్రూప్‌లో చేరిన (దస్తావేజు ప్రకారం సర్వే నెంబర్ 235) నారాయణవలస గ్రామం, నారాయణవలస పంచాయితీ లో చేరిన ప్రస్తుతం (కోటబొమ్మాళి తహసిల్దారు గారు తే 12-04-2022 దిన ఎల్.పిన్ నెంబర్ 155/2022గా జారీచేసిన సర్టిఫికెట్ ప్రకారం కొత్త సర్వే నెంబర్ 24-22) లోగల దిగువ హద్దుల మధ్యస్థలములో అనగా (తూర్పు: రోడ్; దక్షిణం: పురజాన ఆదిలక్ష్మి తాలూక మెట్టు, పడమర: పురజాన జడ్డెన్న వగైరాల తాలూక మెట్టు ఉత్తర: ఎన్ని సత్యన్నారాయణ తాలూక మెట్టు) య0.31సెంట్లు భూమి క్రయం పొందివున్నాను. సదరు భూమి రెవిన్యూ రికార్డులలో నా పేరున సమోదు కాబడి నేటివరకు నా స్వాధీన హక్కు అనుభవములో కలదు. నా పేరున వున్న సదరు ఒరిజినల్ దస్తావేజు తో నేను నందిగం గ్రామం నుండి తే 18-3-2025 దిన నా వూరు అచ్యుతాపురం, పాతపట్నం గ్రామం వెళ్ళుటకు నందిగం బస్సు స్టాప్ వద్దకు చేరిన సరికి సదరు ఒరిజినల్ దస్తావేజు కనపడ లేదు వెంటనే మార్గ మధ్యములో సదరు ఒరిజినల్ దస్తావేజు గూర్చి వెతకగా సదరు ఒరిజినల్ దస్తావేజు దొరకలేదు. తదుపరి తే 20-03-2025దిన నాదు నేను నందిగం పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ వారికి సదరు ఒరిజినల్ దస్తావేజు వెతికి ఇప్పించ వలసిందిగా కోరుచు రిపోర్ట్ ఇచ్చివున్నాను. సదరు రిపోర్ట్ ఆధారముగా నందిగాం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వారు వెతికినప్పటికి సదరు ఒరిజినల్ దస్తావేజు దొరకలేదని నాకు తే 24-03-2025 దిన ధ్రువ పత్రం ఇచ్చివున్నారు. తదుపరి ఈ రోజు వరకు సదరు దస్తావేజు గూర్చి వెతుకుచున్నప్పటికీ నాకు గాని సదరు పోలీస్ వారికి గాని దొరకలేదు. కావున సదరు 1030/1985 నెంబర్ గా కోటబొమ్మాళి సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయములో రిజిస్ట్రీ కాబడిన ఒరిజినల్ దస్తావేజు ఎవ్వరికయినా దొరికిన యెడల పై నా చిరునామాకు గాని ఈ దిగువ నా ఫోన్ నెంబర్కు గాని తెలియజేసి తగిన పారితోషకం నా వద్దనుండి తీసుకోగలరని వినయ పూర్వకంగా కోరుచున్నాను.

అచ్యుతాపురం, పాతపట్నం — పురజాన సావిత్రమ్మ
తేది : 01-04-2025 — సెల్ : 8985158946

## జరజాపుపేట యుపిహెచ్‌సిని సందర్శించిన జనసేన నాయకులు



నెల్లిమర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేట అర్బన్ పిహెచ్‌సి ఆసుపత్రిని జనసేన నాయకులు మంగళవారం సందర్శించారు. ఇన్‌చార్జ్ వైద్యురాలు డాక్టర్ కల్పనను కలిసి కొద్ది సేపు మాట్లాడారు. ఆసుపత్రి లోని వైద్య సదుపాయాలను, సమస్యల గురించి ఆమెను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆమెను పార్టీ నాయకులు ఎం.ఎం.నాయుడు, పాండ్రంకి సత్యనారాయణ, రవ్వా నాని, అప్పికొండ రవికుమార్ తదితరులు కోరారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల సమస్య ఉంటే తమకు తెలియజేయాలని, ఎంఎల్ఏ లోకం నాగమాధవి ద్వారా అన్ని సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తామని వారు వివరించారు. సిబ్బంది కొరత ఉన్నా తమకు తెలియజేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎం.ఎం.నాయుడు, పాండ్రంకి సత్యనారాయణ, రవ్వా నాని, అప్పికొండ రవికుమార్‌లతో పాటు సుంకర ముత్యాలనాయుడు, మాత మురళీమోహన్,మద్దిల అప్పన్న, కాళ్ల మహేష్, పోలుబోతు భాషా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### విజయనగరం ఆర్‌డిఓ డి.కీర్తి



నెల్లిమర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ప్రసిద్ధపుణ్య క్షేత్రం రామతీర్ధం రామసా ్వమి వారి దేవస్థానంలో ఈ నెల 6వ తేదీ ఆదివారం జరగనున్న శ్రీరామనవమి వేడుకలను పగడ్బందీగా నిర్వహించేందుకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని విజయనగరం ఆర్‌డిఓ డి.కీర్తి ఆదేశించారు. శ్రీరామ నవమి వేడుకల నిర్వహణకు సంబంధించి రామతీర్ధంలో దేవస్థానం ఇఓ వై.శ్రీనివాసరావు ఆద్వర ్యంలో మంగళవారం సాయంత్రం ముందస్తు సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా ఆర్‌డిఓ కీర్తి హాజరై వివిధ శాఖల ఆద్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లపై సమీక్షచేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ శ్రీరామ నమవి వేడుకల్లో భాగంగా జరుగనున్న సీతారామకళ్యాణోత్స వానికి భక్తులు అధిక సంఖ్యలో హాజ రయ్యే పరిస్థితులు ఉన్నందున భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు్ల చేయాలని అన్నారు. కళ్యాణ వేదిక వద్ద అవసరమైన స్థాయిలో టెంట్‌హౌస్‌లు వేయాలని, అతిధులకు కూర్చునేందుకు వీలుగా ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని అన్నారు. అలాగే భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు పోలీసు బందోబస్తును అవసరమైన స్థాయిలో ఏర్పాటుచేయాలని సూచించారు. భక్తులకు తాగు నీరు, మజ్జిగ, పులిహోర తదితర ఆహార పదార్ధాలను ఏరా ్పటుచేసేందుకు దాతలను సం ప్రదించాలని అన్నారు.ఫైర్ వెహికల్ అందుబాటులో ఉంచాలని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకుడు సుఎసమావేశం అనం తరం కళ్యాణ వేదిక స్థలాన్ని ఆర్‌డిఓ కీర్తి,జెడ్‌పి సిఇఓ, టిడిపి నాయకులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, ఇఓ వై.శ్రీనివాసరావు తదితరులు పరిశీలించారు. ఈ సమావేశంలో సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,జిల్లా పరిషత్ సిఇఓ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.వి.ఎస్ రామ్‌ప్రకాష్, డిఎస్‌పి శ్రీనివాసరావు,భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్, మాజీ సర్పంచ్ కంచరాపు రాము, టిడిపి నాయకులు కోటపాటి తిరుపతిరావు, తాడ్డి సత్యనారాయణ, జనసేన నాయకులు నవుగట్ల పైడిరాజు, ఎల్లంకి హరి, తహసీల్దార్ బి.సుదర్శనరావు, ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, ఇఓ కార్యాలయ సిబ్బంది రామారావు, తులసి, ప్రధానఅర్చకులు ఖండ విల్లి సాయిరామాచారు ్యలు,శివాలయ అర్చకులు, రేజేటి మల్లిఖార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం విజయనగరం నగర కమిటి కార్యవర్గం ఎన్నిక



నెల్లిమర్ల,ఏప్రిల్ 1 ప్రభాతవార్త

విజయనగరం, పార్వతీపురం మన్యం ఉమ్మడి జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘం విజయనగరం నగర నూతన కమిటి కార్యవర్గ ఎన్నిక జరిగినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు తంగేటి భాస్కర రావు తెలిపారు. సంఘం నగర కమిటి అధ్యక్షులుగా కోనాడ పైడిచిట్టి,ఉపాధ్యక్షుడుగా రాజమహేంద్రపు సురేష్, కార్యదర్శిగా కొవ్వూరి అప్పలరాజు, సంయుక్త కార్యదర్శిగా ముత్యాల సతీష్, కోశాధికారిగా జం పా నాగరాజు ఎన్నికయినట్లు తెలిపారు. యువజన విభాగ కన్వీనర్‌గా కోనాడ సతీష్, ఎన్నికయి నట్లు తెలిపారు. కమిటి సభ్యులుగా నగిరికట్టు సన్యాసిరావు,కోనాడ సురేష్, జంపా శంకర్, మద్ది రాజా, సతివాడ సురేష్, పాండ్రంకి శ్రీనివాసరావు, కొవ్వూరి రమేష్ ఎన్నికయినట్లు భాస్కరరావు తెలిపారు.

## నాయుడువలస గ్రామపంచాయతీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం



రామభద్రపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

నాయుడువలస గ్రామపంచాయతీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకే 90% పింఛన్ల పంపిణీ పూర్తి కాగా సాయం త్రానికల్లా 97% పూర్తి చేయగలమని ఆశిస్తున్నామని తెలిపారు. రెండు నెలల నుండి ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ వల్ల నూతన పెన్షన్ అందుకోలేని వారందరూ కూడా ఈరోజు పెన్షన్ అమౌంట్‌ని ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## చండీ హెూమంతో ముగిసిన పోలమాంబ జాతర



మక్కువ ఏప్రిల్1 ప్రభాతవార్త:

పోలమాంబ 10 మంగళవారాల జాతర పూర్తిచేసుకుని మహా చండీయాగాన్ని రేగిడి ఆముదవాళ్లవలస మండలం ఖ%శీ%ద్యం గ్రామానికి చెందిన అంపోలు రుద్ర కోటేశ్వర రావు శర్మ ఆధ్వర్యంలో దార్లపూడి లక్ష్మి ప్రసాద శర్మ నేతృత్వంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి వివి సూర్యనారాయణ పర్యవేక్షణలో 16 మంది దేవీ ఉపవాసకులు చే మహా చండి హెూమాన్ని నిర్వహించారు. 55 మంది దంపతుల చే శాస్త్రోత్తమంగా ఏకాదశ హెూమగుండ సహిత కార్యక్రమాన్ని నిర్వహించారు. మహా చండీ హెూమం, దేవాదాయ శాఖ మహా అన్నదానాన్ని నిర్వహించింది.

## చండీ హెూమంతో ముగిసిన పోలమాంబ జాతర



మక్కువ ఏప్రిల్1 ప్రభాతవార్త:

పోలమాంబ 10 మంగళవారాల జాతర పూర్తిచేసుకుని మహా చండీయాగాన్ని రేగిడి ఆముదవాళ్లవలస మండలం ఖండ్యం గ్రామానికి చెందిన అంపోలు రుద్ర కోటేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో దార్లపూడి లక్ష్మి ప్రసాద శర్మ నేతృత్వంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి వివి సూర్యనారాయణ పర్యవేక్షణలో 16 మంది దేవీ ఉపవాసకులు చే మహా చండి హెూమాన్ని నిర్వహించారు. 55 మంది దంపతులచే శాస్త్రోత్తమంగా ఏకాదశ హెూమ గుండ సహిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా చండీ హెూమం అనంతరం దేవాదాయ శాఖ మహా అన్నదానాన్ని నిర్వహించింది.

## మహా అన్నదాన కార్యక్రమంలో స్వల్ప ఘర్షణ



మక్కువ ఏప్రిల్ 1 ప్రభాతవార్త

పోలమాంబ జాతర ముగింపు సందర్భంగా జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో స్థానికుల మధ్య ఆధిపత్య పోరు మంగళవారం కొట్లాటకు దారి తీసింది. స్థానిక వనం గుడి వద్ద ఓవైపు మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుండగా గ్రామానికి చెందిన టప్పాలు అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన శ్రీరాములకు మధ్య స్వల్ప వివాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో తొలుత టప్పాలు శ్రీరాములపై తొలి దాడి చేయడంతో దానికి బదులుగా శ్రీరాములు కూడా టప్పాలు పై దాడి చేశాడు. ఈ ఇద్దరి ఘర్షణను పెద్దది కాకుండా స్థానిక ఎస్సై వెంకటరమణ సిబ్బంది కలుగజేసుకుని చరోవైపుగా ఇరువురును నెట్టి వేయడంతో గొడవ సద్దుమణిగింది.

## 20 లీటర్ల నాటు సారతో పట్టుపడిన మహిళ



కురుపాం,ఏప్రిల్ 1 ప్రభాతవార్త

20 లీటర్ల నాట్ సారా క్యాన్‌తో పట్టుబడిన మహిళపై కేసు నమోదు చేసినట్లు కురుపాం ఎస్సై పి నారాయణ రావు తెలిపారు. మంగళవారం ఆయన అందించిన వివరాలు ప్రకారం కురుపాం నుండి చిన్న మేరంగి వెళు న్న బీటీ రోడ్డు వద్ద నలుపు రంగు ప్లాస్టిక్ క్యాన్ తో ఒక మహిళ నాటు సారా అమ్ముతున్నట్లు సమాచారంతో తాను సిబ్బంది వెళ్లి పరిశీలించగా అందులో నాటు సారా ఉంది అని ఆయన తెలిపారు. ఆమెకు వివరాలు అడగగా కురుపాం గ్రామానికి చెందిన తోటపల్లి శాంతిగా గుర్తించమని ఆమెను అదుపులో తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.ఆయన తో పాటుసిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సంఘ సభ్యులు వార్షిక అప్పులు నమోదు .. జీవన ఉపాధి సర్వే పక్కాగా ఉండాలి



పాచిపెంట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మహిళా సంఘాలు సభ్యులు వార్షిక అప్పులు నమోదు మరియు జీవనోపాధులు తయారీ సర్వే విధిగా నిర్వహించాలని ఇన్‌చార్జి, ఏపి బి.శివు న్నాయుడు తెలిపారు. మండల కేంద్రమైన పాచిపెంట వెలుగు కార్యాలయంలో మంగళవారం విఓఏలకు, ఎన్యుమరేటర్లుకు యాప్‌లో నమోదుపై శిక్షణ ఇచ్చారు.ఆయన మాట్లాడుతూ మండలంలో 1157 మహిళా సంఘాలు ఉన్నాయని, ప్రతి 10 సంఘాలకు ఒకరికి ఒక ఎన్యుమరేటర్ ఎంపిక చేశామని, వారు ఆయా గ్రామాలలో మహిళా సంఘం సభ్యురాలు ఇంత వరకు ఎంత అప్పు తీసుకున్నారు, 2025- 26 ఆర్థిక సంవత్సర ఏ సభ్యురాలుకి ఎంత అప్పు అవసరం, ఏ నెలలో అవస రం అనేది సభ్యులతో మాట్లాడి యాప్‌లో నమోదు చేయాలన్నారు. వెలుగు సీసీలు వివోఏలు పాల్గొన్నారు.

## మా ఫ్రీ బస్సు ప్రయాణం ఎప్పుడు బాబు : మహిళలు



సాలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం గెలుపులో సూపర్ సిక్స్ పథకాలు కీలకమైన అస్త్రాలని చెప్పవచ్చు అందులో మహిళల ఉచిత బస్సు ప్రయాణం అల్లాటప్ప హామీ ఏంకాదు ఎందుకనో చంద్రబాబు సర్కార్ అధ్యాయనం పేరుతో ఈ పథకం అమలు చేయడంలో కాలయాపన కబుర్లు చెబుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే మహిళలు ఫ్రీ బస్సు జర్నీ నేడు రేపో అని ఎంతో ఆశగా ఎదురు చూసారు. అలాగే ముందు సంక్రాంతి అని తరువాత ఉగాది కానుకగా ఉంటుందని కూటమి సర్కార్ ప్రకటనలు చేయడంతో మహిళలు నిజమనుకున్నారు. ఉగాది కూడా అయిపోవడంతో ఉచిత బస్సు జర్నీ వారికి అందని ద్రాక్షలా సంబంధిత మంత్రులు ఇచ్చే ప్రకటనలు ఊరింపు మాటలా పుకార్లు పుడుతున్నాయి.గత ఎలక్షన్ లో పసుపు కుంకుమ అక్క చెల్లెమ్మలకు ఇచ్చి ఓట్లు ఆశించిన తెలుగుదేశం ప్రభుత్వం ఎంత నష్టపోయిందో అందరికీ తెలిసిందే. కాబట్టి పొరుగు రాష్ట్రాల అధ్యయనాలు పేరుతో కూటమి సర్కార్ కాలయాపన చేయకుండా ఫ్రీ బస్సు ప్రయాణం పై స్పష్టమైన ప్రకటన ఇచ్చి ఉత్తుత్తి ప్రకటనలు పునిస్టాప్ పెట్టాలని మహిళలు కోరుతున్నారు.ఇదోక మహిళలకు సంబంధించిన ప్రత్యేకమైన హామీ కాబట్టి ఇప్పుడున్న మంత్రులు ఎమ్మెల్యేలు ఎలక్షన్ ప్రచారంలో మోత మోగించారు.అందకే మహిళలు ఫ్రీ బస్సు జర్నీ వారి హక్కుగా భావిస్తునారు..మా ఉచిత ప్రయాణం ఎప్పుడు బాబు అని అడుగుతున్నారు.

## అభివృద్ధి పదంలో ప్రభుత్వం...ప్రభుత్వ విప్ జగదీశ్వరి



కురుపాం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గ్రామాలను అభివృద్ధి పదములో ప్రభుత్వ నడుస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలో కురుపాం గుమ్మలక్ష్మీపురం మండలా ల్లో విస్తృతంగా పర్యటించే పలు అభివృద్ధి కార్యక్రమా లలో పాల్గొన్నారు .కురుపాం మండలం ఆవిరి గ్రామంలో పశువుల నీటి తొట్టెల నిర్మాణంలో, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ, ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జగదీశ్వరి పాల్గొన్నారు. పశు వుల నీటి తొట్టెను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మన ప్రభుత్వము రోడ్లు, ఇళ్లులు, పెన్షన్లు, సోలార్, జేజేఎం ద్వారా నీరు, సంక్షేమానన్ని అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. అనంతరం లబ్ధిదారులకు పించను నగదు మొత్తాన్ని అందజేశారు.అనంతరం ప్రజల ఇచ్చిన వినతులను స్వీకరించారు. వలస బల్లేరు గ్రామంలో లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. తరువాత పశువుల నీటి తొట్టెల నిర్మాణాన్ని ప్రారంభించారు. కురుపాం మండల టిడిపి కన్వీనర్ కొండయ్య, కురుపాం ఎఎంసి చైర్మన్ కద్రక కళావతి, గుమ్మలక్ష్మీపురం మండల టిడిపి కన్వీనర్ సుదర్శనరావు, ఎంపీడీవో ఉమామహేశ్వరి, ఉపాది హామీ ఏపీఓ బాపూజీ రావు, బిద్దిక కడాయి, సచివాల సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉన్నత ఆశయాలు సాధనే లక్ష్యంగా విద్యార్జన చేయాలి

### ఆర్‌జియూకేటి డైరెక్టర్ ప్రొఫెసర్ కేవిజి డి.బాలాజీ




గరివిడి ఏప్రిల్,1 ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత ఆశయాలు సాధనే లక్ష్యంగా విద్యార్జన చేసి కళాశాల కీర్తిని,తల్లిదండ్రులు ఆశయాలు ని, తమ ప్రాంత ఖ్యాతిని నిలపాలని విద్యార్థి లోకానికి శ్రీకాకుళం రాజీవ్ గాంధీ యూనివర్సిటీ నాలెడ్జి అండ్ టెక్నాలజీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కెవిజిడి బాలాజీ ఉద్బోధించారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజ నీరింగ్ కళాశాలలో మంగళవారం అవంతీస్ ఉత్సవ్ పేరిట కళాశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్, మాజీ మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ బాలాజీ ఉపన్యసిస్తూ స్కిల్ అభివృద్ధి చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్య సాధనకు నిరంతరం సాధన చేయాలని పేర్కొన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా అవంతీస్ కళాశాల నిలవడం ముదావహం అన్నారు. విద్యార్థులు క్యాంపస్ ఇంట ర్వ్యూలో ఉద్యోగాలు సాధించి కళాశాల గొప్పతనాన్ని చాటడం అభినందనీయమన్నారు. సమయ పాలన, కమ్యూనికేషన్ స్కిల్స్, జీవితానికి బాటలు వేస్తామని, నిరంతరం నేర్చుకోవాలనే తపన విద్యార్థుల్లో ఉండాలని చీపురుపల్లి డిఎస్‌పి సూరాడ రాఘవులు అన్నారు. కళాశాలలో ర్యాగింగ్ లేకపోవడం పట్ల డిఎస్‌పి యాజ మాన్యంని ప్రశంసించారు. జెఎన్ టియూజివి డిపార్ట్మెంట్ ఆఫ్ఐటి హెడ్ డాక్టర్ సి.హెచ్.బిందుమాధవి, శ్రీ సిద్దయోగా ఆశ్రమం స్వామి లక్షణానంద పరమహంస, రాజా యోగటీచర్ బ్రహ్మకుమారి హేమలత, ప్రిన్సిపాల్ డా.వి.జాషువా జయ ప్రసాద్, గరివిడి ఎస్.ఐ. బి.లోకేశ్వర రావులు పాల్గొని పలు విద్య పరమైన అంశాలు ప్రసంగించి, దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో అవంతీ కళాశాల ప్రతినిధి ముత్తెంశెట్టి మహేష్, వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలనాధికారి గరికపాటి అనీల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ హావభావాలతో ప్రదర్శించిన నృత్య రూపకాలు సభికులను మంత్ర ముగ్దులను చేశాయి. ఆహూతులకు కళాశాల యాజమాన్యం తరపున ముత్తెంశెట్టి దుస్సాలువతో సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు.

## బీసీ రుణాల కోసం 277 దరఖాస్తులు

వేపాడ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త

మండలంలో బీసీ రుణాల కోసం 277 మంది నుండి దరఖాస్తులు వచ్చినట్టు ఎంపీడీవో సిహెచ్ సూర్య నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వేపాడ, బొద్దాం ఏపీజీవీబీ సిబ్బంది వేపాడ డిసిసిబి సిబ్బంది దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు తెలిపారు. అర్హులైన వారందరికీ బ్యాంకు నిబంధనల మేరకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## పశువులు నీటి తొట్టెలకు శంకుస్థాపన



వేపాడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఉపాధి హామీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండలంలో గ్రామీణ పశు వైద్య శాఖ వారు 31 పశుపక్ష్యాదులకు గ్రామాలలో నీటి తొట్టెలు ఏర్పాటుకు తుమరాడ గ్రామపంచాయతీలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏవీఎస్ నగేష్ ఎంపీడీవో, ఏపిఓ కేశవ రావు ఈఓపిఆర్ పుష్ప రావు, ఎంపీటీసీ రాజు జయరాం, తిరుపతిరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం..

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



బొండపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

రాష్ట్రంలోని తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుం దని రాష్ట్ర సూక్ష్మ ,చిన్న, మధ్యతరహా శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన బోండపల్లి మండ లంలోని మరువాడ కొత్తవలసలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, పేదలకు పెన్షన్లు ఒకటో తేదీన అందజేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, మాట నిలబెట్టుకుం టుందన్నారు. త్వరలో మిగతా హామీల అమలకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి కొండపల్లి ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి కళ్యాణ చక్రవర్తి, పలువుర అధికారులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అదితి విజయలక్ష్మి గజపతి రాజు



విజయనగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విజయనగరం మండలంలోని కొండకరకాం గ్రామంతో పాటు నగరంలోని 13వ డివిజన్, 14వ డివిజన్లలో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 28,636 మంది లబ్ధిదారులకు రూ.12,37,78,000 లను ప్రభుత్వం తరపున పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సైరన్‌తో షిఫ్ట్‌ల వారీగా మిల్లు తిప్పాలి



నెల్లిమర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

నెల్లిమర్ల జ్యూట్ మిల్ సైరన్ వేసి షిఫ్ట్‌లు వారీగా మిల్లు తిప్పాలని జ్యూట్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కిల్లం పల్లి రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక జ్యూట్ మిల్ గేటు వద్ద కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ జ్యూట్ యాజమాన్యం మిల్లు నిర్వహణ నిలిపివేసిన తరువాత తిరిగి ఇటీవల మిల్ మెయింటినెన్స్ పనులు ముగించి ఉత్పత్తి ప్రారంభించిందన్నారు. అయితే సైరన్ వేయకుండా అధికారిక హాజరు లేకుండా మిల్లు తిప్పడం దారుణమన్నారు.ముఖ్యంగా అనధికార హాజరుతో మిల్లు తిప్పితే కార్మికుల సిక్ లీవ్, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి జ్యూట్ యాజమాన్యం సైరన్ వేసి షిఫ్ట్‌లు వారీగా ఎ,బి,సి గ్రూపుల వారీగా మిల్లు తిప్పాలని డిమాండ్ చేశారు. జ్యూట్ చర్చల్లో లేబర్ కమిషనర్ వద్ద చేసుకున్న ఒప్పం దం ప్రకారం మిల్లు తిప్పి ఈఎస్ఐ, పిఎఫ్ బకాయిలు ప్రభుత్వానికి వెంటనే చెల్లించి కార్మికులు, రిటైర్డ్ కార్మికులకు పింఛన్ సౌకర్యం, ఈఎస్ఐ అమలు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాగా కార్మికులు క్రమశిక్షణతో మెలిగి నిర్లక్ష్యం వహించకుండా ఉత్పత్తి అందించి మిల్లును కాపాడుకోవాల్సిన భాద్యత ఉంద న్నారు. జ్యూట్ యాజమాన్యం సైరన్ వేసి మిల్లు తిప్పేలా అధికార్లు వెంటనే చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలిచి పోరాటం చేస్తానని రామారావు భరోసా ఇచ్చారు.

## జిల్లాలో 16.12 శాతం వృద్ధి సాధించే దిశగా చర్యలు : జిల్లా కలెక్టర్



పార్వతీపురం, ఏప్రిల్1, ప్రభాతవార్త:

జిల్లాలో 2024-25 వార్షిక ప్రగతిలో భాగంగా గతేడాది జీడిపిలో 16.90 శాతం జిల్లా అభివృద్ధి సాధించగా, ఈ ఏడాది 16.12 శాతంగా అభివృద్ధిని అంచనా వేస్తూ ప్రణాళికను రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన జిల్లా ప్రగతిపై మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గతేడాది తలసరి ఆదాయం రూ.1,67,543లు కాగా, ఈ ఏడాది రూ.1,94,048లుగా అంచనా వేస్తూ 16.12 వృద్ధిరేటు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 49.27 శాతం ప్రాథమిక రంగం (వ్యవసాయ,అనుబంధ రంగాలు), 9.09 శాతం పారిశ్రామిక, 41.64 శాతం సేవా రంగాల నుంచి వృద్ధి ఉండబోతుందని అన్నారు. జిల్లా ఎక్కువగా వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడినందున దానిపై ఎక్కువగా దృష్టి సారించి వృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ముఖ్యంగా మత్స్య, ఉద్యానవన పంటల సాగు జిల్లాలో ప్రధానమైన రంగాలని, ఉద్యానవనంలో 470 కోట్లు అదనపు వేల్యూ ఎడిషన్, ఏరియా ఎక్స్ పేన్షన్, సూక్ష్మ నీటిపారుదల వంటి పనులను ప్రణాళికబద్ధంగా చేపట్టబోతున్నామని, కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇది జిల్లాలో ఇప్పటివరకు జరిగిన అత్యధిక ఖర్చని, ఇందులో సీసీ, బీటి రోడ్లు, కాలువలు, ప్రహరీగోడలు, గోకులాలు వంటివి ఉన్నాయని, ఈ నిధుల్లో 50 శాతం వరకు రహదారుల కొరకు వెచ్చించినట్లు కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు జిల్లాలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వేసవిలో ఉపశమనానికి పశువులకు నీటి తొట్టెలు - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



లక్కవరపుకోట, ఏప్రిల్1, ప్రభాతవార్త

ఈ ఏడాది వేసవి తీవ్రత నేపథ్యంలో పశు వులకు తాగునీటి సమస్య లేకుండా ఉపాధి పథ కంలో భాగంగా నీటి తొట్టెల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి తెలిపారు. సోమవారం ఎల్.కోట మండలం ఎల్.కోట గ్రామంలో గల పసువైద్య శాల ఆవరణలో నీటి తొట్టిల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. ఒక్క తొట్టే నిర్మాణానికి రూ.33,000 వెచ్చించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే పశు గ్రాశం కొరత లేకుండా అన్నదాతలకు 75% రాయితీ పై విత్తనాలు విత్తనాలు కూడ రైతులకి అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కెర్రు పార్వతి,మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, వేపాడ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి,ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, పుట్టా శ్రీను మరియు కూటమి నాయకులు ఉపాధి హామీ ఏపీ ఓ విజయలక్ష్మి వెటర్నరీ డాక్టర్ కె గాయత్రి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పశువుల తొట్టెలతో ప్రయోజనం

### మండల ప్రత్యేక అధికారి రమేష్



గజపతినగరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పశు వుల తొట్టెల నిర్మాణం పనులు రైతులకు ఎంతో ప్రయోజనం కాగలవని మండల ప్రత్యేక అధికారి బి.రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని కాలంరాజుపేట గ్రామ పంచాయతీలో పశువులు తొట్టే నిర్మాణం పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండలంలో 18 పశువుల తొట్టెల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఒక్కొక్క తొట్టె నిర్మాణానికి 35 వేల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గేదెల ఈశ్వరరావు, ఎమ్పిడిఓ బి. కళ్యాణి, మాజీ ఎంపీటీసీ ఈశ్వరరావు, ఏపీవో సి.హెచ్. రామారావు, టెక్నికల్ అసిస్టెంట్, పశువైద్యాధికారి కార్యదర్శి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పబ్లిక్ పరీక్షలు




లక్కవరపుకోట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మండలములో వివిధ ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల్లో పదవతరగతి చదివిన విద్యార్థులకు మార్చి నెల 17 నుంచి నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 1 మంగళ వారం తో ప్రశాంతంగా ముగిసాయి ఎల్ కోట మండల కేంద్రం లోని జడ్పీ హై స్కూల్ ఏ పీ మోడల్ స్కూల్ రెండు కేంద్రాలలో మొత్తముగా 508 పరీక్షలకు హాజరు అయ్యారు వీరిలో గతం లో పధి ఫెయిల్ అయిన విద్యార్థులు 6 గురు కూడా పరీక్షలు రాసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు మాస్ కాపీ స్లీప్స్ అందించడం వంటివి జరగకుండా పరీక్షలు సజావుగా సాగి ఈ రోజుతో ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు విద్యార్థుల భవిష్యత్ కు తోలి మెట్టుగా భావించే ఈ పరీక్షలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# 'అర్జున్ S/O వైజయంతి' సాంగ్ లాంచ్ ఈవెంట్

నందమూరి కళ్యాణ్ రామ్ హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ డ్రామా అర్జున్ S/O వైజయంతి ఈ వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్‌లలో ఒకటిగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు దూకుడుగా జరుగుతున్నాయి. టీజర్ భారీ అంచనాలను నెలకొల్పింది. టీజర్ చారు. ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్‌ని ఫస్ట్ సింగిల్ నాయల్ది రిలీజ్ చేయడంతో కిక్ స్టార్ట్ చేశారు. ఈ సాంగ్ లాంచ్ నరసరావుపేటలోని రవి కళా మందిర్‌లో భారీగా తరలివచ్చి ఫ్యాన్స్ సమక్షంలో చాలా గ్రాండ్‌గా జరిగింది. ఈ సంద ర్భంగా అభిమానులు భారీ ర్యాలీని నిర్వహించారు. సాంగ్స్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. నాయల్ది సాంగ్ కళ్యాణ్ రామ్, సాయి మంజ్రేకర్ మధ్య సిజలింగ్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేసింది.



అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచిన ఈ ట్రాక్, రఘురామ్ రాసిన లిరిక్స్ తో సాయి అందం పట్ల కళ్యాణ్ రామ్ అభిమానాన్ని ఆకట్టుకునే శైలిలో అందంగా చిత్రీకరించారు. సాఫ్ట్ అండ్ మెలోడీగా మొదలైన సాంగ్ క్రమంగా ఊపందుకుంది. అదిరిపోయే డ్యాన్స్ నంబర్‌గా మారుతుంది. కళ్యాణ్ రామ్ స్టైలిష్, మోడరన్ దుస్తులలో మెరిశారు. డ్యాన్స్ ఫ్లోర్‌లో అతని కమాండింగ్‌తో అదరగొట్టారు. అద్భుతమైన డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నారు. శేఖర్ విజె మాస్టర్ హైఎనర్జీ కొరియోగ్రఫీ చేశారు. సాంప్రదాయ చీరలో ధరించిన సాయి మంజ్రేకర్, కళ్యాణ్ రామ్ ఎనర్జీని మ్యాచ్ చేశారు. ఫస్ట్ సాంగ్‌కి వచ్చిన ఇన్స్‌టంట్ అండ్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో మ్యూజిక్ ప్రమోషన్లు బ్లాక్ బస్టర్ ప్రారంభం అయ్యాయి. ఈ పాట మ్యూజిక్ చార్టులలో టాప్ సాంగ్‌గా ట్రెండ్ అవుతోంది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందించగా, తమ్మిరాజు ఎడిటర్. శ్రీకాంత్ విస్సా స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

తోనే సినిమా థియేటర్, నాన్ థియేటర్ బిజినెస్ మొత్తం క్లోజ్ అయ్యింది. కళ్యాణ్ రామ్ కెరీర్లో హైయెస్ట్ ప్రి రిలీజ్ బిజినెస్ జరిగిన సినిమాగా అర్జున్ S/O వైజయంతి రికార్డు క్రియేట్ చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రంలో విజయశాంతి ఐపిఎస్ అధికారిగా కీలక పాత్ర పోషించారు.

# 'చైనా పీస్' ఫస్ట్ లుక్ రిలీజ్

నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాధ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా చైనా పీస్. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్ర పోషించారు. మేకర్స్ వాలి పాత్రలో నిహాల్ కోధాటిని పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. నిహాల్‌ని ఇంటెన్స్ లుక్‌లో ప్రజెంట్ చేసి ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఈ సినిమాలో ఆయన క్యారెక్టర్ ఆసక్తిని పెంచింది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ సురేష్ రగుతు అందిస్తుండగా సంగీతం కార్తీక్ రోడ్రిగ్జ్ సమకూరుస్తున్నారు. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్. ఈ సినిమా షూటింగ్ పూర్తిచేసుకుంది. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేస్తారు. నటీనటులు: నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్, హర్షిత బండ్కమూరి, కమల్ కామరాజు, గులాటీ, రఘు బాబు, రంగ



స్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్, టెక్నికల్ టీం: రచన, దర్శకత్వం: అక్కి విశ్వనాధ రెడ్డి, బ్యానర్: మూన్ లైట్ డ్రీమ్స్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: సురేష్ రగుతు సంగీతం: కార్తీక్ రోడ్రిగ్జ్.




# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ట్రైలర్ అదుర్స్

టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ కథ ఒక మారుమూల గ్రామంలో ఒక ప్రాజెక్ట్‌ను సూపర్ వైజ్ చేయడానికి నియమించబడిన సివిల్ ఇంజనీర్ చుట్టూ నడిచింది, అక్కడ అతను 60 మంది అనుభవం లేని కార్మికులతో పని చేయించాలి గ్రామస్తులలో, ఒకే ఒక అమ్మాయి ఉంది, ఆమె తండ్రి 60 మందిలో ఒకరిని పెళ్లి చేసుకోవాలని అనౌన్స్ చేస్తాడు. ప్రాజెక్ట్ ముందుకు సాగుతున్న కొద్దీ, ఇంజనీర్ మరియు అమ్మాయి ఇద్దరూ ప్రేమలో పడతారు. తర్వాత జరిగే సిచువేషన్స్ చాలా ఎక్సైటింగ్‌గా టర్న్ అవుతాయి.



నితిన్‌భరత్ ద్వయం హ్యూమర్ తో కూడిన ప్రత్యేకమైన కథాంశాన్ని ఎంచుకున్నారు. ఎక్స్ యిటింగ్ సిచువేషన్స్‌తో నవ్వును అందించడంలో వారు విజయం సాధించారు. డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. ప్రదీప్ మాచిరాజు తన పాత్రకు పెర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యారు, తన టైమింగ్‌తో హ్యూమర్‌ని అద్భుతంగా పండించారు. దీపికా పిల్లి పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ వుండే పాత్రలో కనిపించింది. వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను వినోదాన్ని పుష్కలంగా అందించారు. ఎంఎన్ బాల్‌రెడ్డి గ్రామీణ వాతావరణాన్ని అందంగా చూపించారు, రధన్ సంగీతం ప్లజెంట్ గా వుంది. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్. నిర్మాణ విలువలు ఉన్నతంగా వున్నాయి. కథ, డైలాగ్స్ సందీప్ బొల్లా రాశారు. అశ్వేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్. మొత్తంమీద, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి రొమాన్స్, విలేజ్ డ్రామాతో కూడిన వినోదాత్మకంగా ఉంటుందని ట్రైలర్ హామీ ఇస్తుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ, అందరికి నమస్కారం. మా టీవీ షోస్ చూసి ఆడియన్స్ అందరూ ఎలా అయితే ఎంటర్టైన్ అయ్యారో అలాగే అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి సినిమాని కూడా ఆడియన్స్ అంతే గొప్పగా ఎంజాయ్ చేస్తారు. సినిమా ఏప్రిల్ 11న రిలీజ్ అవుతుంది. సినిమా ఆద్యంతం ఎంటర్టైన్మెంట్ తో ఉంటుంది. చాలా సరదాగా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాం. మా టీ థాంక్యూ చాలా కష్టపడి పని చేశారు. కథ నచ్చి అందరూ చాలా ఇష్టంగా ఈ ప్రాజెక్టును చేశారు. మా బెస్ట్ ఫ్రెండ్స్ అందరు కలిసి ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమా మాలు మంచి గుర్తింపును తీసుకురావాలని కోరుకున్నాం. ఫ్యూచర్లో మరిన్ని మంచి మంచి సినిమాలు చేయడానికి ఈ సినిమా ఒక మెట్టు అవుతుందని భావిస్తున్నాం. పాటలకు టీజర్ ట్రైలర్‌కు ప్రేక్షకులు వండర్ఫుల్ సపోర్ట్ అందించారు. సినిమా తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందన్నారు.

# ప్రేక్షకుల్ని ఆకట్టుకునే మూవీ '28⁰ సి'

"$28^0$సి"తో ప్రొడ్యూసర్‌గా ఎంట్రీ ఇస్తున్నారు యువ నిర్మాత సాయి అభిషేక్. ఆయన ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీ మూవీ వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నవీన్ చంద్ర, షాలినీ వడ్నికట్టి హీరో హీరోయిన్లుగా ఈ సినిమాను నిర్మించారు. "పొలిమేర" ఫేమ్ డైరెక్టర్ డా.అనిల్ విశ్వనాథ్ తన మొదటి సినిమాగా "$28^0$సి" రూపొందించారు. ఈ సినిమా ఈ నెల 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. జరిగిన ఇంటర్వ్యూలో "$28^0$సి" మూవీ హైలైట్స్ తెలిపారు నిర్మాత సాయి అభిషేక్. నేను, డైరెక్టర్ డా.అనిల్ విశ్వనాథ్ క్లోజ్ ఫ్రెండ్స్. మూవీస్ మీద మా ఇద్దరికీ ప్యాషన్ ఉండేది. అనిల్ క్షణం సినిమాకు డైరెక్షన్ డిపార్ట్ మెంట్‌లో జాయిన్‌అయ్యాడు.

నేను కూడా డైరెక్షన్ వైపు ప్రయత్నాలు చేశాను. కొద్ది రోజుల తర్వాత మనమే కలిసి మూవీ చేద్దామని నేను, అనిల్ నిర్ణయించుకున్నాం. "$28^0$సి" అనే టెంపరేచర్ పాయింట్‌తో అనిల్ విశ్వనాథ్ చెప్పిన కథ ఇంప్రెస్ చేసింది. ప్రేక్షకులకు కూడా ఇది కొత్త అనుభూతిని ఇస్తుందనే నమ్మకంతో మూవీ స్టార్ట్ చేశాం. మొదట ఈ మూవీకి వేరే హీరోలను అనుకున్నా, నవీన్ చంద్రకే బాగుంటుందనే నిర్ణయించాం. ఈ మూవీకి ఫస్ట్ అనుకున్న హీరోయిన్ అంజలి. కొంత ట్రెండీగా కొత్త ఫేస్ ఉంటే బాగుంటుందని షాలినీని తీసుకున్నాం.



వైజాగ్‌లో షూటింగ్ స్టార్ట్ చేశాం. అక్కడి నుంచి గోవా, ఆ తర్వాత జార్జియా వెళ్లాం. ప్రొడక్షన్ విషయంలో రాజీ పడకుండా హై క్వాలిటీతో మూవీ చేశాం. సినిమా కంటెంట్ మీద మా టీమ్ అందరికీ మంచి నమ్మకం ఉండేది. 2019లోనే "$28^0$సి" మూవీ రెడీ అయ్యింది. 2020 మేలో రిలీజ్ చేయాలని అనుకున్నాం. కరోనా పాండమిక్ వల్ల థియేటర్స్‌లో రిలీజ్ చేయడం కుదరలేదు. ఓటీటీ ఆఫర్స్ వచ్చినా ఈ ప్లాట్ ఫామ్స్‌కు ఇంత డిమాండ్ ఏర్పడుతుందని అప్పుడు ఊహించలేదు. థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ కోసం సినిమా కదా థియేటర్స్‌లోనే రిలీజ్ చేయాలనే కోరిక ఉండేది. నా కో ప్రొడ్యూసర్స్, అనిల్, టీమ్ అందరితో డిస్కస్ చేశాక వాళ్ల సపోర్ట్‌తో థియేటర్స్‌లోనే రిలీజ్ చేయాలని పట్టుదలగా వేచి చూశాం. కొద్ది రోజుల్లో అంతా మామూలుగా అవుతుందని అనుకుంటే, అది కొన్నినెలల పాటు సాగింది. అలా మామూవీ రిలీజ్ ఆలస్యమైంది. వంశీ నందిపాటి ఇనిషేటివ్‌తో ఈనెల 4న మా "$28^0$సి" సినిమాను థియేట్రికల్‌గా రిలీజ్ చేయబోతున్నాం. హీరోగా నవీన్ చంద్ర మాకు బాగా కోపరేట్ చేశాడు. సినిమాను మాతో పాటు ఆయన బాగా నమ్మాడు. షూటింగ్ టైమ్‌లోనే కాదు ఇప్పుడు ప్రమోషన్స్‌లో కూడా సపోర్ట్ చేస్తున్నాడు. ఆయన క్యారెక్టర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. అలాగే హీరోయిన్ షాలినీ బాగా పర్‌ఫార్మ్ చేసింది.

# 'మోగ్లీ 2025' ఫస్ట్ లుక్ సూపర్

తన తొలి చిత్రం బబుల్ గమ్‌లో తన అద్భుతమైన నటనతో అలరించిన యంగ్ హీరో రోషన్ కనకాల ప్రస్తుతం మోగ్లీ 2025లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ కలర్ ఫోటో డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో మల్టీ ట్యాలెంటెడ్ బండి సరోజ్ కుమార్ ఓ పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. నోలన్‌గా ఆయన పాత్రని పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. కాండిల్‌తో సిగరెట్ వెలిగిస్తూ ఇంటెన్స్‌గా చూస్తున్న ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఈ చిత్రంలో ఆయన పాత్ర ఎంత రూత్ లెస్‌గా వుండబోతోందో ఈ పోస్టర్ తెలియజేస్తోంది.




ఇప్పటికే విడుదలైన ఈ సినిమా గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. గ్లింప్స్ రోషన్‌ను హైఆక్టేన్ యాక్షన్ అవతార్‌లో చూపించింది. ఈ చిత్రంతో సాక్షిసాగర్ మడోల్కర్ హీరోయిన్‌గా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, కాల భైరవ సంగీతం అందిస్తున్నారు. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. కిరణ్ మామిడి ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను పర్యవేక్షిస్తుండగా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రాఫర్ చేస్తున్నారు. స్క్రీన్‌ప్లేను రామ మారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు. ప్రతిభావంతులైన తారాగణం, టెక్నికల్ టీంతో రూపొందుతున్న మోగ్లీ 2025 సినీ ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతోంది. మోగ్లీ 2025 ఈ సంవత్సరం చివర్లో విడుదల కానుంది. తారాగణం: రోషన్ కనకాల, సాక్షి సాగర్ మడోల్కర్, బండి సరోజ్ కుమార్ సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సందీప్ రాజ్, నిర్మాతలు: టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సంగీతం: కాల భైరవ డిఓపి: రామ మారుతి ఎం, ఎడిటర్: కోదాటి పవన్ కళ్యాణ్, ఆర్ట్: కిరణ్ మామిడి, యాక్షన్: నటరాజ్ మాడిగొండ సహ రచయితలు: రామ మారుతి. ఎం అండ్ రాధాకృష్ణరెడ్డి, పీఆర్వో: వంశీ శేఖర్.

# ఎంఎస్ఆర్ క్రియేషన్స్ 'ప్రొడక్షన్ నం.1' షురూ

ప్రముఖ దర్శకుడు మల్లిడి వశిష్ట సోదరుడు మల్లిడి కృష్ణ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. ఎంఎస్ఆర్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్.1గా కుశాల్ రాజును హీరోగా పరిచయం చేస్తూ స్కైఫై డ్రామాను తెరకెక్కించబోతున్నారు. డా.లతా రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం సోమవారం అన్నపూర్ణ స్టూడియోలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో స్టార్ డైరెక్టర్స్ వీవీ వినాయక్, మల్లిడి వశిష్ట, ఎస్వీ కృష్ణారెడ్డితో పాటు నిర్మాతలు అచ్చిరెడ్డి, బెల్లంకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి స్క్రిప్ట్‌ను అందజేయగా, వీవీ వినాయక్ ఫస్ట్ షాట్‌కు క్లాప్ కొట్టారు. మల్లిడి వశిష్ట ఫస్ట్ షాట్ డైరెక్టర్ చేశారు. ఎన్నో హిట్ చిత్రాలకు సంగీతం అందించిన శ్రీచరణ్ పాకాల ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. పూజా కార్యక్రమంలో దర్శకుడు మల్లిడి కృష్ణ మాట్లాడుతూ, '2012లో నా జర్నీ మొదలైంది. ఎన్నోమలుపులు తిరిగి మీ ముందుకు డైరెక్టర్‌గా వచ్చాను. లతకి నేను ఫస్ట్ థ్యాంక్స్ చెప్పాలి. అలాంటి మంచి నిర్మాత దొరకాలంటే అదృష్టం ఉండాలి. ఇదొక స్కైఫై డ్రామా మూవీ. ఓటీటీల యుగంలో ఇలాంటి కథను ఎంచుకోవాలంటే ధైర్యం ఉండాలి. రాబోయే ఈవెంట్స్‌లో మరిన్ని వివరాలు వెల్లడిస్తా" అని చెప్పారు. సీనియర్ నటుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ, "పెళ్లి సినిమా తర్వాత నేను చేసిన కొన్ని సినిమాలకు ఇలాంటి భారీ ఓపెనింగ్స్ జరిగాయి. మళ్లీ ఇప్పుడు ఇంత భారీ స్థాయిలో గ్రాండ్ ఓపెనింగ్ జరగడం సంతోషంగా ఉంది. ఇందులో నాది పాజిటివ్ క్యారెక్టర్. డైరెక్టర్ వచ్చి కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జయిట్ అయ్యాను. యానిమల్ మూవీ తర్వాత నా సెకెండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ అయింది. ప్రస్తుతం నేను 19 సినిమాలు చేస్తున్నా. అందులో ఇది ఒక బెస్ట్ ప్రాజెక్ట్ అని చెప్పొచ్చు. డైరెక్టర్ కృష్ణ వెరీ టాలెంటెడ్ పర్సన్. మొన్న జరిగిన ఫోటో షూట్‌తో నాకు ఆ విషయం అర్థమైంది. ఈ సినిమా చాలా పెద్ద హిట్ అవుతుంది." అని చెప్పారు. హీరో కుశాల్ రాజు మాట్లాడుతూ,"నా దర్శకుడు కృష్ణకు నేను థ్యాంక్స్ చెప్పాలి. నన్ను హీరోగా పరిచయం చేయడం కోసం మా అమ్మ లతగారు చాలా కేర్ తీసుకున్నారు. వీవీ వినాయక్‌కి, బెల్లంకొండ శ్రీనివాస్‌కి, మా టీమ్ మొత్తానికి బిగ్ థ్యాంక్స్" అని అన్నారు. నిర్మాత డాక్టర్ లతారాజు మాట్లాడుతూ, "నిర్మాతగా నాకు ఎలాంటి ఎక్స్‌పీరియన్స్ లేదు. మా అబ్బాయి కోరిక మేరకు నేను నిర్మాత అవ్వాల్సి వచ్చింది.



# నేను గర్వపడే మూవీ 'సారంగపాణి జాతకం'

కోర్ట్ చిత్రంతో కెరీర్ బెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న వెర్సటైల్ స్టార్ ప్రియదర్శి టైటిల్ రోల్ ప్లే చేసిన చిత్రం "సారంగపాణి జాతకం". "జెంటిల్ మ్యాన్, సమ్మోహనం" చిత్రాల అనంతరం ఇంద్రగంటి మోహనకృష్ణ శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో ప్రియదర్శి, హీరోయిన్ రూపా కొడవాయూర్, దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, ఛాయాగ్రాహకుడు పి.జి.విందా, ఈ చిత్రంలో ముఖ్యపాత్రలు పోషించిన అవసరాల శ్రీనివాస్, సాయి శ్రీనివాస్ వడ్లమాని, అశోక్ కుమార్, ప్రదీప్ రుద్ర, నివితా మనోజ్, సమీర భరద్వాజ పాల్గొన్నారు!

**మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేంత..**

**చాలా మంచి సినిమా!..** చిత్ర ఛాయాగ్రాహకుడు పి.జి.విందా మాట్లాడుతూ, "అష్టాచెమ్మా, అమీతుమీ" తర్వాత ఇంద్రగంటితో



నేను చేసిన మూడో సినిమా "సారంగపాణి జాతకం". శ్రీదేవి మూవీస్‌లో కూడా నాకిది మూడో చిత్రం. మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేంత మంచి సినిమా ఇది. ఈ చిత్రానికి పని చేయడం నాకు గర్వకారణం. దర్శి నుంచి కోరుకునే కామెడీ ఇందులో పుష్కలంగా ఉంటుంది" అన్నారు!

**ఇంద్రగంటి సినిమాల్లో భాగం..**

**..కావడం ఓ భాగ్యంగా భావిస్తా!..** ఈ చిత్రంలో ఓ ముఖ్యపాత్ర పోషించిన అవసరాల శ్రీనివాస్ మాట్లాడుతూ... "ఇంద్రగంటి మోహన్ కృష్ణ గారి సినిమాల్లో భాగం కావడం ఓ అదృష్టంగా భావిస్తాను. ఇందులో జాతకాలు చెప్పే మోడరన్ స్వామిగా ఎంటర్టైన్ చేస్తాను" అన్నారు!

**నా పేరు పరపతి..**

**పదింతలుపెంచే చిత్రం!..** నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, "నిర్మాతగా నా సెకండ్ ఇన్నింగ్స్ ఇంద్రగంటి మోహన్ కృష్ణ "జెంటిల్ మ్యాన్"తో స్టార్ట్ అయ్యింది. "సమ్మోహనం"తో విజయపరంపర కొనసాగింది. సమంత "యశోద" కూడా మంచి విజయం సాధించింది.

# 'ప్రొడక్షన్ నంబర్ 2' అనౌన్స్‌మెంట్

కలర్ ఫోటోతో అందరినీ ఆకట్టుకొని రైటర్ పద్మభూషణ్‌తో బిగ్ సక్సెస్‌ని సాధించిన సుహాస్ మరో కంటెంట్ రిచ్ సినిమాకి సైన్ చేశారు. త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 2గా బి నరేంద్ర రెడ్డి నిర్మించనున్న ఈ న్యూ వెంచర్‌కు గోపి ఆచార దర్శకత్వం వహిస్తున్నారు. రైటర్ పద్మభూషణ్‌తో ప్రశంసలు అందుకున్న షణ్ముక ప్రశాంత్ ఈ చిత్రానికి కథను అందిస్తున్నారు. ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ ఫన్ రైడ్‌గా ఉండబోతోంది. అద్భుతమైన కామెడీ టైమింగ్‌కు పేరుపొందిన సుహాస్ ఈ చిత్రంలో హిలేరియస్ పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులు మూడు నెలల్లో ముగుస్తాయని, జూలైలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని మేకర్స్ తెలిపారు. నటీనటులు,సిబ్బందికి సంబంధించిన మరిన్ని అనౌన్స్ మెంట్ త్వరలో రానున్నాయి. తారాగణం: సుహాస్, లసాంకేతిక సిబ్బంది: బ్యానర్: త్రిశూల్ విజనరీ స్టూడియోస్, నిర్మాత: బి నరేంద్ర రెడ్డి, దర్శకత్వం: గోపీ ఆచార, కథ: షణ్ముక ప్రశాంత్, పీఆర్వో: వంశీ శేఖర్.



2-4pg10.qxdo/p:2-4pg10.qxd 1/1/02 6:33 AM Page 1



# బరిలోకి దిగకున్నా విజేతలే


వాషింగ్టన్ సుందర్


రిషభ్ పంత్


అర్షదీప్ సింగ్


యుజ్వేంద్ర చావాల్


సంజూ శాంసన్


యశశ్వి జైస్వాల్

## ఒక్క మ్యాచ్ ఆడకుండానే ఛాంపియన్స్

**న్యూఢిల్లీ:** ప్రతి క్రికెట్ ప్లేయర్ దేశానికి ప్రాతినిధ్యం వహించాలని, ఐసిసి ట్రోఫీ గెలవాలని కలలు కంటుంటారు. కానీ, ఒక్కోసారి ఐసిసి టోర్నీలకు ఎంపికైనా, స్క్వాడ్‌లోని ఆటగాళ్లందరికీ మ్యాచ్ ఆడే అవకాశం రాకపోవచ్చు. ఇలా ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే ఐసిసి ట్రోఫీ గెలిచిన భారత్ ప్లేయర్లు చాలా మందే ఉన్నారు. ఈ ఏడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా విజేతగా నిలిచింది. ఈ జట్టులో యంగ్ ప్లేయర్లు వాషింగ్టన్ సుందర్, రిషభ్ పంత్, అర్షదీప్ సింగ్‌లు కూడా టీమిండియాలోని 15మంది స్క్వాడ్‌లో ఎంపిక య్యారు.

వీరంతా టీమ్‌ఇండియాతో పాటుగా, దుబాయ్‌కు కూడా వెళ్లారు. కానీ, ఈ ముగ్గురికి టోర్నీలో ఒక్క మ్యాచ్‌లో కూడా బరిలో దిగే ఛాన్స్ రాలేదు. దీంతో వీళ్లు టోర్నీలో ఒక్క గేమ్ ఆడకున్నప్పటికీ ఛాంపియన్స్ అయ్యారు. అలాగు అమెరికా, వెస్టిండీస్ వేదికగా గతేడాది టీ20 వరల్డ్ కప్-2024 జరిగింది. ఈ టోర్నీలోనూ భారత్ విశ్వవిజేతగా నిలిచింది. లెగ్‌స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, సంజూ శాంసన్ కూడా ఈ జట్టులో సెలెక్ట్ అయిన వారిలో ఉన్నారు. ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్ నుంచి ఓటమి లేకుండా దూసుకెళ్లింది. దీంతో విన్నింగ్ కాంబినేషన్‌ను మార్చే ఉద్దేశం లేకపోవడం వల్ల చాహల్, శాంసన్‌కు ఆడే ఛాన్స్ రాలేదు. టోర్నమెంట్ అంతా బెంచ్‌కే పరిమితం అయ్యారు. అలా వీళ్లు కూడా విశ్వవిజేతలు అయ్యారు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌కు సంబంధించి టీమ్‌ఇండియా దీన్ని కూడా దక్కించుకుంది. ఆ టోర్నీకి ఆటగాళ్లు వినయ్ కుమార్, ఇర్ఫాన్ పఠాన్, అమిత్ మిశ్రా, మరళీ విజయ్ జట్టులో ఎంపికయ్యారు. కానీ, వీళ్లెవరూ ఈ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్‌లో ఆడలేదు. అలా ఆ టోర్నీలో ఈ నలుగురు ప్లేయర్లు అసలు బరిలోకి దిగలేదు. అలాగే లెగ్ స్పిన్నర్ పియూష్ చావ్లా 2007 టీ20 ప్రపంచ కప్‌లో టీమ్‌ఇండియా స్క్వాడ్‌లో ఉన్నాడు.

భారత్ ఆ టీ20 వరల్డ్ కప్ గెలిచింది. అయితే చావ్లాకి ఒక్క మ్యాచ్‌లో కూడా ఛాన్స్ రాలేదు. 2002లో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్ శ్రీలంక తలపడ్డాయి. అయితే వర్షం కారణంగా మ్యాచ్ నిర్వహించడం సాధ్యం కాలేదు. దీంతో రెండు టీమ్‌లు టైటిల్ షేర్ చేసుకున్నాయి. ఇందులో జై ప్రకాష్ యాదవ్ టోర్నీకి సెలక్ట్ అయ్యాడు. కానీ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. భారత్ తొలిసారి 1983లో వన్డే వరల్డ్ కప్ గెలిచి చరిత్ర సృష్టించింది. ఈ టోర్నీకి ఎంపికైన సునీల్ వాల్సన్‌కి ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం కూడా రాలేదు. అయినా వీరంతా హీరోలు అయి పోయారు.



# ఇంగ్లండ్, భారత్ ద్వైపాక్షిక టెస్టుకు గుడ్ బై

**న్యూఢిల్లీ:** ఏటా ఇంగ్లండ్, భారత్ మధ్య జరుగుతున్న ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌కు స్వస్తి పలకాలని నిర్ణయించింది. ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లండ్‌లో టీమిండియా పర్యటన జరగాల్సి ఉంది. అయితే ఈ సిరీస్ ఈ ఏడాది జరిగే అవకాశం కనిపించడం లేదు. ఇంగ్లండ్ గడ్డపై ఇరు జట్ల మధ్య మన్సూర్ అలీఖాన్ పటౌడీ ట్రోఫీ పేరిట 1961 నుండి ద్వైపాక్షిక టెస్టు సిరీస్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. అయితే ఈ ట్రోఫీకి గుడ్‌బై చెప్పాలని ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు భావిస్తోంది. ఈ ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌ను 1961 నుండి 1975 మధ్య కాలంలో భారత్ జట్టు తరపున 46 టెస్టులు జరిగాయి. దీన్ని రద్దు చేసి దానికి బదులుగా రెండు జట్ల మధ్య మరో సిరీస్‌ను నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఇక ఇంగ్లండ్ పర్యటన సమయంలో భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య 2024 నుండి క్రో-థోర్ప్ ట్రోఫీని నిర్వహిస్తున్నారు. ఇంగ్లండ్ పర్యటన సమయంలో భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య టెస్టు సిరీస్ 2007 నుండి పటౌడీ ట్రోఫీ పేరుతో జరుగుతోంది. భారత్ వేదికగా ఈ రెండు జట్ల మధ్య టెస్టు సిరీస్‌ను 1951 నుండి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్వహిస్తోంది. ఈవిధంగానే భారత్-ఆస్ట్రేలియా మధ్య విజ్డెన్ ట్రోఫీతో సిరీస్‌లు జరిగాయి. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలకు విజ్డెన్ ట్రోఫీని రద్దు చేసి, దాని బదులుగా రెండు జట్ల మధ్య రిచర్డ్స్-బోథమ్ ట్రోఫీ పేరుతో మరో సిరీస్‌లను నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం ఆయా దేశాల మధ్య నాలుగు ట్రోఫీల టెస్టు సిరీస్‌లు నిర్వహిస్తున్నాయి. ఇదే విధంగా భారత్-ఆస్ట్రేలియా మధ్య 1996 నుండి బోర్డర్ గావాస్కర్ ట్రోఫీ, వెస్టిండీస్-ఆస్ట్రేలియా మధ్య 1960 నుండి ఫ్రాంక్ వోరెల్ ట్రోఫీ, ఆస్ట్రేలియా-శ్రీలంక జట్ల మధ్య 2007 నుండి వార్న్-మురళీధరన్ ట్రోఫీ, న్యూజిలాండ్-ఇంగ్లండ్ జట్ల మధ్య 2024 నుండి క్రో-థోర్ప్ ట్రోఫీలను నిర్వహిస్తున్నాయి.

# మయామి ఓపెన్‌లో.. జోకోవిచ్ ఘోర ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రపంచ దిగ్గజం, సెర్బియాకు చెందిన నోవాక్ జోకోవిచ్‌కు ఘోర ఓటమి ఎదురైంది. 2019 తర్వాత పాల్గొన్న మయామి ఓపెన్ ఎటిపి మాస్టర్స్-1000 సిరీస్ టెన్నిస్ టోర్నీలో తన కెరీర్‌లో 100వ టైటిల్ సాధించాలని ఆశించి, పట్టుదలతో ఆడిన జోకోవిచ్‌కు చుక్కెదురైంది. ఈ టెన్నిస్ టోర్నీలో కేవలం రన్నరప్‌గానే నిలిచాడు. చెక్ రిపబ్లిక్‌కు చెందిన 19 ఏళ్ల జాకుబ్ మెన్‌షిక్ అసాధారణ ఆట తీరు కనపరచి మోనార్క్‌కు గట్టి షాక్ ఇచ్చాడు. 2 గంటల 3 నిముషాల పాటు జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో మెన్‌షిక్ 7-6 (7/4), 7-6 (7/4)తో గతంలో ఆరుసార్లు మయామి ఓపెన్ ఛాంపియన్‌గా నిలిచిన జోక్‌విచ్‌ను బోల్తా కొట్టించాడు. 6 అడుగుల 4 అంగుళాల ఎత్తు, 83 కేజీల బరువు ఉన్న మెన్‌షిక్ 14 ఏస్‌లతో అదరగొట్టాడు. ఇద్దరూ తమ సర్వీస్‌లను ఒక్కోసారి కోల్పోగా, ట్రైబ్రేక్‌లలో మెన్‌షిక్ పై చేయి సాధించి తన కెరీర్‌లో గొప్ప విజయాన్ని అందుకున్నాడు. విజేతగా నిలిచిన మెన్‌సిక్‌కు 11,24,380 డాలర్ల (రూ.9 కోట్ల 61 లక్షలు) ప్రైజ్ మనీతో పాటు, 1000 ర్యాంకింగ్ పాయింట్లు, రన్నరప్ జోకోవిచ్‌కు 5,97,80 డాలర్ల ( రూ.5 కోట్ల 11 లక్షలు) ప్రైజ్ మనీతో పాటు, 650 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. ఈ విజయంతో మెన్‌సిక్ ఏటీపీ సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 30 స్థానాలు పురోగతి సాధించి కెరీర్ బెస్ట్ 24వ రాయంక్‌కు చేరుకున్నాడు.

# ఐపిఎల్ రన్ రేట్‌లో.. టాప్ ప్లేస్‌లో ఆర్సీబీ

## సెకండ్ పొజిషన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్



**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 ట్రోఫీ కోసం అన్ని జట్లు తమ వేటను ఆరంభించాయి. ఇప్పటివరకు అన్ని జట్లు రెండేసి మ్యాచ్‌లు పూర్తి చేసుకోగా, పంజాబ్ కింగ్స్ మాత్రం ఒక మ్యాచ్ మాత్రమే ఆడింది. మరికొన్ని జట్లు మూడు మ్యాచ్‌లు కూడా ఆడేశాయి. ఇప్పటికే అన్ని జట్లు పాయింట్ల ఖాతాను ఓపెన్ చేశాయి. ఈసారైనా కప్ సాధించాలని పట్టుదలతో ఉన్నా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఘన విజయాలు సాధించి నాలుగు పాయింట్లతో టేబుల్‌లో టాప్ ప్లేస్‌లో ఉంది. రన్ రేట్ కూడా +2.266 అన్ని జట్ల కంటే చాలా ఎక్కువగా ఉంది. రెండో స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఉంది. ఢిల్లీ కూడా రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించగా, నెట్‌రన్ రేట్ +1.320 ఆర్సీబీ కంటే తక్కువగా ఉంది. మూడోస్థానంలో లక్నో సూపర్ జెయింట్స్ ఉంది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఒక గెలుపు, ఒక ఓటమితో రెండు పాయింట్లు సాధించింది. లక్నోకు రన్‌రేట్ +0.963 ఇతర జట్ల కంటే మెరుగ్గా ఉంది. గుజరాత్ టైటాన్స్ రెండు మ్యాచ్‌ల్లో ఒక గెలుపుతో రెండు పాయింట్లు, +0.625 రన్‌రేట్‌తో నాలుగోస్థానంలో ఉంది.

పంజాబ్ కింగ్స్ ఆడిన ఒకే మ్యాచ్‌లో విజయం సాధించి ఐదోస్థానంలో ఉంది. ముంబై ఇండియన్స్ మూడు మ్యాచ్‌లు ఆడగా రెండు ఓటములు, ఒక గెలుపుతో ఆరోస్థానంలో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ మూడు మ్యాచ్‌లు ఆడగా, ఒక మ్యాచ్‌లోనే విజయం సాధించింది. రెండు పాయింట్లు 0.771 రన్‌రేట్‌తో ఏడోస్థానంలో కొనసాగుతుంది. మొదట మ్యాచ్‌లోనే భారీ స్కోరుతో అంచనాలు పెంచేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆ తరువాత రెండు మ్యాచ్‌ల్లోనూ దారుణంగా ఓటమిపాలైంది.

రెండు పాయింట్లు, 0.871 రన్‌రేట్‌తో 8వ స్థానానికి పడిపోయింది. రాజస్థాన్ రాయల్స్ ఒకగెలుపు, రెండుఓటములతో తొమ్మిదో స్థానంలో ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ఒకే గెలుపుతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది.

# ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో.. స్వర్ణాలతో రాణించిన జెస్సీరాజ్



**న్యూఢిల్లీ:** ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ అమ్మాయి జెస్సీరాజ్ అద్భుత ప్రదర్శన కనపరచింది. ఆల్ రౌండర్‌గావివిధ విభాగాల్లో స్వర్ణ,రజత, కాంస్య పతకా లతో ప్రపంచదేశాల్లో భారత్‌కు గుర్తింపు తెచ్చింది. మార్చి 26వ తేదీ నుండి 31 వరకూ తైవాన్‌లో జరిగిన ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో జెస్సీరాజ్ పసిడి పతకాలతో రాణించింది. ఈ పోటీల్లో జనెస్సీరాజ్ 2 స్వర్ణ పతకాలు, ఒక రజతం, ఒక కాంస్య పతకాన్ని సాధించింది. సోలో డ్యాన్స్, కపుల్ డ్యాన్స్ విభాగాల్లో రెండు బంగారు పతకాలు లభించాయి. అలాగే పెయిర్ స్కేటింగ్ విభాగంలో వెండి, ఇన్‌లైన్ ఫ్రీస్టైల్ విభాగంలో కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా తైవాన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్టిస్టిక్ స్కేటింగ్ చైర్మన్ అలెక్స్ వాంగ్ చేతుల మీదుగా ఈ పతకాలను జెస్సీరాజ్ అందుకుంది. కాగా జెస్సీరాజ్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏలూరు జిల్లా దెందులూరులో 9వ తరగతి చదువుతుండటం విశేషం.

# వాణిజ్యం

# సెన్సెక్స్, నిఫ్టీల భారీ పతనం

**ముంబై, ఏప్రిల్ 1:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. అమెరికా ప్రతీకార సుంకాల భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటి, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా కుదేలయ్యాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకుపైగా నష్టపోగా, నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. ఇన్వెస్టర్ల సంపద రూ.3.5లక్షల కోట్లు క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పరిమితమైంది. ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 75,912.18 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరిన సూచి, చివరికి 1390.41 పాయింట్లు నష్టపోయి 76,024.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 353.65 పాయింట్లు నష్టపోయి 23,165 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయాన్ని ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దేశీయ ఐటి కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీకి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చన్న అంచనాలతో ఐటి స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఇటీవల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి



చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకొనే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుగా 8 సెషన్లలో దాదాపు 5శాతానికిపైగా పెరిగాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి.


# అమ్మకాల్లో కియా అప్..హుండయ్ డౌన్

**ముంబై, ఏప్రిల్ 1:** దక్షిణ కొరియా కార్ల తయారీ దిగ్గజం కియా మోటార్స్ మార్చి నెల అమ్మకాల్లో 2.2శాతం వృద్ధిని నమోదు చేసింది. దేశీయంగా,అంతర్జాతీయంగా డిమాండ్ పెరగడంతో ఈ వృద్ధి సాధ్యమైందని కంపెనీ పేర్కొంది. కియా గత నెలో 2,78,058 వాహనాలను విక్రయిం చగా, గత యేడాది ఇదే నెలలో 2,72,011 యూనిట్లు అమ్ముడ య్యాయి. దేశీయ అమ్మకాలు 2శాతం పెరిగి 50,006 యూనిట్లకు చేరుకు న్నాయి. విదేశీ అమ్మకాలు 2.2శాతం పెరిగి 2,27,724 యూనిట్లకు చేరాయి. ఈ సందర్భంగా కియా మోటార్స్ ప్రతి నిధి మాట్లాడుతూ, ఈ యేడాది మొదటి త్రైమాసికంలోనే అత్యధిక అమ్మకాలు సాధించాం. జనవరి- మార్చి మధ్య మొత్తం 7,72,351 యూనిట్లను విక్రయించాం. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 1.6శాతం ఎక్కువ. ఇవి3, స్పోర్టేజ్, సోరెంటో వంటి కీలక మోడళ్ల హైబ్రిడ్ వెర్షన్లు గతేడాది ద్వితీయార్థంలో విడుదలయ్యాయి. ఇవి అమ్మకాలను పెంచడం లో సహాయ పడ్డాయని, తద్వారా మొదటి త్రైమాసికంలోనే అత్యధిక పనితీరును కనబరిచాం అని అన్నారు. అదే సమయంలో హుండయ్ మోటార్స్ మార్చి నెల అమ్మకాల్లో తగ్గుదల నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో అమ్మకాలు క్షీణించడంతో మార్చి నెలో హుండయ్ మోటార్స్ అమ్మకాలు 2శాతం తగ్గాయని ఆ సంస్థ తెలిపింది. గత నెలలో 3,65,812 వాహనాలను విక్రయించగా, గత సంవత్సరం ఇదే నెలలో 3,73,290 యూనిట్లు అమ్ముడయ్యాయి. దేశీయంగా 0.9శాతం వృద్ధి చెంది 63,090 యూనిట్లు విక్రయించినా, అంతర్జాతీయంగా అమ్మకాలు 2.6శాతం తగ్గి 3,02,722 యూనిట్లకు పరిమితమయ్యాయి. ఒకే దేశానికి చెందిన రెండు కార్ల కంపెనీల అమ్మకాలలో ఇంత వ్యత్యాసం ఎందుకు కనిపిస్తోందనే దానిపై విశ్లేషకులు పలు రకాలుగా స్పందిస్తున్నారు. హుండయ్ పాత మోడల్ కార్ల అమ్మకాలపై దృష్టిపెట్టిం దని, కొత్త మోడళ్లను మార్కెట్లోకి తీసుకురావడంలో వెనుకబటి ఉందని అభిప్రాయపడుతున్నారు. దీనికి విరుద్ధంగా కియా మాత్రం సరికొత్త మోడళ్లను ఎప్పటికప్పుడు విడుదలచేస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటోందని, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీపై దృష్టిసారించడం కియాకు కలిసొచ్చే అంశం.



# 60 నిమిషాల్లో 10 లక్షల మంది యూజర్లు

**వాషింగ్టన్, ఏప్రిల్ 1:** ఓపెన్‌ఎఐ ఆధ్వ ర్యంలోని చాట్‌జిపిటి కేవలం ఒకే గంట లో పది లక్షల మంది యూజర్లను సంపాదించినట్లు కంపెనీ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ తెలిపారు. కంపెనీ ఇటీవల ప్రారం భించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆర్ట్ స్టూడియో జీబ్లీకి ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో ఇలా చాట్‌జిపిటికి వినియోగదారులు పెరుగుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆల్ట్‌మన్ తన ఎక్స్ ఖాతాలో ఈ విషయాన్ని పంచు కున్నారు. 26 నెలల క్రితం చాట్‌జిపిటి ప్రారం భించిన సమయంలో అత్యంత క్రేజ్‌తో క్షణాల్లో ఈ ప్లాట్‌ఫామ్ వైరల్ అయి ఐదు రోజుల్లో 10 లక్షల మంది యూజర్లను సంపాదించు కున్నట్లు ఆల్ట్‌మన్ చెప్పారు. కానీ కొత్తగా ప్రవేశపెట్టిన జీబ్లీ స్టూడియో ద్వారా చాట్‌జిపిటి గతంలో కంటే మరింత వైరల్ అయి కేవలం గంటలోనే 10 లక్షల మంది యూజర్ల బేస్‌ను సంపాదిం చిందని వివరించారు. ప్రస్తుతానికి కంపెనీ మొత్తం వినియోగ దారుల సంఖ్యను విడుదల చేయ లేదు. ఈ కొత్త ఫీచర్ ను ఓపెన్‌ఎఐ గత వారం జిపిటి-4ఒలో ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఎలాంటి ఎక్స్‌టర్నల్ టూల్స్ అవ సరం లేకుండా నేరుగా చాట్‌జిపిటి లోనే టెక్స్, యూజర్ ఫొటోలు అప్‌లోడ్ చేసి జీబ్లీఇమేజ్‌లను



పొందవచ్చు. ఇప్పటికే చాలా మంది యూజర్లు తమసెల్ఫీలు, పెంపుడు జంతువులు, కుటుంబచిత్రాలు, చాట్‌జిపిటిలో అప్‌లోడ్ చేసి జీబ్లీ ఫొటోలను పొందుతున్నారు. వాటిని తమకు చెందిన వివిధ సామాజిక మాధ్యమ ఖాతాల్లో షేర్ చేస్తున్నారు. జీబ్లీ ఇమేజ్ క్రియేట్ చేసేందుకు అనువైన మౌలిక సదుపాయాలు కావాల్సి ఉంటుంది. దీనివల్ల భారీగా జిపియు కరిగిపోతుంది. దీనిపై కొంత ఆందోళనలు వ్యక్తమవుతున్నా కొత్త ఫీచర్‌ను ఉపయోగించాలని ఆల్ట్‌మన్ వినియోగదారులను కోరారు.

# ఎస్‌బిఐ సేవల్లో అంతరాయం

**ముంబై, ఏప్రిల్ 1:** స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) కస్టమర్లు ఆన్‌లైన్ సేవలతో సమస్య లను ఎదుర్కొంటున్నారు. వెబ్‌సైట్ పర్ఫామెన్స్ ట్రాకింగ్ ప్లాట్‌ఫామ్ డౌన్‌డెటెక్టర్ ప్రకారం, మంగళవారం ఉదయం 8:15 గంటలకు ఈ అంతరాయం ప్రారంభమైంది. 11:45 గంటలకు సమస్య తీవ్రమై సర్వీసులు అందు బాటులో ఉండవని, ఈ అంతరాయానికి క్షమించమని ఎస్‌బిఐ తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించింది. డౌన్‌డెటెక్టర్ ప్రకారం సుమారు 64శాతం మొబైల్ బ్యాంకింగ్‌కు సంబంధించిన ఫిర్యాదులు, 33 లావాదేవీలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ అంతరాయం నుంచి బయటపడడానికి కస్టమర్లు యుపిఐ లైట్, ఎటిఎం ఉపయోగించుకోవచ్చని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెల్లడించింది.




800కంటే ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. వార్షిక ముగింపు కార్యకలాపాల కారణంగా ఏప్రిల్ 1 మధ్యాహ్నం 1:100 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ఇంటర్నెట్ బ్యాంకింగ్, యోనో లైట్, యుపిఐ సేవల వంటి డిజిటల్

# సిఎన్‌జి ధరల పెరుగుదల

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** దేశీయంగా ఉత్పత్తి అయ్యే సహజవాయువు ధరలను భారత్ రెండేళ్లలో తొలిసారిగా పెంచింది. ఏప్రిల్ 1 నుంచి ఎపిఎం (అడ్మినిస్ట్రేటెడ్ ప్రైసింగ్ మెకానిజం) గ్యాస్ ధరను 10 లక్షల థర్మల్ యూనిట్లకు 6.50 డాలర్ల నుంచి 6.75 డాలర్లకు పెంచినట్లు పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖకు చెందిన పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ విభాగం నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి), ఆయిల్ ఇండియా లిమిటెడ్‌లు నామినేషన్ ప్రాతిపదికన కేటాయించిన క్షేత్రాల నుంచి ఉత్పత్తి చేసే సహజ వాయువును ఎపిఎం గ్యాస్ అంటారు. ఈ గ్యాస్‌ను 'అడ్మినిస్ట్రేటెడ్ ప్రైసింగ్ మెకానిజం' వద్ద వినియోగదారులకు విక్రయిస్తారు. ఇంట్లో వంట అవసరాలకు పైపుల ద్వారా సహజ వాయువుగా ఈ గ్యాస్‌ను సరఫరా చేస్తారు. ఆటోమొబైల్స్ అవసరాల కోసం కంప్రెస్ట్ నేచురల్ గ్యాస్‌గా మారుస్తారు. ప్రభుత్వం రూపొందించిన రోడ్ మ్యాప్‌కు అనుగుణంగా రెండేళ్లలో తొలిసారి ధరల పెంపును అమలుచేశారు. 2023 ఏప్రిల్‌లో దేశీయంగా ఉత్పత్తి అయిన సహజ వాయువు ధరలను మిలియన్ థర్మల్ యూనిట్లకు 4 డాలర్లు నుంచి గరిష్టంగా 6.5డాలర్లుగా పరిమితిని విధించారు. ధరల పెంపుకు సంబంధించి నిపుణుల కమిటీ నివేదికను గతంలో కేంద్ర కేబినెట్ ఆమోదిం చింది. 2027 వరకు 0.5 డాలర్లు పెంచాలని సూచించింది. 2023 నుంచి రెండేళ్ల పాటు ఎలాంటి పెంపు తీసుకోలేదు. ఈ గడువు ముగియడంతో తాజాగా 0.25 డాలర్ల పెంపు అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వచ్చే రెండేళ్ల పాటు రేట్లు మారవని, ఆ తర్వాత మరో 0.25 డాలర్లు పెంచాలని కేంద్ర కేబినెట్ ఇప్పటికే నిర్ణయిం చింది. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ అనేది అధిక పీడ నం వద్ద నిల్వ చేసి ఉప యోగించేందుకు వీలైన గ్యాస్. దీన్ని ప్రధానంగా మీథేన్, గ్యాసోలిన్, డీజిల్ లేదా బొగ్గు వంటి సాంప్రదాయ శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా వినియోగిస్తున్నారు. కార్లు, బస్సులు, ట్రక్కులు, ఆటోరిక్షాలు సహా ఆటో మొబైల్స్‌కు ప్రత్యామ్నాయ ఇంధనంగా సిఎన్‌జిని విస్తృతంగా వాడుతున్నారు. గ్యాసోలిన్ లేదా డీజిల్, పెట్రోల్‌తో పోలిస్తే తక్కువ ఉద్గారాలు విడుదల చేస్తుంది.




# 900 ఔషధాల ధరల పెంపు!

**ముంబై, ఏప్రిల్ 1:** దేశీయంగా 900 రకాలకు పైగా ఔషధాల ధరలు ఏప్రిల్ ఒకటి నుంచి పెరిగాయి. ఈ విషయాన్ని నేషనల్ ఫార్మా స్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) ప్రకటించింది. పెరిగిన వాటి జాబితాలో యాంటీ బయాటిక్స్, పెయిన్ కిల్లర్స్, గుండె జబ్బులు, మధుమేహానికి సంబంధించిన మందులున్నాయి. టోకు ద్రవ్యోల్బణ సూచి ఆధారంగా ప్రభుత్వం నుంచి ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా తయారీదారులు ఔషధాల ధరలను సవరించొచ్చు. 2023తో పోలిస్తే 2024 కేలండర్ సంవత్సరంలో నమోదైన టోకు ద్రవ్యోల్బణం ఆధారంగా, ఔషధ ధరలను గరిష్టంగా 1.74శాతం వరకు ధరలు పెరిగినట్లు ఎన్‌పిపిఎ పేర్కొంది. సవరించిన ధరల ప్రకారం యాంటీబయాటిక్ అజిత్రోమైసిన్ 250 ఎంజి ఒక్కో టాబ్లెట్ ధర రూ.11.87, 500 ఎంజి ధర రూ.23.97కు పెరిగింది. అమోక్సిసిలిన్, క్లావులానిక్ యాసిడ్ కలిగిన యాంటీబయాటిక్ డ్రై సిరప్ ధర ఒక్కో ఎంఎల్ గరిష్ఠ ధరను రూ.2.09గా నిర్ణయించారు. డైక్లోఫెనాక్ టాబ్లెట్ గరిష్ఠ ధర రూ.2.09, ఇబ్రూఫెన్ 200 ఎంజి ఒక టాబ్లెట్ ధర రూ.0.72, 400ఎంజి టాబ్లెట్ ధర రూ.1.22గా పేర్కొన్నారు. దీంతో పాటు డయాబెటిస్, గుండెజబ్బులకు సంబంధించిన ధరలను స్వల్పంగా పెంచి వాటి గరిష్ఠ పరిమితులను ఎన్‌పిపిఎ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.